सत्यमेव जयते

# 74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలు సమర్థతపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ సమీక్షా నివేదిక

SUPREME AUDIT INSTITUTION OF INDIA

लोकहितार्थ सत्यनिष्ठा

**Dedicated to Truth in Public Interest**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

*2023 నివేదిక సంఖ్య 2*

# 74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలు సమర్థతపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ సమీక్షా నివేదిక

SUPREME AUDIT INSTITUTION OF INDIA

लोकहितार्थ सत्यनिष्ठा

**Dedicated to Truth in Public Interest**

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

*2023 నివేదిక సంఖ్య 2*

## విషయసూచిక


| | పేరా | పేజీ |
|---|---|---|
| ముందుమాట | | iii |
| కార్య సంగ్రహం | | v |
| **అధ్యాయం I** | | |
| **పరిచయం** | | |
| 74వ రాజ్యాంగ సవరణ చట్టం | 1.1 | 1 |
| ఆంధ్రప్రదేశ్‌లో పట్టణీకరణ ధోరణి | 1.2 | 1 |
| పట్టణ స్థానిక సంస్థల ఆకృతి | 1.3 | 2 |
| పట్టణ స్థానిక సంస్థల పాలనా చట్టాలు | 1.4 | 3 |
| ఆంధ్రప్రదేశ్ పట్టణపాలనా సంస్థాగత నిర్మాణం | 1.5 | 3 |
| ఆడిట్ కార్యాచరణ | 1.6 | 3 |
| కృతజ్ఞతలు | 1.7 | 5 |
| **అధ్యాయం-II** | | |
| **74వ రాజ్యాంగ సవరణ చట్ట నిబంధనల అమలు** | | |
| 74వ రాజ్యాంగ సవరణ చట్టంతో రాష్ట్ర స్థాయి శాసనాల పోలిక | 2.1 | 7 |
| **అధ్యాయం III** | | |
| **పట్టణ స్థానిక సంస్థల సాధికారత మరియు వాటి పనితీరు** | | |
| విధుల వికేంద్రీకరణ వాస్తవ స్థితి | 3.1 | 11 |
| విధుల అమలులో పట్టణ స్థానిక సంస్థల పాత్ర | 3.2 | 12 |
| పురపాలక సంస్థల్లోకి గ్రామాల చేరిక | 3.3 | 17 |
| పురపాలక సంస్థల స్థాయిని పెంచుట | 3.4 | 18 |
| పట్టణ స్థానిక సంస్థల కొరకు మరియు వాటిలో ఉన్న సంస్థాగత యంత్రాంగాలు | 3.5 | 19 |
| పట్టణ స్థానిక సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వ అధికారాలు | 3.6 | 26 |
| ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ నగరాల ఏర్పాటు మరియు నిర్వహణ | 3.7 | 27 |
| అనుబంధ సంస్థలు, వాటి విధులు మరియు పట్టణ స్థానిక సంస్థలపై వాటి ప్రభావం | 3.8 | 28 |
| **అధ్యాయం IV** | | |
| **ఎంపిక చేసిన విధుల అమలు ప్రభావం** | | |
| ఆస్తి పన్ను | 4.1 | 32 |
| భవన నిర్మాణ అనుమతులు | 4.2 | 38 |
| నీటి సరఫరా | 4.3 | 41 |
| ఘన వ్యర్థాల నిర్వహణ | 4.4 | 43 |
| పౌర సౌకర్యాలు | 4.5 | 47 |
| **అధ్యాయం V** | | |
| **పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక వనరులు** | | |
| ఆదాయ వనరులు | 5.1 | 51 |
| నిధులు/వ్యయ అవసరం అంచనా | 5.2 | 67 |
| వనరు – వ్యయం అంతరం | 5.3 | 69 |

| విషయసూచిక | | |
|---|---|---|
| | పేరా | పేజీ |
| అధ్యాయం VI | | |
| పట్టణ స్థానిక సంస్థల మానవ వనరులు | | |
| సిబ్బందిపై పట్టణ స్థానిక సంస్థలకు పరిమిత అధికారాలు | 6.1 | 71 |
| సిబ్బంది సమృద్ధి మరియు పనితీరు | 6.2 | 73 |
| స్థానిక ప్రభుత్వ సేవల ఏర్పాటు | 6.3 | 77 |
| ఉమ్మడి పురపాలక సేవల ఏర్పాటు | 6.4 | 77 |
| పట్టణ స్థానిక సంస్థల యొక్క మానవ వనరుల సామర్థ్య పెంపు | 6.5 | 78 |

| అనుబంధాలు | | | |
|---|---|---|---|
| అనుబంధం సంఖ్య | విషయం | పేరా | పేజీ |
| 1.1 | 12వ షెడ్యూల్ (ఆర్టికల్ 243 డబ్ల్యూ) ప్రకారం పట్టణ స్థానిక సంస్థలకు నిర్దేశించిన విధులు | 1.1 | 81 |
| 1.2 | నగర పంచాయతీలు/పురపాలక సంఘాలు/నగరపాలక సంస్థల ఏర్పాటుకు ప్రమాణాలు | 1.3 | 82 |
| 1.3 | పురపాలక మరియు పట్టణాభివృద్ధి సంస్థలు (వ్యవహారాల పటం) (ఎమ్ఏ & యూడీ) | 1.5 | 83 |
| 1.4 | అనుబంధ సంస్థలు వాటి కార్యాకలాపాల వివరాలు | 1.5 | 84 |
| 1.5 | ఎంపికచేసిన 20 పట్టణ స్థానిక సంస్థల జాబితా | 1.6.3 | 86 |
| 3.1 | పట్టణ స్థానిక సంస్థలకు కేటాయించబడిన విధుల స్థితి | 3.1 | 87 |
| 4.1 | 2016-21 సంవత్సరాలలో జారీచేయబడిన నివాసయోగ్య ధ్రువపత్రం కొరకు దరఖాస్తులపై అనుమతుల వివరాలను పట్టణ స్థానిక సంస్థల మచ్చు తనిఖీలలో ప్రకటించిన అంశాలు | 4.2(v) | 89 |
| 4.2 | ఎంపికచేసిన పట్టణ స్థానిక సంస్థలలో నీటి సరఫరా పరిమాణం మరియు ఫ్రీక్వెన్సీ వివరాలు | 4.3(i) | 90 |
| 5.1 | పట్టణ స్థానిక సంస్థలకు 14వ ఆర్థిక సంఘం ఆలస్యంగా విడుదల చేసిన నిధుల వివరాల జాబితా | 5.1.1.1(ఎ) | 91 |
| 5.2 | పట్టణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం ఆలస్యంగా విడుదల చేసిన నిధుల వివరాల జాబితా | 5.1.1.1(బి) | 92 |
| 6.1 | పట్టణ స్థానిక సంస్థ వారీగా అవసరమైన సిబ్బంది, మంజూరైన సిబ్బంది | 6.1.3 (i) & (ii) | 93 |
| 6.2 | మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థకు మంజూరు చేయబడిన సిబ్బంది మరియు అదనపు/కొరత ప్రతిపాదనల వివరాలు | 6.1.3(ii) | 94 |
| 6.3 | ప్రమాణాలు లేకుండా మంజూరు చేయబడిన పోస్ట్ వివరాలు | 6.1.3(ii) | 96 |
| 6.4 | పట్టణ స్థానిక సంస్థ వారీగా అవసరమైన సిబ్బంది మరియు ఉన్న సిబ్బంది | 6.2.1 | 97 |
| పదకోశం | | | 103 |

# ముందుమాట

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వారి ఈ నివేదిక భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 151 ప్రకారం రాష్ట్ర శాసనసభ ముందు ఉంచడం కోసం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు సమర్పించడానికి రూపొందించబడింది.

ఈ నివేదికలో 2016-17 నుండి 2020-21 వరకు 74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలు సమర్ధతపై సమీక్షా నివేదిక ముఖ్య ఫలితాలు ఉన్నాయి.

ఆడిట్ జరుగుచున్న సమయంలో గుర్తించిన సందర్భాలను ఈ నివేదికలో పేర్కొనడమైనది.

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా తనిఖీ నిర్వహించబడమైనది.

ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.

# కార్య సంగ్రహం

1993 జూన్‌లో అమలులోకి వచ్చిన '74వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992', పట్టణ స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదాను అందించింది. ఇది భారత రాజ్యాంగంలోని పన్నెండవ షెడ్యూల్‌లో పేర్కొన్న 18 విధులను నిర్వహించడానికి పట్టణ స్థానిక సంస్థలకు అధికారం ఇచ్చింది. పట్టణ స్థానిక సంస్థలు తమ విధులు/బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వపు అధికారాన్ని పొందాయా, అప్పగించిన ఆయా విధులు సమర్ధవంతంగా జరిగాయా, తగినన్ని వనరులను పొందే అధికారాన్ని సంస్థలకు కల్పించారా అనే అంశాలను నిర్ధారించడం ఈ నివేదిక యొక్క ఉద్దేశ్యం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాసనాల ద్వారా 74వ రాజ్యాంగ సవరణ చట్టం యొక్క నిబంధనలను అమలు జరుపుతోంది. సకాలంలో ఎన్నికల నిర్వహణ, రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సుల అమలు మరియు జిల్లా ప్రణాళికా కమిటీల/మహానగర ప్రణాళికా కమిటీల ఏర్పాటుతో పాటు వివిధ అంశాలను ఈ నివేదికలో చర్చించడమైనది. తనిఖీలో కనుగొన్న ప్రధాన ఫలితాలు క్రింద పొందుపరచబడినవి: –

1. మొత్తం 18 విధుల్లో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 13 విధులను పూర్తిగాను, మూడు విధులను పాక్షికంగాను నగరపాలక సంస్థలకు అప్పగించింది. పురపాలక సంఘాలు/నగర పంచాయితీలకు సంబంధించి కేవలం ఏడు విధులను పూర్తిగాను, ఐదు విధులను పాక్షికంగాను అప్పగించింది. అప్పగించిన వాటిలో ఐదు విధులలో మాత్రమే అన్ని పట్టణ స్థానిక సంస్థలు పూర్తి క్రియాశీల పాత్రను కలిగి ఉన్నాయి.

2. ఆంధ్రప్రదేశ్‌లో, వార్డుల విభజన అధికారాలు, మేయర్/చైర్‌పర్సన్, డిప్యూటీ మేయర్/వైస్–చైర్‌పర్సన్ మరియు వార్డుల ప్రకారం సీట్ల కేటాయింపులు ఇప్పటికీ రాష్ట్ర ఎన్నికల సంఘానికి బదులుగా రాష్ట్ర ప్రభుత్వం వద్దే ఉన్నాయి. 2022 జూలై నాటికి 16 పట్టణ స్థానిక సంస్థలలో గత 36 నెలలుగా, కొత్తగా ఏర్పాటు చేసిన ఐదు పట్టణ స్థానిక సంస్థలలో 19 నెలలుగా ఎన్నికలను నిర్వహించలేదు. ఒక పట్టణ స్థానిక సంస్థకు సంబంధించి, 2005 నుండి అంటే 16 సంవత్సరాలకు పైగా ఎన్నికలు జరుగలేదు. 100 పట్టణ స్థానిక సంస్థలలో, ఎన్నికలు 11 నుండి 28 నెలల జాప్యంతో జరిగాయి. మిగిలిన ఒక్క పురపాలక సంఘానికి ఎన్నికలు జరిగినా మండలి ఏర్పాటు కాలేదు. ఎన్నిక కాబడిన ప్రతినిధులు లేకపోవడం వలన, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా నియమించబడిన ప్రత్యేక అధికారుల ద్వారా కార్యనిర్వహణ జరుగుచున్నది.

3. వార్డు కమిటీలను ఏర్పాటు చేయలేదు. బదులుగా, ప్రభుత్వం వికేంద్రీకృత పాలనను ఉద్దేశించి వార్డు సచివాలయాల వ్యవస్థను ప్రవేశపెట్టింది (2019 జూలై). వార్డు స్థాయిలో, ఎన్నికైన ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండానే వార్డు సచివాలయాలను ఏర్పాటు చేయుడమైనది. ఈ విధంగా, వార్డు కమిటీని ఏర్పాటు చేయకుండా వార్డు స్థాయిలో వార్డు సచివాలయాలను ఏర్పాటు చేయడం స్థానిక స్వపరిపాలన కోసం ఉద్దేశించిన రాజ్యాంగ స్ఫూర్తిని నీరుగార్చింది. స్వపరిపాలన సాధించడానికి, ప్రభుత్వం, వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని, వార్డు కమిటీలు మరియు ఏరియా సభలతో వార్డు సచివాలయాలను అనుసంధానం చేయాలని మేము సిఫార్సు చేస్తున్నాము.

4. ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ అభివృద్ధి లేదా పనితీరు సూచికల క్రింద సాధించవలసిన లక్ష్యాలను అభివృద్ధి ప్రణాళిక నిర్దేశిస్తుంది. జిల్లాలోని పంచాయతీలు మరియు పురపాలక సంఘాలు రూపొందించిన ప్రణాళికల ఏకీకరణ కోసం జిల్లా ప్రణాళిక కమిటీ (డీపీసీ) అదే విధంగా మహానగర ప్రాంతాల కోసం ముసాయిదా అభివృద్ధి ప్రణాళికను రూపొందించడానికి మహానగర ప్రణాళిక కమిటీలు (ఎంపీసీ) పట్టణ స్థానిక సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు కాలేదు. ఆ విధంగా, అభివృద్ధి ప్రణాళికను అమలు

చేయడంలో స్థానిక అవసరాలు, ఉమ్మడి ప్రయోజనాల అంశాలను పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక అవసరాలతో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకోవడానికి పట్టణ స్థానిక సంస్థల ఆధ్వర్యంలో డీపీసీలు, ఎంపీసీలను ఏర్పాటు చేయాలని మేము సిఫార్సు చేస్తున్నాము.

5. ఆస్తి పన్ను వసూలు చేసే అధికారం పట్టణ స్థానిక సంస్థలకు ఉన్నప్పటికీ, పన్ను రేట్లు, వాటి సవరణ, వసూలు చేసే విధానం, మినహాయింపులు మొదలైన వాటికి సంబంధించిన అధికారాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వద్దే ఉన్నాయి. కనుక, సొంత రాబడిని సమకూర్చుకోవడంలో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలకు పూర్తి స్వయంప్రతిపత్తి లేదు. భవనాలు మరియు ఖాళీ స్థలాలపై ఆస్తి పన్నును సరైన విధంగా మదింపు చేయడం కోసం అన్ని పట్టణ స్థానిక సంస్థలకు తోడ్పాటు, సాంకేతిక మార్గదర్శకాలను అందించడానికి చట్ట నిబంధనల ప్రకారం మరియు 13వ ఆర్థిక సంఘం ఆశించినట్లుగా ఆస్తి పన్ను బోర్డును (పీటీబీ) ఏర్పాటు చేయలేదని మేము గమనించాము. చట్ట నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం ఆస్తి పన్ను బోర్డును ఏర్పాటు చేయాలి.

6. పట్టణాభివృద్ధి సంస్థల వంటి పరోక్ష పాలనా యంత్రాంగాలు పట్టణ ప్రణాళిక, భూ వినియోగ నియంత్రణ వంటి విధులను నిర్వర్తిస్తుండగా, మాస్టర్ ప్లాన్‌ల రూపకల్పనకు పట్టణ, గ్రామీణ ప్రణాళికా సంచాలకుల కార్యాలయం (డీటీసీపీ) బాధ్యత వహిస్తుంది. ఆ విధంగా, పట్టణ మరియు నగర ప్రణాళిక (భూముల క్రమబద్దీకరణ పథకం మరియు భవనాలపై జరిమానా విధింపు పథకం), భవన నిర్మాణాలకు అనుమతులు, ఆర్థిక నిర్వహణ, ప్రధాన నీటి సరఫరా ప్రాజెక్టుల అమలు, పారిశుధ్యం, ఇంకా ఇతర అంశాలలో పట్టణ స్థానిక సంస్థల స్వయంప్రతిపత్తిని పట్టణాభివృద్ధి సంస్థలు, డీటీసీపీ మొదలైన పరోక్ష పాలనా యంత్రాంగాలు గణనీయంగా తగ్గించాయి. పట్టణ ప్రణాళిక, పారిశుధ్యం మొదలైన వాటికి సంబంధించి అధికారాలను పరోక్ష పాలనా యంత్రాంగాలకు బదులుగా పట్టణ స్థానిక సంస్థలకు అప్పగించాలని మేము సిఫార్సు చేస్తున్నాము.

7. తణుకు పురపాలక సంఘంలో నాలుగు గ్రామాలను చేర్చుతూ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను గౌరవనీయమైన హైకోర్టు సస్పెండ్ చేసింది. ఐతే, ఈ నాలుగు గ్రామాలలో, తణుకు పురపాలక సంఘం వార్డుల విభజన మరియు సీట్ల కేటాయింపు వంటి ఎన్నికల ముందస్తు కసరత్తును, పారిశుధ్యం, పన్నుల వసూళ్లు, వీధి దీపాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని మేము గమనించాము.

8. రాష్ట్ర ప్రభుత్వం నుండి సంస్థలు నిధులను కోరుతున్నప్పుడు, పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక స్థితిని సమీక్షించిన తరువాత రాష్ట్ర ఆర్థిక సంఘాలు చేసే సిఫార్సులను ప్రామాణికంగా తీసుకోవాలి. ఇప్పటివరకు, కేవలం మూడు ఆర్థిక సంఘాలను మాత్రమే ఏర్పాటుచేయగా, అవి వాటి నివేదికలు, సిఫార్సులను సమర్పించాయి. రాష్ట్ర ఆర్థిక సంఘాల ఏర్పాటులో జాప్యం కారణంగా, మునుపటి రాష్ట్ర ఆర్థిక సంఘాల సిఫార్సులను పరిగణనలోకి తీసుకొని నిధులను విడుదల చేయడమైనది. నాల్గవ రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని, ఎనిమిది సంవత్సరాల ఆలస్యంతో ఏర్పాటు (2018 మే) చేశారు. సంఘం తన నివేదికను ఇంతవరకు సమర్పించలేదు. పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక స్థితిని సమీక్షించడానికి ప్రభుత్వం నిర్దిష్ట కాల వ్యవధులలో రాష్ట్ర ఆర్థిక సంఘాలను ఏర్పాటు చేసి, పట్టణ స్థానిక సంస్థలకు నిధులను సిఫార్సు చేసేలా చూడాలి.

9. ఆస్తి పన్ను వసూళ్లకు సంబంధించిన చట్ట నిబంధనలను అమలు చేయకపోవడం వలన, మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో వివిధ రకాల పన్ను ఎగవేతదారుల నుండి ₹ 262.21 కోట్ల ఆస్తి పన్ను బకాయి ఉందని మేము గమనించాము. అంతే కాకుండా, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో 2018-19లో ₹ 20 కోట్ల ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీని ప్రభుత్వం మాఫీ చేసింది. ఐతే, మాఫీ చేసిన వడ్డీ మొత్తాన్ని తిరిగి పూరించలేదు. పట్టణ స్థానిక సంస్థలు పన్ను ఎగవేతదారుల నుండి బకాయిలను వసూలు చేసేలా ప్రభుత్వం నిర్ధారించుకోవాలి.

10. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017-18లో వివిధ గ్రాంటుల క్రింద ₹ 7,835.56 కోట్ల అంచనా వ్యయంతో అన్ని పట్టణ స్థానిక సంస్థలలో 110 నీటి సరఫరా పనులను చేపట్టింది. ఐతే, ₹ 148.40 కోట్ల ఖర్చుతో ఈ 110 పనులలో ఎనిమిది పనులు మాత్రమే పూర్తి అయ్యాయని మేము గమనించాము. ఒప్పందం విలువ ₹ 6,424.34 కోట్లు కలిగి ఉన్న మిగిలిన పనులు (102) ఇంకా పూర్తి కావలసి ఉంది. ఈ పనులపై 2022 ఫిబ్రవరి నాటికి అయిన ఖర్చు ₹ 2,270.79 కోట్లు. అంతేకాక, మచ్చు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, 2021 మార్చ్ నాటికి 11,61,091 గృహాలకు గాను 5,91,878 గృహాలకు నీటి సరఫరా కనెక్షన్‌లు ఇవ్వలేదు. మిగిలిన నీటి సరఫరా పనులను పూర్తి చేయడానికి, అన్ని గృహాలకు నీటి కనెక్షన్‌లను అందించడానికి ప్రభుత్వం మరియు పట్టణ స్థానిక సంస్థలు సమన్వయంతో పని చేయాలి.

11. ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో అందించిన నిధులు, పట్టణ స్థానిక సంస్థల మొత్తం రాబడిలో సగటున 32 శాతంగా ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నుకోబడిన సంస్థలు ఏర్పాటు కానందున 14వ ఆర్థిక సంఘానికి సంబంధించిన ప్రాథమిక గ్రాంట్లు 2015-16 నుండి 2019-20 మధ్య కాలంలో ₹ 129.45 కోట్లు తక్కువ విడుదలయ్యాయి. అదేవిధంగా, 14వ ఆర్థిక సంఘం యొక్క పనితీరు గ్రాంట్లు 2016-18లో ₹ 28.93 కోట్లు తక్కువ విడుదల అయ్యాయి. 2018-19, 2019-20 సంవత్సరాలకు సంబంధించి ₹ 423.20 కోట్లు (కేటాయింపు మొత్తం) విడుదల కాలేదు. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు 14వ ఆర్థిక సంఘం గ్రాంటును సంబంధిత కాలంలో ఉపయోగించుకోలేదు. గ్రాంట్లను వినియోగించుకోవడానికి భారత ప్రభుత్వం 2022 మార్చ్ వరకు గడువును పొడిగించినప్పటికీ, 2022 మే నాటికి ₹ 275.34 కోట్లు వినియోగమవ్వకుండా మిగిలిపోయాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం, పట్టణ స్థానిక సంస్థలకు (మిలియన్ ప్లస్ నగరాలు కాకుండా) 'టైడ్ గ్రాంట్'కు ₹ 994 కోట్ల మొత్తాన్ని కేటాయించడమైనది. ఐతే, కేంద్ర ఆర్థిక సంఘం గ్రాంట్లను పట్టణ స్థానిక సంస్థలకు ఆలస్యంగా బదిలీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం జరిమానా వడ్డీని చెల్లించనందున ₹ 497 కోట్లను భారత ప్రభుత్వం విడుదల చేయలేదు. అందువలన, రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు ఆర్థిక సంఘం కేటాయించిన నిధులను సకాలంలో బదిలీచేసి అందుబాటులో ఉంచాలని మేము సిఫార్సు చేస్తున్నాము.

12. పురపాలక సేవలను అందించడం ఖర్చుతో కూడుకున్నది కాబట్టి, సేవలను సమర్థవంతంగా అందించడానికి కావలసిన నిధులను, వనరులను మదింపు వేయడానికి ప్రతి పురపాలక సేవకు అయ్యే ఖర్చును శాస్త్రీయంగా అంచనా వేయడం అవసరం. మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో అటువంటి ప్రక్రియ చేపట్టలేదని మేము గమనించాము. ఆదాయాలు, వ్యయాలు మరియు పురపాలక సేవలను అందించడానికి అయ్యే వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటూ వాస్తవిక బడ్జెట్ అంచనాలను తయారుచేసుకునేలా పట్టణ స్థానిక సంస్థలను ప్రభుత్వం ప్రోత్సహించాలని మేము సిఫార్సు చేస్తున్నాము.

13. పట్టణ స్థానిక సంస్థల సిబ్బంది మదింపు, నియామకం, సేవా నిబంధనల రూపకల్పన అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తన వద్దే ఉంచుకోవడం జరిగింది. అందువల్ల, మానవ వనరుల విషయంలో పట్టణ స్థానిక సంస్థలకు స్వయం ప్రతిపత్తి లేదు. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలకు మంజూరైన పోస్టులలో 20 శాతం ఖాళీగా ఉన్నాయి. ఫలితంగా, పట్టణ స్థానిక సంస్థలలో చాలినంత సిబ్బంది లేరు. ఇది సేవలను అందించడంపై ప్రభావం చూపుతుంది. పట్టణ స్థానిక సంస్థలు ఎక్కువగా సేవలను అందించడం కోసం ఔట్‌సోర్సింగ్ సిబ్బందిపై ఆధారపడుతున్నాయి. సేవలను సమర్థవంతంగా అందించడం కోసం అవసరమైన సిబ్బందిని అంచనా వేయడానికి, నియమించుకోవడానికి తగిన అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు అప్పగించాలని మేము సిఫార్సు చేస్తున్నాము.

కావున, రాష్ట్ర ప్రభుత్వం, భారత రాజ్యాంగ ఆదేశాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టాల ద్వారా తగిన న్యాయపరమైన రూపమిచ్చినప్పటికీ, వాటి అమలుకై నిబంధనల్ని పొందుపరచలేదు. అధికారాలతో పాటు విధులను ప్రభావాత్మకంగా వికేంద్రీకరించేలా తగిన సంస్థాగత యంత్రాంగాన్ని రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేయాలని మేము సిఫార్సు చేస్తున్నాము.

# అధ్యాయం I

# పరిచయం

పేజీలు 1 నుండి 5

# అధ్యాయం I
# పరిచయం

## 1. పరిచయం

### 1.1 74వ రాజ్యాంగ సవరణ చట్టం

పట్టణ స్థానిక సంస్థలు స్వయం పరిపాలన కలిగిన పటిష్ట ప్రజాస్వామ్య సంస్థలుగా సమర్థవంతంగా పనిచేయడానికి, భారత రాజ్యాంగంలో (సిఓఐ) పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన నియమాలను సవరణ ద్వారా పొందుపరచడం ఆవశ్యకమని పరిగణించడమైనది. ఎన్నికలను క్రమంగా నిర్వహించడంతోపాటు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు మహిళలు వంటి బలహీన వర్గాలకు తగిన ప్రాతినిధ్యాన్ని కల్పించడంతోపాటు విధులు, వనరులతో పాటు రాష్ట్ర ప్రభుత్వంతో ఈ సంస్థల సంబంధాన్ని మరింత పటిష్టంగా ఉంచడం కోసం ఇట్టి సవరణ చేయడమైనది.

1993 జూన్ 1 నుండి అమలులోకి వచ్చిన రాజ్యాంగం (డెబ్బై నాలుగవ సవరణ) చట్టం, 1992 (74వ సీఏఏ) ద్వారా, IXఎ (పురపాలక సంఘాలు) భాగాన్ని ప్రవేశపెట్టడమైనది. ఈ చట్టం, పట్టణ స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదాను కల్పించింది. 74వ సీఏఏ ద్వారా రాజ్యాంగంలోని 243డబ్ల్యు అధికరణ, స్థానిక సంస్థలకు స్వపరిపాలన సంస్థలుగా పనిచేయడానికి కావలసిన అధికారాలు మరియు స్వాతంత్ర్యాన్ని ఇవ్వడానికీ, ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం కోసం ప్రణాళికల తయారీకి సంబంధించిన అధికారాలు మరియు బాధ్యతల వికేంద్రీకరణకు నిబంధనలను రూపొందించడానికీ రాష్ట్ర శాసనసభకు అధికారం ఇచ్చింది. 74వ సీఏఏ, పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన కూర్పు, విధులు, అధికార వికేంద్రీకరణ వంటి వాటికి సంబంధించి 243క్యూ నుండి 243జెడ్ జీ వరకు అధికరణలను ప్రవేశపెట్టడమైనది. రాజ్యాంగంలోని పన్నెండవ షెడ్యూల్, పట్టణ స్థానిక సంస్థలకు అధికార వికేంద్రీకరణకు సంబంధించి 18 నిర్దిష్ట విధులను ***(అనుబంధం 1.1)*** నిర్దేశించింది.

### 1.2 ఆంధ్రప్రదేశ్‌లో పట్టణీకరణ ధోరణి

2011 జనాభా లెక్కల ప్రకారం, 4.95 కోట్ల మొత్తం జనాభాలో 1.46 కోట్ల (29.6 శాతం) మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. 2001-2011 దశాబ్దంలో పట్టణ జనాభా వృద్ధి రేటు 25 శాతంగా ఉంది. 2021 నాటికి రాష్ట్రంలో అంచనా[1] వేయబడిన పట్టణ జనాభా మొత్తం 5.28 కోట్లలో, 1.87 కోట్లు (35.41 శాతం)గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో గత మూడు దశాబ్దాలుగా పట్టణీకరణ ధోరణి దిగువ ***పటం 1.1లో*** చూపడమైనది:

[1] జాతీయ జనాభా కమీషన్, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కొత్త ఢిల్లీ అంచనా ప్రకారం

**పటం 1.1: ఆంధ్రప్రదేశ్‌లో పట్టణీకరణ ధోరణి**




## 1.3 పట్టణ స్థానిక సంస్థల ఆకృతి

74వ సీఏఏ లోని అధికరణ 243క్యూ మూడు రకాల పురపాలక సంస్థలు అనగా, i) నగర పంచాయతీలు, (ii) పురపాలక సంఘాలు/పురపాలక మండళ్ళు మరియు (iii) నగరపాలక సంస్థల ఏర్పాటుకు అవకాశమిచ్చింది. ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థలు (పెద్ద పట్టణ ప్రాంతాలను నిర్దేశించుట కొరకు ప్రమాణాల స్థిరీకరణ) నియమాలు, 1994 మరియు ఆంధ్రప్రదేశ్ నగర పంచాయతీలు మరియు పురపాలక సంఘాల ఏర్పాటు నియమాలు, 2019 (***అనుబంధం 1.2*** లో వివరించినట్లు) ప్రకారం మూడు అంచెల పురపాలక సంస్థలను ఏర్పాటు చేయడమైనది. రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను కూడా ఆరు తరగతులుగా వర్గీకరించింది. ***పట్టిక 1.1*** లో వివరించినట్లు ఆంధ్రప్రదేశ్‌లో 123 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి.

**పట్టిక 1.1 ఆంధ్రప్రదేశ్‌లో తరగతి వారీ పట్టణ స్థానిక సంస్థలు**

| పట్టణ స్థానిక సంస్థల తరహా | పట్టణ స్థానిక సంస్థల సంఖ్య |
|---|---|
| నగరపాలక సంస్థలు (ఎంసీ) | 17 |
| పురపాలక సంస్థలు | 76 |
| నగర పంచాయతీలు | 30 |

***మూలం:*** *పురపాలక కమీషనర్ మరియు సంచాలకులు (సీడీఎంఏ) సమకూర్చిన సమాచారం*

ప్రతి నగరపాలక సంస్థ/పురపాలక సంఘం/నగర పంచాయతీ ప్రాంతం, ప్రాదేశిక నియోజకవర్గాలు అంటే వార్డులుగా విభజించబడింది, సభ్యుల ఎన్నిక కోసం వీటిని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి నోటిఫై చేస్తుంది. అన్ని పట్టణ స్థానిక సంస్థలు ప్రతి వార్డు నుండి ఎన్నుకోబడిన సభ్యులను మరియు కార్పొరేషన్/కౌన్సిల్ ద్వారా నామినేట్ అయిన సభ్యులను కలిగి ఉంటాయి.

## 1.4 పట్టణ స్థానిక సంస్థల పాలనా చట్టాలు

నగరపాలక సంస్థలు/పురపాలక సంఘాలు క్రింద తెలిపిన చట్టాల ప్రకారం పాలింపబడతాయి;

- మహా హైదరాబాద్ నగర పాలక సంస్థ చట్టం, 1955 మరియు దాని క్రింద రూపొందించిన నియమాలు, (ఆంధ్రప్రదేశ్ అనుసరణ) ఉత్తర్వు, 2015;

- ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం, 1965 (ఏపీఎం యాక్ట్, 1965);

74వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 కు కొనసాగింపుగా, ఆంధ్రప్రదేశ్ పురపాలనా చట్టాల నియమాలను సమయానుకూలంగా సవరించడమైనది. భారత రాజ్యాంగంలోని 243డబ్ల్యూ మరియు 243ఎక్స్ అధికరణలకు సంబంధించిన ముఖ్యమైన మార్పులను నివేదికలోని *పేరా 3.2* లో విపులంగా చర్చించడమైనది.

## 1.5 ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ పాలనా సంస్థాగత నిర్మాణం

అన్ని పట్టణ స్థానిక సంస్థల పాలనను పర్యవేక్షించటానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి (ఎంఏయూడీ) శాఖ పని చేస్తుంది. పురపాలక కమీషనర్ మరియు సంచాలకులు (సీడీఎంఏ) రాష్ట్ర ప్రభుత్వానికి మరియు పట్టణ స్థానిక సంస్థల మధ్య వారధిగా పని చేస్తారు. ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థ చట్టం[2] (ఏపీఎంసీ యాక్ట్) మరియు ఏపీఎం యాక్ట్‌ల క్రింద దఖలు పడిన అధికారాల ప్రకారం, సీడీఎంఏ, పట్టణ స్థానిక సంస్థల నిర్వహణ, తోడ్పాటు సమన్వయం మరియు పర్యవేక్షణ చేస్తారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల పనితీరుకు సంబంధించి సంస్థాగత నిర్మాణం ***అనుబంధం 1.3*** లో సూచించడమైనది.

పట్టణ స్థానిక సంస్థలకు తోడుగా, 74వ రాజ్యాంగ సవరణ చట్టం క్రింద అవి చేయవలసిన మరికొన్ని కార్యక్రమాలు చేయుటకు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీయూఎఫ్ఐడీసీ), అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు (ఉడాలు), డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ), ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ (ఏపీజీబీసీ), పురపాలక ప్రాంతాలలో పేదరిక నిర్మూలనా మిషన్ (మెప్మా), ప్రజా ఆరోగ్యం & పురపాలక ఇంజనీరింగ్ విభాగం మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ (ఎస్ఏసీ) వంటి కీలక అనుబంధ రాష్ట్ర సంస్థలను పుర పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ కలిగి ఉంది. ఈ అనుబంధ రాష్ట్ర సంస్థలు పట్టణ ప్రణాళిక, మురికివాడల అభివృద్ధి, పట్టణ అభివృద్ధి, తోటలు మరియు ఉద్యానవనాల అభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాల ప్రోత్సాహం మరియు పట్టణ పేదరిక నిర్మూలన వంటి పట్టణ సేవలను అందచేస్తాయి. అనుబంధ రాష్ట్ర సంస్థల వివరాలు మరియు అవి చేసే పనులు ***అనుబంధం 1.4*** లో ఇవ్వడమైనది.

## 1.6 ఆడిట్ కార్యాచరణ

### 1.6.1 ఆడిట్ లక్ష్యాలు

పనితీరు ఆడిట్ క్రింద తెలిపిన అంశాలను నిర్ధారించడానికి చేపట్టడమైనది:–

- తగిన విధంగా రూపొందించిన వ్యవస్థలు/వ్యవస్థాగత యంత్రాంగాలను ఏర్పాటు చేయడం ద్వారా పట్టణ స్థానిక సంస్థలు తమ విధులను/బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అధికారాలను పొందాయా?
- పట్టణ స్థానిక సంస్థలకు సంక్రమించినట్లు పేర్కొంటున్న విధులు క్షేత్ర స్థాయిలో ప్రభావవంతంగా ఉన్నాయా?
- పట్టణ స్థానిక సంస్థలు, తమకు సంక్రమించినట్లు పేర్కొంటున్న విధుల నిర్వహణకు తగినన్ని వనరులు పొందడానికి సరిపడా వనరులతో సహా అధికారం పొందాయా?

### 1.6.2 ఆడిట్ ప్రమాణాలు

పనితీరు ఆడిట్‌కి సంబంధించిన ప్రమాణాలు క్రింద వాటి నుండి తీసుకోవడమైనది:

❖ 74వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992

[2] ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు ఏపీఎంసీ యాక్ట్ క్రింద 2015 ఫిబ్రవరి 23 నుంచి జీహెచ్ఎంసీ యాక్ట్ ను కొన్ని సవరణలతో పాటించుచున్నారు

- ❖ గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టం, 1955 మరియు దాని క్రింద రూపొందించిన నియమాలు (ఆంధ్రప్రదేశ్ అనుసరణ) ఉత్తర్వు, 2015
- ❖ ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం, 1965
- ❖ ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) పట్టణ ప్రణాళికా (ఏపీటీపీ) చట్టం, 1920
- ❖ కేంద్ర ప్రజా వైద్య ఇంజనీరింగ్ మరియు పర్యావరణ సంస్థ (సీపీహెచ్ఈఈఓ) మాన్యువల్
- ❖ రెండవ పరిపాలనా సంస్కరణల కమిషన్ సిఫార్సులు (ఎస్ఏఆర్సీ)
- ❖ పట్టణాభివృద్ధి అథారిటీల చట్టం
- ❖ ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (పురపాలక మండళ్ళు మరియు నగర పంచాయతీల స్థాయి) నియమాలు, 1994
- ❖ ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా సంఘాల చట్టం, 2005
- ❖ ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రణాళికా సంఘ చట్టం, 2007
- ❖ ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల అభివృద్ధి నియంత్రణా నియమాలు, 2008
- ❖ జీహెచ్ఎంసీ (ఆస్తి పన్ను మదింపు) నియమాలు, 1990
- ❖ ఆంధ్రప్రదేశ్ భవనాల నియమాలు, 2017
- ❖ ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్డబ్ల్యూఎం) నియమాలు, 2016
- ❖ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక కోడ్
- ❖ ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (పద్దుల తయారీ) నియమాలు, 2017
- ❖ కాలానుగుణంగా జారీ చేసే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రకటనలు, తాఖీదులు మరియు సూచనలు
- ❖ 2018 డిసెంబర్లో పురపాలన మరియు పట్టణాభివృద్ధిపై ఎంఏయూడీ శాఖ విడుదల చేసిన శ్వేతపత్రం

### 1.6.3 ఆడిట్ పరిధి మరియు పద్ధతి

2016 ఏప్రిల్ నుండి 2021 మార్చ్ వరకు గల కాలానికి సంబంధించిన పనితీరు ఆడిట్‌ను 2021 సెప్టెంబర్ నుండి 2022 ఫిబ్రవరి వరకు నిర్వహించడం జరిగింది. (i) పురపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి (ii) సీడీఎంఏ (iii) పట్టణ మరియు గ్రామీణ ప్రణాళికా సంచాలకుల కార్యాలయం (డీటీసీపీ) మరియు (iii) ఆడిట్ ఎంపిక చేసుకున్న ***అనుబంధం 1.5*** లో సూచించిన 20 పట్టణ స్థానిక సంస్థలు ఈ ఆడిట్ పరిధిలో ఉన్నాయి. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలలో, ప్రతి పట్టణ స్థానిక సంస్థల తరగతి నుంచి, 2011 జనాభా లెక్కల జనాభా ఆధారంగా, సాధారణ యాదృచ్ఛిక నమూనా పద్ధతిలో 20 పట్టణ స్థానిక సంస్థలను ఎంపిక చేసుకోవడం జరిగింది.

సవివర పరిశీలన కోసం 74వ సీఏఏ పద్దెనిమిది విధులలో ఈ క్రింది ఐదు విధులను ఎంచుకోవడం జరిగింది:

1. ఆస్తి పన్ను
2. భూమి వినియోగం మరియు భవన నిర్మాణాల నియంత్రణ
3. గృహ, పారిశ్రామిక మరియు వాణిజ్య ప్రయోజనాల కోసం నీటి సరఫరా

4. ఘన వ్యర్థాల నిర్వహణ

5. వీధి దీపాలు, పార్కింగ్ స్థలాలు, బస్ స్టాప్‌లు మరియు ప్రజలకు ఉపయోగపడే ప్రజా సౌకర్యాలు.

పురపాలనా శాఖ ప్రత్యేక కార్యదర్శితో 2021 సెప్టెంబర్ 2న జరిగిన తొలి సమావేశంలో, ఆడిట్ పద్ధతి, పరిధి, లక్ష్యాలు మరియు ప్రమాణాలను వివరించడమైనది. ఆడిట్ అనుసరించిన పద్ధతిలో, రికార్డుల విశ్లేషణ, ప్రశ్నావళీల జారీ, ఆడిట్ అభ్యంతరాల ద్వారా ఆడిట్ చేస్తున్న సంస్థ నుండి ప్రతిస్పందనలు రాబట్టడం ఉన్నాయి. పురపాలక కమీషనరు మరియు సంచాలకులు మరియు శాఖకు చెందిన ఇతర అధికారులతో 2012 డిసెంబర్ 28న తుది సమావేశం నిర్వహించడమైనది. ఆడిట్‌లో కనుగొన్న అంశాలు సవివరంగా చర్చించడమైనది. అందిన మేరకు శాఖ సమాధానాలు నివేదికలో తగిన విధంగా పొందుపరచడం జరిగింది. ఇంకా, ఆడిట్ ఇచ్చిన సిఫార్సులను శాఖ ఆమోదించింది.

### 1.6.4 ఆడిట్‌లో కనుగొన్న అంశాలు – అమరిక

విధుల వికేంద్రీకరణ, నిధులు, నిర్వాహణా స్థితిగతులకు సంబంధించి ఆడిట్ గుర్తించిన విషయాలు క్రింది అధ్యాయాలలో పొందుపరచటం జరిగినది.

అధ్యాయం II – 74వ రాజ్యాంగ సవరణ చట్ట నిబంధనల అమలు

అధ్యాయం III – పట్టణ స్థానిక సంస్థల సాధికారత మరియు వాటి పనితీరు

అధ్యాయం IV – ఎంపిక చేసిన విధుల అమలు ప్రభావం

అధ్యాయం V – పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక వనరులు

అధ్యాయం VI – పట్టణ స్థానిక సంస్థల మానవ వనరులు

## 1.7 కృతజ్ఞతలు

ఈ పనితీరు ఆడిట్ నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర ప్రభుత్వం, సీడీఎంఏ మరియు ఆడిట్ చేసిన అన్ని పట్టణ స్థానిక సంస్థలకు, ఆడిట్ కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

# అధ్యాయం-II

# 74వ రాజ్యాంగ సవరణ చట్ట నిబంధనల అమలు

పేజీలు 7 నుండి 9

# అధ్యాయం II
# 74వ రాజ్యాంగ సవరణ చట్ట నిబంధనల అమలు

రాష్ట్ర ప్రభుత్వం 74వ రాజ్యాంగ సవరణ చట్ట నిబంధనలను వివిధ పురపాలక చట్టాల్లో పొందుపరచడం జరిగింది. అయితే, ఆ నిబంధనల అమలుకు ఏర్పాటు చేయలేదని గమనించడమైనది. అందువలన సవరణ చట్ట స్ఫూర్తి ఫలవంతం కాలేదు.

## 2. 74వ రాజ్యాంగ సవరణ చట్ట నిబంధనల అమలు

### 2.1 74వ రాజ్యాంగ సవరణ చట్టంతో రాష్ట్ర స్థాయి శాసనాల పోలిక

74వ సీఏఏ, 243క్యూ నుండి 243జెడ్‌జీ వరకు అధికరణలలో ఉన్న పురపాలక సంస్థలకు సంబంధించి కొన్ని నిబంధనలను ప్రవేశపెట్టింది. ***పట్టిక 2.1*** లో చూపిన విధంగా, 74వ సీఏఏకి సంబంధించిన నిబంధనలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక చట్టాలలో పొందుపరిచారు.

**పట్టిక 2.1: 74వ సీఏఏతో రాష్ట్ర స్థాయి శాసనాల పోలిక**

| భారత రాజ్యాంగంలోని నిబంధన | భారత రాజ్యాంగ నిబంధన ప్రకారం ఉండవలసినది | రాష్ట్ర చట్టం/చట్టాల నిబంధన |
|---|---|---|
| అధికరణం 243క్యూ | **పురపాలక సంఘాల ఏర్పాటు**: పట్టణాలుగా పరివర్తన చెందుతున్న ప్రాంతాలను నగర పంచాయతీలుగా, చిన్న పట్టణ ప్రాంతములను పురపాలక మండళ్ళుగా, పెద్ద పట్టణ ప్రాంతములను నగర పాలక సంస్థలు అనే మూడు అంచెల పురపాలికలను ఏర్పాటు చేసింది. | ఆంధ్రప్రదేశ్ నగర పాలికల చట్టం (ఏపీఎమ్‌సీ) చట్టంలోని సెక్షన్ 3 ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టం (ఏపీఎం) లోని సెక్షన్లు 2ఎ మరియు 3 |
| అధికరణం 243ఆర్ | **పురపాలక సంఘాల కూర్పు**: పురపాలక సంస్థలోని అన్ని స్థానములు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మరియు పురపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం కలిగి ప్రభుత్వంచే నియమించబడిన వారితో భర్తీ చేయాలి. పురపాలక ప్రాంతంలో తమ నియోజకవర్గములు ఉన్న పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులకు, మరియు నగర పరిధిలో ఎన్నికైన వారీగా నమోదు కాబడిన రాష్ట్ర శాసన మండలి సభ్యులకు రాష్ట్ర శాసన సభ చట్టం ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. | ఏపీఎమ్‌సీ చట్టంలోని సెక్షన్ 5, ఏపీఎం చట్టంలోని సెక్షన్ 5 |
| అధికరణం 243ఎస్ | **వార్డు కమిటీల ఏర్పాటు మరియు కూర్పు**: మూడు లక్షలు లేక అంతకు పైన జనాభా గల పురపాలక సంఘాలలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలి. | ఏపీఎమ్‌సీ చట్టం సెక్షన్ 8 మరియు ఏపీఎం చట్టం సెక్షన్ 5బి |
| అధికరణం 243టి | **స్థానాల రిజర్వేషను**: ప్రత్యక్ష ఎన్నికలో కొన్ని స్థానాలను ఎస్‌సీ/ఎస్‌టీ, మహిళలు, బలహీన వర్గాలకు ప్రత్యేకంగా కేటాయించాలి. | ఏపీఎమ్‌సీ చట్టంలోని సెక్షన్ 6, ఏపీఎం చట్టంలోని సెక్షన్ 8 |
| అధికరణం 243యు | **పురపాలక సంఘాల కాల పరిమితి**: పురపాలక సంఘం, మొదటి సమావేశం నుండి ఐదు సంవత్సరాల కాల వ్యవధి కలిగి ఉంటుంది. కాలవ్యవధి పూర్తయిన 6 నెలల్లో తిరిగి ఎన్నిక జరపవలసి ఉంటుంది. | ఏపీఎమ్‌సీ చట్టంలోని సెక్షన్ 7, ఏపీఎం చట్టంలోని సెక్షన్ 20 |

| భారత రాజ్యాంగంలోని నిబంధన | భారత రాజ్యాంగ నిబంధన ప్రకారం ఉండవలసినది | రాష్ట్ర చట్టం/చట్టాల నిబంధన |
|---|---|---|
| అధికరణం 243వి | **సభ్యత్వానికి అనర్హత:**<br>(1) ఈ క్రింది కారణాలపై ఒక వ్యక్తి పురపాలక సభ్యునిగా ఎన్నుకోబడుటకు మరియు ఉండుటకు అనర్హుడిగా భావింపబడతాడు<br>(ఎ) ఆయా రాష్ట్ర శాసన సభల ఎన్నికలకు సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న ఏదైనా చట్టం ద్వారా లేదా చట్టం క్రింద అనర్హుడిగా ప్రకటించినట్లయితే:<br>అయితే, ఆ వ్యక్తి ఇరవై ఒక్క ఏళ్ళు వయస్సు నిండి ఉండినట్లయిన ఇరవై ఐదు ఏళ్ళు వయస్సు కంటే తక్కువ వయస్సు ఉందన్న కారణంగా అనర్హుడిగా చేయకూడదు<br>(బి) రాష్ట్ర శాసన సభలు చేసిన ఏదైనా చట్టం ద్వారా లేదా చట్టం క్రింద అనర్హుడయితే | ఏపీఎమ్‌సీ చట్టంలోని సెక్షన్ 20 నుండి 23, ఏపీఎం చట్టంలోని సెక్షన్ 16 |
| అధికరణం 243డబ్ల్యు | **పురపాలక సంఘాల అధికారాలు, నిర్ణయాధికారం మరియు బాధ్యతలు**: అన్ని పురపాలక సంఘాలు సమర్థవంతమైన స్వపరిపాలనా సంస్థలుగా పనిచేయుటకు కావలసిన అధికారాలను ఇవ్వడం జరుగుతుంది. 12వ షెడ్యూల్‌లో సూచించిన బాధ్యతలను నిర్వర్తించుటకు తగిన అధికారాలను మరియు నిర్ణయాధికారం రాష్ట్ర ప్రభుత్వం అప్పగించాలి. | ఏపీఎమ్‌సీ చట్టంలోని అధ్యాయం III (సెక్షన్ 112 నుండి 129 వరకు), ఏపీఎం చట్టంలోని అధ్యాయం III (సెక్షన్ 30 నుండి 58 వరకు) |
| అధికరణం 243ఎక్స్ | **పన్నులు విధించుటకు అధికారం మరియు పురపాలక సంఘాలకు నిధులు**:<br>• పురపాలికలు పన్నులు, రుసుములు, సుంకములు మొదలగునవి విధించుటకు మరియు వాటిని వసూలు చేయుటకు అధికారమును కలిగి ఉంటాయి.<br>• రాష్ట్రం నుండి పురపాలికలకు సహాయక గ్రాంట్లు ఇవ్వడం జరుగుతుంది.<br>• పురపాలికల పైకము జమ చేయుటకు, తీయుటకు నిధుల ఏర్పాటు | ఏపీఎమ్‌సీ చట్టం లోని అధ్యాయం VIII (సెక్షన్ 197 నుండి 281 వరకు), ఏపీఎం చట్టంలోని 4వ భాగం – అధ్యాయం I (సెక్షన్ 81 నుండి 85 వరకు) |
| అధికరణం 243ఐ తో పాటు అధికరణం 243వై | **ఆర్థిక సంఘం**: క్రింద తెలిపిన విధుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘమును ఏర్పాటు చేయవలెను.<br>• పురపాలక సంఘాల ఆర్థిక స్థితి సమీక్ష చేసి, పురపాలక సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుటకు తగిన చర్యలు తీసుకోవడానికి<br>• రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిన పన్నులు, రుసుములు, సుంకాలు, శుల్కాలు రాష్ట్రం మరియు పురపాలక సంఘాల మధ్య పంపిణీకి<br>• రాష్ట్ర సంచిత నిధి నుండి రాష్ట్రంలోని పురపాలక సంస్థలకు నిధుల కేటాయింపుకు | ఏపీఎమ్‌సీ చట్టంలోని సెక్షన్ 196 ఎ, ఏపీఎం చట్టంలోని సెక్షన్ 132 ఎ |
| అధికరణం 243జెడ్ | **పురపాలికల పద్దుల ఆడిట్**: ఈ అధికరణ పురపాలికల పద్దులు నిర్వహించుటకు మరియు వాటి ఆడిట్‌కు సంబంధించిన ఏర్పాటుకు అవకాశమిస్తుంది. | ఏపీఎమ్‌సీ చట్టంలోని సెక్షన్ 196, ఏపీఎం చట్టంలోని సెక్షన్ 127ఎ, 128 |

| భారత రాజ్యాంగంలోని నిబంధన | భారత రాజ్యాంగ నిబంధన ప్రకారం ఉండవలసినది | రాష్ట్ర చట్టం/చట్టాల నిబంధన |
|---|---|---|
| అధికరణం 243జెడ్ఎ తో పాటు అధికరణం 243కె | **పురపాలక సంఘాలకు ఎన్నికలు**: పురపాలక సంఘ ఎన్నికలకు సంబంధించిన పర్యవేక్షణ, నిర్దేశం, అన్ని పద్ధతుల నియంత్రణ రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కు అప్పగించబడ్డాయి. | ఏపీఎమ్సీ చట్టంలోని సెక్షన్ 9, పురపాలక సంఘాల చట్టం, 1965లోని సెక్షన్ 10ఎ |
| అధికరణం 243జెడ్ డి | **జిల్లా ప్రణాళికకు కమిటీ**:<br>• జిల్లా స్థాయిలో జిల్లా ప్రణాళికా సంఘం ఏర్పాటు<br>• జిల్లా ప్రణాళికా సంఘ కూర్పు<br>• ముసాయిదా అభివృద్ధి ప్రణాళిక తయారుచేసి ప్రభుత్వానికి పంపటం | రాష్ట్ర ప్రభుత్వం విడిగా ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా సంఘాల చట్టం, 2005 ను ఏర్పాటు చేసింది. |
| భారత రాజ్యాంగ అధికరణం 243జెడ్ ఇ | **మహానగర ప్రణాళికకు కమిటీ**: 10 లక్షలు లేదా అంతకు పైబడి జనాభా కలిగిన ప్రతి మహానగర ప్రాంతానికి మహానగర ప్రణాళిక కమిటీ (ఎంపీసీ) ఏర్పాటు | రాష్ట్ర ప్రభుత్వం విడిగా ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రణాళికా సంఘాల చట్టం, 2007 ను ఏర్పాటు చేసింది |

***మూలం***: *ఆంధ్రప్రదేశ్ నగరపాలక చట్టం మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం*

74వ సీఏఏలోని నిబంధనలకు అనుగుణంగా చట్టాలు ఉన్నాయని పై పట్టిక ద్వారా తెలుస్తోంది. అయితే, రాజ్యాంగ నిబంధనల ప్రకారం చేసిన చట్టాలు సమర్థంగా అమలుచేస్తే తప్ప క్షేత్ర స్థాయిలో సమర్థ వికేంద్రీకరణకు హామీ ఉండదు. ఈ నివేదికలోని అధ్యాయం 3లో చర్చించినట్లు, చట్టబద్దమైన నిబంధనలకు నిర్ణయాత్మక చర్యల మద్దతు లేకపోవటం వలన, 74వ సీఏఏ స్ఫూర్తి ఫలవంతం కానట్లుగా ఆడిట్ గుర్తించడమైనది. తర్వాత అధ్యాయాలలో చర్చించినట్లు విధుల వికేంద్రీకరణ మరియు సమర్థవంతమైన వికేంద్రీకరణ కోసం తగిన సంస్థాగత యంత్రాంగాలను రూపొందించడానికి సంబంధించిన నిబంధనల విషయంలో ఇది ప్రత్యేకంగా వర్తిస్తుంది.

***సారాంశం:***

***రాష్ట్ర ప్రభుత్వం, భారత రాజ్యాంగం ఆదేశించినట్లు, ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టాల ద్వారా తగిన చట్టపరమైన యంత్రాంగాన్ని రూపొందించింది. అయితే, వాటి అమలుకు ఏర్పాటు చేయలేదు.***

***సిఫారసు:***

***అధికారాలతో, సమర్థమైన విధుల వికేంద్రీకరణకు తగిన వ్యవస్థాగత యంత్రాంగాన్ని రూపొందించటానికి ప్రభుత్వం కృషి చేయాలి.***

# అధ్యాయం III

# పట్టణ స్థానిక సంస్థల సాధికారత మరియు వాటి పనితీరు

పేజీలు 11 నుండి 30

# అధ్యాయం III
# పట్టణ స్థానిక సంస్థల సాధికారత మరియు వాటి పనితీరు

భారత రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్ లో పేర్కొన్న 18 విధులను వికేంద్రీకరించడం ద్వారా పట్టణ స్థానిక సంస్థలకు అధికారం కల్పించడానికి 74వ సీఏఏ ఉద్దేశించబడింది. 18 విధులలో, కేవలం ఐదు విధులను మాత్రమే పూర్తిగా క్రియాత్మకంగా పట్టణ స్థానిక సంస్థలకు వికేంద్రీకరించడం జరిగింది. నగరపాలక సంస్థలకు చెందిన రెండు విధులు పురపాలక సంస్థలు/నగర పంచాయతీలకు చెందిన ఆరు విధులను ఇప్పటి వరకు వికేంద్రీకరించలేదు. 29 ఏళ్ళ క్రితం చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ, ప్రభుత్వం అన్ని విధులను పట్టణ స్థానిక సంస్థలకు అప్పగించలేదు. గ్రామాలను పురపాలక సంస్థల్లో చేర్చడం, పురపాలక సంస్థల స్థాయిని పెంచటం నిర్దేశిత విధానాల ప్రకారం సక్రమంగా జరగలేదు. రాష్ట్ర ఎన్నికల కమీషనుకు బదులుగా వార్డుల పునర్విభజన, సీట్ల రిజర్వేషనుకు సంబంధించిన అధికారాలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయి. పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నికలు ఆలస్యం కావడంతో సంఘాలు ఏర్పాటు కాలేదు. తద్వారా పాలనలో పౌరుల ప్రాతినిధ్యం లేకుండా పోయింది. వివిధ కారణాలతో ప్రజా ప్రతినిధుల స్థానాలు ఖాళీ అయిన చోట తిరిగి ఎన్నికలు నిర్వహించలేదు. వార్డు కమిటీలతో అనుసంధానం చేయకుండానే వార్డు సచివాలయాలు అమల్లోకి వచ్చాయి, తద్వారా వార్డు సచివాలయాల ఏర్పాటులో ఎన్నిక కాబడిన ప్రతినిధుల మరియు పౌరుల ప్రాతినిధ్యం లేకుండా పోయింది. దీనివలన స్థానిక స్వపరిపాలన కోసం ఉద్దేశించిన రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతింది. ఆయా చట్టాలు వరుసగా 2003 మరియు 2007లో అమలులోకి వచ్చినప్పటికీ, డీపీసీలు మరియు ఎంపీసీలు ఏర్పడనందున అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయలేకపోవడమైనది. పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను సమీక్షించడానికీ, అధికారాల పంపిణీకి సిఫార్సులు చేయడానికి ప్రతి ఐదేళ్లకు ఒకసారి రాష్ట్ర ఆర్థిక కమిషన్‌లను ఏర్పాటు చేయాలి. నాల్గవ ఎస్ఎఫ్‌సీని ఎనిమిదేళ్ల ఆలస్యంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాటు చేసిన 12 సంవత్సరాల తర్వాత కూడా నివేదికను సమర్పించలేదు. భవనాలు, భూములపై ఆస్తిపన్ను మదింపు కోసం స్వతంత్ర మరియు పారదర్శక విధానాన్ని అమలులోకి తీసుకురావడానికి పట్టణ స్థానిక సంస్థలకు తోడ్పాటునందించడానికి ఆస్తి పన్ను బోర్డు (పీటీబీ)ను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటైన పీటీబీ వ్యవస్థను నూతనంగా ఏర్పాటు చేయబడిన రాష్ట్రంలో కొనసాగించలేకపోవడమైనది. బదులుగా, ఆస్తి పన్ను నిర్ధారణ మరియు సవరణకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తోంది. 74వ సీఏఏ ప్రవేశపెట్టడానికి ముందు, పట్టణాభివృద్ధి సంస్థలు, డీటీసీపీ మరియు ఏపీయూఎఫ్ఐడీసీ వంటి అనుబంధ సంస్థలకు ఎత్తైన భవనాల అనుమతులు, పట్టణ ప్రణాళిక, సంస్కరణలు మరియు ఆర్థిక నిర్వహణకు సంబంధించిన అధికారాలు ఉండేవి. 74వ సీఏఏ నిబంధనలు సంబంధిత చట్టాలలో పొందుపరచలేదు.

## 3 పట్టణ స్థానిక సంస్థల సాధికారత మరియు వాటి పనితీరు

### 3.1 విధుల వికేంద్రీకరణ వాస్తవ స్థితి

74వ సీఏఏ, భారత రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్ లో పేర్కొన్న 18 విధులకు సంబంధించి పట్టణ స్థానిక సంస్థల విధుల నిర్వహణ మరియు పథకాల అమలుకు అధికారం కల్పించడానికి ఉద్దేశించబడింది. ఈ సవరణను అమలు పరచటానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక శాసనం చేస్తుందని ఆశించటమైనది. ఏపీఎంపీ చట్టంలో సంబంధిత నిబంధనలను చేర్చడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం, 18 విధుల్లో 13 విధులను పూర్తిగా, మూడు విధులను[3] పాక్షికంగా నగరపాలక

[3] (i) వీధి దీపాలు, పార్కింగ్ స్థలాలు, బస్ స్టాపులు మరియు ప్రజలకు ఉపయోగపడు ప్రజా సౌకర్యాలు; (ii) భూ వినియోగం మరియు భవన నిర్మాణాల నియంత్రణ ; (iii) ప్రజా ఆరోగ్యం, పారిశుద్ధ్య పరిరక్షణ, ఘన వ్యర్థాల నిర్వహణ (ఓ) లు; పాక్షికంగా వికేంద్రీకరించబడ్డాయి

సంస్థలకు అప్పగించింది. పట్టణ ప్రణాళిక మరియు అగ్నిమాపక సేవలు అనే రెండు విధులను అప్పగించలేదు. పురపాలక సంస్థలు/నగర పంచాయతీలకు సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎం చట్టంలో సంబంధిత నిబంధనలను చేర్చడం ద్వారా 18 విధుల్లో ఏడు విధులను మాత్రమే పూర్తిగా, ఐదు విధులను[4] పాక్షికంగా వికేంద్రీకరించింది. ఆరు విధులను[5] అప్పగించలేదు. పట్టణ స్థానిక సంస్థలకు వికేంద్రీకరించిన విధుల స్థితిని ***అనుబంధం 3.1*** లో చూపడమైనది.

ఈ విధంగా, 74వ సీఏఏ అమల్లోకి వచ్చిన తేదీ నుండి 29 ఏళ్ళు గడిచినా ప్రభుత్వం అన్ని విధులను పట్టణ స్థానిక సంస్థలకు అప్పగించలేదు.

ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తామని శాఖ సమాధానమివ్వడమైనది (2022 డిసెంబర్).

## 3.2 విధుల అమలులో పట్టణ స్థానిక సంస్థల పాత్ర

పట్టణ స్థానిక సంస్థలు మరియు అనుబంధ సంస్థలు/ప్రభుత్వ శాఖల మధ్య విధుల నిర్వహణ చాలా చోట్ల మిళితమై ఉన్నట్లు ఆడిట్ గుర్తించడమైనది. క్లుప్తంగా, ఈ 18 విధుల నిర్వహణలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర పరిధిని క్రింది ***పటం 3.1 లో*** చూపడమైనది:

**పటం 3.1: నగర పాలక సంస్థల పాత్ర**




- నగరపాలక సంస్థలకు 16 విధులను వికేంద్రీకరించినప్పటికీ, అవి ఐదు విధులపై మాత్రమే పూర్తి అధికార పరిధిని కలిగి ఉన్నాయి.

---

4 (i) వీధి దీపాలు, పార్కింగ్ స్థలాలు, బస్ స్టాపులు మరియు ప్రజలకు ఉపయోగపడు ప్రజా సౌకర్యాలు; (ii) భూ వినియోగం మరియు భవన నిర్మాణముల నియంత్రణ; (iii) ప్రజా ఆరోగ్యం, పారిశుద్ధ్య పరిరక్షణ, ఘనవ్యర్థాల నిర్వహణ; (iv) పట్టణ అటవీకరణ, పర్యావరణ పరిరక్షణ మరియు పర్యావరణ అంశాల ప్రచారం మరియు (v) సాంస్కృతిక, విద్య మరియు కళాతత్వ అంశాల ప్రచారం; పాక్షికంగా పంపిణీ చేయబడ్డాయి.

5 1) మురికివాడల అభివృద్ధి మరియు ఆధునికీకరణ, 2) ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి కొరకు ప్రణాళికా రచన, 3) వికలాంగులు మరియు మానసిక పరిపక్వత లేని వ్యక్తులతో కలిపి సమాజంలోని బలహీన వర్గముల ప్రయోజనాల పరిరక్షణ, 4) పట్టణ ప్రణాళిక, 5) పట్టణ పేదరిక నిర్మూలన మరియు 6) అగ్నిమాపక సేవలు

- నగరపాలక సంస్థలు పదకొండు విధులకు సంబంధించి పాక్షిక పాత్రను పోషిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎంసీ చట్టంలో తగిన నిబంధనలు పొందుపరచినప్పటికీ, అనుబంధ సంస్థలు మరియు రాష్ట్ర ప్రభుత్వ శాఖలు ఈ విధులను నిర్వర్తించడంలో పాల్గొంటున్నాయి.

**పటం 3.2: పురపాలక సంస్థల పాత్ర**




- పురపాలక సంఘాలు/నగర పంచాయతీలకు 12 విధులను వికేంద్రీకరించినప్పటికీ, అవి ఐదు విధులపై మాత్రమే పూర్తి అధికార పరిధిని కలిగి ఉన్నాయి.
- పురపాలక సంఘాలు/నగర పంచాయతీలు ఏడు విధులకు సంబంధించి పాక్షిక పాత్రను పోషిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎం చట్టంలో తగిన నిబంధనలు పొందుపరచినప్పటికీ, అనుబంధ సంస్థలు మరియు రాష్ట్ర ప్రభుత్వ శాఖలు ఈ విధులను నిర్వర్తించడంలో పాల్గొంటున్నాయి.
- ప్రభుత్వం వికేంద్రీకరించినప్పటికీ పురపాలక సంఘాలు/నగర పంచాయతీలు ఆరు విధులను అనుబంధ సంస్థలు ఇతర శాఖలతో కలిసి పాక్షికంగా నిర్వహిస్తున్నాయి.

ఎంపిక చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో పంపిణీ చేసిన విధులు, వాటి నిర్వహణలో పట్టణ స్థానిక సంస్థల వాస్తవ పాత్ర గురించి ఆడిట్ పరిశీలన మరియు వాటి ఫలితాలను క్రింది ***పట్టిక 3.1 లో*** చూపడమైనది.

**పట్టిక 3.1–పంపిణీ చేసిన విధుల నిర్వహణలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర, వాటి నిర్వహణ వాస్తవ స్థితిని చూపు పట్టిక**

| క్రమ సంఖ్య | విధులు | కార్యకలాపాలు | పంపిణీ చేసిన విధుల నిర్వహణ నిజ స్థితి |
|---|---|---|---|
| పట్టణ స్థానిక సంస్థలకు పూర్తి అధికారం గల విధులు | | | |
| 1 | సమాధులు, శ్మశాన వాటికలు, దహన సంస్కారాలు, దహన సంస్కార వాటికలు మరియు విద్యుత్ దహన సంస్కార వాటికలు | దహన సంస్కార వాటికలు, శ్మశాన వాటికల నిర్మాణం, వినియోగం మరియు నిర్వహణ; వాటిని ఆధునిక శ్మశాన వాటికలు, విద్యుత్ దహన సంస్కార వాటికలుగా నవీకరించుట | ఎంపిక చేసిన అన్ని 20 పట్టణ స్థానిక సంస్థలు ఈ విధిని నిర్వర్తించాయి |
| 2 | పశువుల దొడ్లు, జంతువుల పట్ల క్రూరత్వ నివారణ | వీధి జంతువుల సంఖ్య తగ్గింపు, వీధి జంతువులను పట్టుకుని వాటిని జంతు సంరక్షణ కమిటీలకు అప్పగించుట | ఎంపిక చేసిన అన్ని 20 పట్టణ స్థానిక సంస్థలు ఈ విధిని నిర్వర్తించాయి |

| క్రమ సంఖ్య | విధులు | కార్యకలాపాలు | పంపిణీ చేసిన విధుల నిర్వహణ నిజ స్థితి |
|---|---|---|---|
| | | పెంపుడు జంతువుల నమోదు, వాటికి టీకాలు ఇప్పించుట<br>జంతువుల భద్రతకు భరోసా | |
| 3 | జంతు వధశాలలు మరియు తోళ్ళ గోదాముల నియంత్రణ | జంతువులు వాటి మాంసం యొక్క నాణ్యతకు భరోసా<br>జంతువులను వధించటం, కోయటం, లేదా తోలు వలచటం వంటి చర్యలను నిషేధించుట లేదా నియంత్రించుట<br>జంతువధ శాలల ఏర్పాటు, వాటి ఆధునికీకరణ | ఎంపిక చేసిన అన్ని 20 పట్టణ స్థానిక సంస్థలు ఈ విధిని నిర్వర్తించాయి |
| 4 | వీధి దీపాలు, పార్కింగ్ స్థలాలు, బస్టాపులు మరియు ప్రజలకు ఉపయోగపడు వసతులతో పాటు ప్రజా సౌకర్యాలు | వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ, సాంప్రదాయ వీధి దీపాలను అల్పశక్తి వినియోగ లైటింగ్ విధానానికి మార్చుట<br>రోడ్డు కూడళ్ళు, విభాగినులు, పార్కింగ్ స్థలాల అభివృద్ధి, అనాధ గృహాలు, రాత్రి ఆవాసాలు, ఆకస్మికావసర ఆవాసాలు, బస్టాపులు, బస్సు షెల్టర్ల ఏర్పాటు, నిర్వహణ | మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఎనిమిది[6] పట్టణ స్థానిక సంస్థలలో ప్రజా మరుగుదొడ్లు నిర్మించడం జరిగింది. మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో ఒక్క పట్టణ స్థానిక సంస్థలో మాత్రమే పార్కింగ్ స్థలాల గుర్తింపు జరిగింది |
| 5 | గృహ, పారిశ్రామిక మరియు వాణిజ్య అవసరాల కోసం నీటి సరఫరా | నీటి సరఫరా<br>వ్యక్తిగత కుళాయి కనెక్షన్ల ఏర్పాటు<br>వాడుక మరియు నిర్వహణ, రాబడి లేని నీటి తగ్గింపు మరియు నీటి ఆడిట్ చేపట్టుట<br>నీటి రుసుముల వసూలు | మచ్చుకు తనిఖీ చేసిన అన్ని 20 పట్టణ స్థానిక సంస్థలు ఈ విధిని నిర్వర్తిస్తూ ఉన్నాయి |
| **పట్టణ స్థానిక సంస్థలు పాక్షిక పాత్ర కలిగిన విధులు** | | | |
| 6 | పార్కులు, ఉద్యానవనాలు, ఆట స్థలాలు వంటి పట్టణ వసతులు, సౌకర్యాల ఏర్పాటు | పార్కులు, ఉద్యానవనాలు, సామాజిక భవంతులు మరియు క్రీడా సముదాయాల ఏర్పాటు<br>వాడుక మరియు నిర్వహణ | పార్కులు మరియు నర్సరీలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే, మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో ఎక్కడా ఆట స్థలాలు లేవు |
| 7 | ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి ప్రణాళికలు రచించుట | ఆర్థిక కార్యకలాపాల కొరకు కార్యక్రమ అమలు<br>సాంఘిక అభివృద్ధి కొరకు విధానాలు | రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేస్తూ లబ్ధిదారులను గుర్తిస్తుండగా, గృహ నిర్మాణం మరియు ఇతర జీవనోపాధి మెరుగుదల కార్యక్రమాల వంటి సంక్షేమ పథకాల అమలు తనిఖీని, మచ్చుకు తనిఖీ చేసిన అన్ని 20 పట్టణ స్థానిక సంస్థలు చేపడుతున్నాయి |
| 8 | దివ్యాంగులు, మరియు బుద్ధి మాంద్యం కలిగిన వ్యక్తులతో పాటు<br>సమాజంలోని బలహీన వర్గాల ప్రయోజనాలను పరిరక్షించటం | లబ్దిదారుల గుర్తింపు, వారి ధ్రువీకరణ<br>మూడు చక్రాల బండ్లు వంటి సాధనాలు/ ప్రయోజనాలు అందించుట<br>గృహ నిర్మాణ పథకాలు | ఈ విధులకు (i) షెడ్యూలు కులాల అభివృద్ధి, (ii) వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమం, (iii) మహిళలు, చిన్నారులు, దివ్యాంగులు, వయో వృద్ధులు మరియు రాష్ట్ర ఇంజనీరింగ్ శాఖలు లాంటి రాష్ట్ర శాఖలు బాధ్యత వహిస్తున్నాయి. అన్ని మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలు, లబ్ధిదారుల గుర్తింపు/ధ్రువీకరణలో మాత్రమే |

[6] తిరుపతి, హిందూపురం, తణుకు, బొబ్బిలి, కావలి, అద్దంకి, చిలకలూరిపేట, పెద్దాపురం; మరియు మిగిలిన ఐదు నగర పాలక సంస్థలు తాడేపల్లి-మంగళగిరి, గుంటూరు, ఏలూరు మరియు విశాఖపట్నం సమాచారాన్ని అందించలేదు

| క్రమ సంఖ్య | విధులు | కార్యకలాపాలు | పంపిణీ చేసిన విధుల నిర్వహణ నిజ స్థితి |
|---|---|---|---|
| | | | పాలుపంచుకొంటున్నాయి |
| 9 | పట్టణ పేదరిక నిర్మూలన | లబ్దిదారుల గుర్తింపు, వారి ధ్రువీకరణ | అన్ని మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలు, లబ్దిదారుల గుర్తింపు/ధ్రువీకరణ మాత్రమే చేపట్టాయి. కార్యక్రమ అమలును జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలు (డీఆర్‌డీఏలు), పట్టణ ప్రాంతాలలో ఇతర జీవనోపాధి[7] కార్యక్రమాలు పేదరిక నిర్మూలనా మిషన్ (మెప్మా) చేపడుతున్నాయి. |
| | | జీవనోపాధి మరియు ఉపాధి | |
| | | వీధి వర్తకులు | |
| 10 | భూ వినియోగం మరియు భవనాల నిర్మాణ నియంత్రణ | ప్రణాళిక, భూ వినియోగం ప్రకారం, నిర్మాణాలు, అభివృద్ధి చేసేటట్లు చూచుట, అనధికార భవనాల నియంత్రణ | భూ వినియోగం, భవన నిర్మాణ కార్యక్రమాలను పట్టణ స్థానిక సంస్థలు నియంత్రిస్తున్నాయి. ఎత్తైన భవనాల విషయంలో పట్టణాభివృద్ధి సంస్థలు, రాష్ట్ర అగ్నిమాపక సేవలు వంటి వివిధ సంస్థలు పాల్గొంటున్నాయి. పట్టణ స్థానిక సంస్థల పాత్ర, భవన నిర్మాణ అనుమతుల మంజూరు, పునరుద్ధరణ మరియు భవనాల బైలాల అమలుకు పరిమితమై ఉంది. |
| | | భవనాల ప్రణాళికలు/ఆకాశహర్మ్యాలు ఆమోదించుట | |
| 11 | రహదారులు మరియు వంతెనలు | ప్రజల భద్రత లేదా సౌలభ్యం కొరకు వీటిని మెరుగుదల లేదా మరమత్తు చేయుటం ప్రజా రహదారుల మళ్లింపు లేదా మూసివేత. వాహన రద్దీ సరళికి అనుగుణంగా రహదారుల వెడల్పు లేదా విస్తరణ చేపట్టుట | రహదారులు, వంతెనలు, పై వంతెనల నిర్మాణంలో రహదారులు మరియు భవనముల శాఖ ప్రధాన పాత్ర పోషిస్తుండగా, అన్ని మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలు, వాటి పరిధిలోని అంతర్గత రహదారులు, వంతెనలు, కాలువలు మరియు కాలిబాటల నిర్మాణం మరియు నిర్వహణలో పాలుపంచుకుంటున్నాయి. |
| | | వంతెనలు, కాలువలు, పై వంతెనలు, కాలిబాటల నిర్మాణం మరియు నిర్వహణ | |
| 12 | ప్రజా ఆరోగ్యం, పారిశుధ్యం, సంరక్షణ మరియు ఘన వ్యర్థాల నిర్వహణ | వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు, ప్రజా మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు, షీ మరుగుదొడ్ల నిర్మాణం, పురపాలక సంస్థలను బహిరంగ మలవిసర్జన రహితంగా (ఓడీఎఫ్) మార్చుట, మురుగు, మురుగు నిర్వహణ, మలబురద మరియు సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి శుద్ధి | ఆసుపత్రులు మరియు ఔషదశాలల నిర్వహణలో వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన పాత్ర పోషిస్తుండగా, ప్రజా ఆరోగ్యం అనుబంధ బాధ్యతల విషయంలో అన్ని మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలు పరిమితమైన పాత్రను మాత్రమే పోషిస్తున్నాయి. రాష్ట్ర శాఖలు/అనుబంధ సంస్థలతో పాటు పట్టణ స్థానిక సంస్థలు వ్యాధి నిరోధకత పెంచుట/టీకా వేయుట, కార్యకాలాపాలు మురుగునీటి శుద్ధి చేపడుతున్నాయి. అంటువ్యాధుల ద్వారా ప్రభావితమైన ప్రాంతాలను శుభ్రపరచటం మరియు క్రిమి నిర్మూలన చేసే బాధ్యత కూడా పట్టణ స్థానిక సంస్థలకు ఉంది. |
| | | సాంక్రమిక, అంటువ్యాధుల నివారణ మరియు నియంత్రణ, ప్రజలకు టీకా వేయుట | |
| | | వాయు కాలుష్యంతో సహా అన్ని రకాల కాలుష్యాన్ని తగ్గించటానికి ప్రోత్సాహక చర్యలు | |
| | | అంటువ్యాధుల ద్వారా ప్రభావితమైన ప్రాంతాలను శుభ్రపరచటం మరియు క్రిమి నిర్మూలన చేయుటం | |
| | | ఘన వ్యర్థాల నిర్వహణ | ఘన వ్యర్థాల నిర్వహణ, పబ్లిక్ మార్కెట్ల |

7 సామర్థ్య నిర్మాణం, సాఫ్ట్ ఋణాలు, మరియు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ

| క్రమ సంఖ్య | విధులు | కార్యకలాపాలు | పంపిణీ చేసిన విధుల నిర్వహణ నిజ స్థితి |
|---|---|---|---|
| | | పబ్లిక్ మార్కెట్ల నియంత్రణ మరియు పర్యవేక్షణ | నియంత్రణ మరియు పర్యవేక్షణ అధికారం అన్ని మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలు కలిగి ఉన్నాయి. |
| 13 | పట్టణ అటవీకరణ, పర్యావరణ పరిరక్షణ మరియు పర్యావరణ అంశాల ప్రచారం | అటవీకరణ<br>పచ్చదనం పెంచడం<br>అవగాహనా కల్పన కార్యక్రమాలు<br>పర్యావరణ పరిరక్షణ మరియు పర్యావరణ అంశాల ప్రచారం<br>సరస్సులు మరియు నీటి వనరుల రక్షణ మరియు అభివృద్ధి మొదలైన సహజ వనరుల నిర్వహణ | ఉద్యాన అటవీ శాఖలు, ఆంధ్రప్రదేశ్ పట్టణ హరితీకరణ మరియు సుందరీకరణ సంస్థతో కలిసి అన్ని మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలు అటవీకరణ, పచ్చదనం, అవగాహన కల్పన కార్యక్రమాలు చేపడుతున్నాయి. కనుక, పర్యావరణ పరిరక్షణ మరియు పర్యావరణ అంశాల ప్రచారం అన్ని మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలు పాక్షికంగా నిర్వర్తిస్తున్నాయి. |
| 14 | సాంస్కృతిక, విద్య మరియు సుందరీకరణ అంశాల ప్రోత్సాహం | సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతం, శారీరక విద్య, ఆటలు, నాటక రంగాల ప్రోత్సాహం మరియు వాటి కోసం మౌలిక సదుపాయాల కల్పన<br>పురావస్తు నిర్మాణాలు/ప్రాంతాలు<br>బహిరంగ ప్రదేశాల సుందరీకరణ | విద్యా సంబంధమైన కార్యక్రమాల ప్రాథమిక బాధ్యత విద్యా శాఖకు కేటాయించడం జరిగింది. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయి. అన్ని మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలు రాష్ట్ర సాంస్కృతిక, పురావస్తు & మ్యూజియం శాఖలతో, పట్టణాభివృద్ధి సంస్థలతో కలిసి, బహిరంగ ప్రదేశాల సుందరీకరణ, ఉత్సవాలు మరియు పండుగల నిర్వహణ వంటి అనుబంధ కార్యక్రమాలను చేపడుతున్నాయి.. |
| 15 | జనన మరణాల నమోదుతో కూడిన కీలక గణాంకాలు | ఆసుపత్రులతో సమన్వయం<br>సమాచార నిర్వహణ మరియు నవీకరణ | మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలు మరియు వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ రెండూ, జనన మరణాల సమాచార నిధిని నిర్వహిస్తున్నాయి. పట్టణ స్థానిక సంస్థలు జనన మరణాలను నమోదు చేసుకొని ధ్రువపత్రాలను జారీ చేస్తున్నాయి. |
| 16 | మురికివాడల అభివృద్ధి మరియు ఆధునికీకరణ | నోటిఫై చేసిన మరియు గుర్తించిన మురికివాడల అభివృద్ధి<br>అభివృద్ధి చెందిన మురికివాడలను డీ-నోటిఫై చేయుట | అన్ని మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథక లబ్ధిదారుల గుర్తింపు మాత్రమే చేస్తున్నాయి. |
| | | **వికేంద్రీకరణ కాని విధులు** | |
| 17 | పట్టణ ప్రణాళికీకరణతో పాటు నగర ప్రణాళికీకరణ | బృహత్ ప్రణాళికల తయారీ<br>బృహత్ ప్రణాళికల నిబంధనల అమలు<br>మానవ నివాసం కొరకు కొత్త ప్రాంతాల ప్రణాళికతో కూడిన అభివృద్ధి | మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలు ఏవీ ఈ విధిని నిర్వర్తించడం లేదు. బృహత్ ప్రణాళికలను పట్టణాభివృద్ధి సంస్థలు/పట్టణ మరియు గ్రామీణ ప్రణాళిక శాఖ సంచాలకులు (డీటీసీపీలు) తయారు చేస్తున్నాయి. . |
| 18 | అగ్నిమాపక సేవలు | ఎత్తైన భవనాలకు సంబంధించి ఫైర్ ఎన్ఓసీ/ అంగీకార ధ్రువపత్రం జారీచేయుట | ఈ విధిని పట్టణ స్థానిక సంస్థలు కలిగి లేవు. ఈ విధిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల విభాగం కలిగి ఉంది. |

## 3.3 పురపాలక సంస్థల్లోకి గ్రామాల చేరిక

ఆంధ్రప్రదేశ్ పురపాలక సంస్థలు (పురపాలక సంస్థలు/నగరపంచాయతీల పరిధి లోకి/నుండి ప్రాంతముల చేరిక లేదా మినహాయింపు) నియమాలు, 2006, గ్రామాలను ప్రక్కనే ఉన్న పట్టణ స్థానిక సంస్థలలోకి చేర్చడానికి క్రింద తెలిపిన విధానాన్ని నిర్దేశించడం జరిగింది:-

- పురపాలక మండలి, ప్రతిపాదనపై ఒక అభిప్రాయానికి రాక ముందు, ఏదయినా చేరిక లేదా మినహాయించడం కోసం 'ప్రజా ప్రయోజనాలను ప్రాథమిక ఉద్దేశ్యంగా' తీసుకోవడమే కాక, అట్టి అభిప్రాయానికి తగు కారణాలను చూపాలి. ఆపై, పురపాలక కమీషనర్, ఆ ప్రతిపాదనపై మండలి తీర్మానాన్ని నిర్దిష్ట పరిశీలనలతో సంబంధిత జిల్లా కలెక్టర్ ద్వారా కమీషనర్ మరియు సంచాలకులు పురపాలక శాఖ (సీడీఎంఏ) కు పంపాలి.
- జిల్లా కలెక్టర్ సంబంధిత గ్రామ పంచాయతీ/గ్రామ పంచాయతీ అధికారితో సంప్రదించి ఆ ప్రతిపాదనను పరిశీలించాలి. సీడీఎంఏ ద్వారా తన సిఫారసులతో కూడిన అట్టి ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపాలి.
- సీడీఎంఏ ఆ ప్రతిపాదనను క్షుణ్ణంగా పరిశీలించి తన సిఫారసులతో పాటు ప్రభుత్వానికి పంపాలి. పరిశీలన తర్వాత, ప్రభుత్వం దానిని పరిగణనలోకి తీసుకోవటానికి సంతృప్తి చెందితే, ఆ ప్రతిపాదనను పరిశీలనార్థం మరియు ఉత్తర్వుల కొరకు పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (పీఆర్ & ఆర్డీ) శాఖకు పంపడం జరుగుతుంది.
- పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (పీఆర్ & ఆర్డీ) శాఖ అంగీకారం అందిన మీదట అభిప్రాయాలు/ఆక్షేపణలు/సూచనల సమర్పణకు అవకాశం కల్పిస్తూ సంఘం/ప్రత్యేక అధికారికి ప్రభుత్వం షోకాజ్ నోటీసు జారీ చేస్తుంది. పురపాలక సంస్థ నోటీస్ బోర్డులో కూడా దాని నకలును ఉంచడం జరుగుతుంది.
- సంఘం/స్థానిక ప్రజల అభిప్రాయాలను స్వీకరించిన తర్వాత, ప్రభుత్వం స్థానిక ప్రజల విజ్ఞాపనలను పరిశీలించాలి. ఇప్పుడు పురపాలక సంస్థ/నగర పంచాయతీ పరిధిలోకి ఆంధ్రప్రదేశ్ రాజపత్రంలో నోటిఫికేషను ద్వారా ఆ ప్రాంతాన్ని చేర్చటం లేదా మినహాయించటం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది.

అయితే, రెండు మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, దగ్గరలో ఉన్న గ్రామాలను చేర్చటంలో క్రింద పేర్కొన్న పొరపాట్లు జరిగినట్లు ఆడిట్ గుర్తించడమైనది:

(i) తణుకు పురపాలక సంఘం, పట్టణం నుండి 3 కి.మీ వ్యాసార్ధ పరిధిలో దగ్గరలోని ఏడు గ్రామాలను[8] పురపాలక సంఘంలో కలపాలని నిర్ణయించి (2009 సెప్టెంబర్)[9], జిల్లా కలెక్టరుకు ఆ తీర్మానాన్ని పంపడం జరిగింది. ఆ గ్రామాలలో కేవలం నాలుగు గ్రామ పంచాయతీలు[10] మాత్రమే తణుకు పురపాలక సంఘంలో చేరటానికి అంగీకారం తెలిపాయి.

పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (పీఆర్ & ఆర్డీ) శాఖ, నాలుగు గ్రామాల విలీనానికి నోటిఫికేషన్‌ను[11] జారీ చేసింది (2013 మార్చ్). ఎంఏ & యూడీ శాఖ కూడా ఈ గ్రామాలను తణుకు పురపాలక సంఘంలో చేర్చుటకు నోటిఫికేషన్‌ను[12] జారీ చేసింది (2013 మార్చ్). తదనంతరం, ఈ గ్రామాలు తణుకు పురపాలక సంఘంలో విలీనం కొరకు జారీ చేసిన రెండు జీఓలను తదుపరి ఆదేశాలు

8 వేంకటరాయపురం టౌన్‌షిప్, మండపాక, పైడిపర్రు, చివటం, కాసవరం, పాలంగి (సర్వే నం. 150, 151, 152 మరియు 153), వీరభద్రపురం

9 తీర్మానం సం.153 తేదీ 15/09/2009 ప్రకారం

10 పైడిపర్రు పంచాయతీ తీర్మానం సం.45, తేదీ 14/03/2013; వీరభద్రపురం తీర్మానం సం.33 తేదీ 14/03/2013, వేంకటరాయపురం టౌన్ షిప్ తీర్మానం సం.96 తేదీ 23/03/2013; పాలంగి (వి) ఆర్ఎస్ సం .150 to 153 తీర్మానం సం.140 తేదీ 23/03/2013

11 జీఓఎంఎస్ సం. 194 తేదీ 26/03/2013 ప్రకారం

12 జీఓఎంఎస్ సం. 123 తేదీ 26/03/2013 ప్రకారం

వచ్చే వరకు[13] గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు నిలుపుదల (2014 డిసెంబర్) చేయడమైనది. ఈ కేసు, 2021 అక్టోబర్ నాటికి గౌరవ హైకోర్టులో ఇంకా పెండింగ్‌లో ఉంది.

అయితే, పురపాలక సంఘం ఈ గ్రామాలను తన పరిధిలోకి కలుపుకోవడాన్ని కొనసాగించినట్లూ, పారిశుద్ధ్యం, పన్ను వసూలు, విద్యుదీకరణ మొదలగు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆడిట్ గుర్తించడమైనది. ఇంకా, గౌరవ హైకోర్టు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల నిలుపుదల అమలులో ఉన్నప్పటికీ, సార్వత్రిక ఎన్నికలు నిర్వహించటానికి, ఈ గ్రామాలను కలుపుకుని, వార్డుల పునర్విభజన, స్థానాల రిజర్వేషన్లను పురపాలక సంఘం పూర్తి చేసింది (2021 మార్చ్). గ్రామాల విలీనంలో కొన్ని న్యాయపరమైన చిక్కుల వలన ఎన్నికలు జరపలేదని పురపాలక సంఘం సమాధానమివ్వడమైనది.

(ii) మంగళగిరి పురపాలక సంస్థ, గ్రేడ్ II నుండి గ్రేడ్ I[14] హోదా పెంపు కొరకు ఐదు గ్రామాల విలీనానికి (ఆత్మకూరు, నవులూరు, ఎర్రబాలెం, బేతపూడి మరియు చినకాకాని) కలుపుకోడానికి తీర్మానం చేసింది (2019 సెప్టెంబర్)[15]. ఈ గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఉత్తర్వులు[16] జారీ చేసింది (2020 ఫిబ్రవరి).

తదనంతరం, మంగళగిరి పురపాలక కమీషనర్, ఇంకో ఆరు గ్రామాలను (పెదవడ్లపూడి, చినవడ్లపూడి, కాజ, నిడమర్రు, నూతక్కి మరియు రామచంద్రాపురం) పురపాలక పరిధిలోనికి తీసుకురావటానికి 2020 ఫిబ్రవరి 7న ప్రతిపాదనలు సమర్పించారు. చుట్టుపక్కల ఉన్న 11 గ్రామాలను[17] మంగళగిరి పురపాలక సంఘంలో విలీనం చేయడానికి ప్రభుత్వం రాజపత్ర నోటిఫికేషన్[18] జారీ చేసింది (2020 డిసెంబర్).

దీనికి సంబంధించి, విలీన ప్రతిపాదనలు, సంఘం తీర్మానాలు మొదలైన వాటి పరిశీలనలో, ఈ 11 గ్రామాల గ్రామ సభలు మరియు పంచాయతీ జనరల్ బాడీలు తమ గ్రామాలను మంగళగిరి పురపాలక సంస్థలో విలీనాన్ని వ్యతిరేకించినట్లు గమనించడమైనది. అయితే, పురపాలక సంఘం, విలీన గ్రామాల తీర్మానాలను పరిగణనలోకి తీసుకోలేదు. గ్రామాల తీర్మానాలను, పురపాలక సంఘం ప్రభుత్వానికి తెలియజేయలేదు.

అయితే, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఈ గ్రామాలను విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఆ విధంగా, పురపాలక సంఘాలలోనికి గ్రామాల విలీనం, విధానం ప్రకారం సక్రమంగా జరుగలేదు.

## 3.4 పురపాలక సంస్థల స్థాయిని పెంచుట

ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాలు (పురపాలక సంఘాలు మరియు నగర పంచాయతీల శ్రేణీకరణ) నియమాలు, 1994లోని నియమం 3 ప్రకారం, ఎప్పటికప్పుడు, ఆంధ్రప్రదేశ్ రాజపత్ర నోటిఫికేషను ద్వారా, నియమంలో నిర్దేశించిన వార్షిక ఆదాయాల ప్రాతిపదికన పురపాలక సంఘాలు మరియు నగర పంచాయతీల స్థాయిని ప్రకటించవచ్చు.

---

13 2013 లోని రిట్ పిటిషన్ నం. 12157 తేదీ 26/12/2014 ప్రకారం

14 నగర పంచాయతీ అంటే కోటి రూపాయల వార్షిక ఆదాయం లేదా కోటి కంటే తక్కువ ఉన్న నగర పంచాయతీ; మూడవ గ్రేడ్ మున్సిపాలిటీ అంటే కోటి రూపాయల కంటే ఎక్కువ మరియు రెండు కోట్లు కంటే తక్కువ వార్షిక ఆదాయం కలిగిన మున్సిపాలిటీ; రెండవ గ్రేడ్ మున్సిపాలిటీ అంటే రెండు కోట్ల రూపాయల కంటే ఎక్కువ మరియు నాలుగు కోట్ల కంటే తక్కువ వార్షికాదాయం ఉన్న మున్సిపాలిటీ; మొదటి గ్రేడ్ మున్సిపాలిటీ అంటే నాలుగు కోట్ల రూపాయల కంటే ఎక్కువ మరియు ఆరు కోట్ల కంటే తక్కువ వార్షిక ఆదాయం ఉన్న మున్సిపాలిటీ; స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ అంటే ఆరు కోట్ల రూపాయల కంటే ఎక్కువ మరియు ఎనిమిది కోట్ల కంటే తక్కువ వార్షిక ఆదాయం ఉన్న మున్సిపాలిటీ మరియు సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీ అంటే ఎనిమిది కోట్ల రూపాయల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉన్న మున్సిపాలిటీ

15 తీర్మానం సం. 222 తేదీ 11/09/2019 ప్రకారం

16 జీఓఎంఎస్ సం. 98 తేదీ 06/02/2020 ప్రకారం

17 ఆత్మకూరు, నవులూరు, బేతపూడి, ఎర్రబాలెం, చినకాకాని, నిడమర్రు, నూతక్కి, కాజ, చినవడ్లపూడి, రామచంద్రాపురం మరియు పెదవడ్లపూడి

18 2020 లో ఆర్డినెన్స్ సంఖ్య 17 ప్రకారం

అయితే, క్రింద సూచించినట్లు రాష్ట్రంలోని నాలుగు పట్టణ స్థానిక సంస్థలు, వాటి అర్హతల ఆధారంగా స్థాయిని పెంచలేదని ఆడిట్ గుర్తించడమైనది:

**పట్టిక 3.2: పట్టణ స్థానిక సంస్థల అర్హతలకు ప్రతిగా పెంచిన స్థాయి జాబితా**

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | మూడు సంవత్సరాల అనగా 2016-17, 2017-18 & 2018-19 వార్షిక ఆదాయం సరాసరి (₹ కోట్లలో) | అర్హత కలిగిన గ్రేడ్ | పొందిన గ్రేడ్ |
|---|---|---|---|---|
| 1 | తాడిపత్రి పురపాలక సంస్థ | 14.93 | సెలక్షన్ గ్రేడ్ | స్పెషల్ గ్రేడ్ |
| 2 | శ్రీకాళహస్తి పురపాలక సంస్థ | 8.58 | స్పెషల్ గ్రేడ్ | మొదటి గ్రేడ్ |
| 3 | పుంగనూరు పురపాలక సంస్థ | 5.64 | మొదటి గ్రేడ్ | రెండవ గ్రేడ్ |
| 4 | అద్దంకి | 3.83 | రెండవ గ్రేడ్ | నగర పంచాయతీ |

ఆ విధంగా, నియమాల ప్రకారం పురపాలక సంస్థల స్థాయి పెంచలేదు. శాఖ నుండి సమాధానం అందవలసి ఉంది.

## 3.5 పట్టణ స్థానిక సంస్థల కొరకు మరియు వాటిలో ఉన్న సంస్థాగత యంత్రాంగాలు

రాష్ట్ర ప్రభుత్వం 16 విధులను నగర పాలక సంస్థలకు మరియు 12 విధులను పురపాలక సంస్థలకు/నగర పంచాయతీలకు బదలాయించడం జరిగింది. సముచితమైన సంస్థలు ఏర్పాటు చేసి తగిన అధికారాన్ని అందించినపుడు మాత్రమే ఈ విధులను నిర్వర్తించటం ప్రభావవంతంగా ఉంటుంది. పట్టణ స్థానిక సంస్థలకు వికేంద్రీకరించిన 18 విధుల స్థితి వివరాలను ***అనుబంధం 3.1*** లో ఇవ్వడమైనది.

### 3.5.1 రాష్ట్ర ఎన్నికల సంఘం

74వ సీఏఏ లోని 243జెడ్ ఏ(1) అధికరణం ప్రకారం, ఓటరు జాబితాల తయారీ, పర్యవేక్షణ, దిశానిర్దేశం, నియంత్రణ చేయడానికి, పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన అన్ని ఎన్నికలను నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) అధికారం కలిగి ఉంది. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన మిగతా అన్ని విషయాలలో, రాష్ట్ర శాసనసభకు అధికారం ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో, స్థానిక ప్రభుత్వ నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్ అధికారాలు, రిజర్వుడు నియోజక వర్గాల వంతు మార్పిడి రాష్ట్ర ప్రభుత్వం వద్దనే ఉంచుకున్నట్లు, రెండవ పరిపాలనా సంస్కరణల సంఘం (ఎస్ఏఆర్‌సీ) గుర్తించడమైనది (2007 అక్టోబర్). చాలా కేసుల్లో, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో, రాష్ట్ర ప్రభుత్వాలు వార్డుల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేసే వరకు ఎస్ఈసీ వేచి ఉండవలసి ఉంటుంది. ఒకసారి ఎస్ఈసీలు వార్డుల పునర్విభజన, స్థానాల రిజర్వేషన్ ప్రక్రియ చేపట్టిన తర్వాత, వార్డుల పునర్విభజన స్థానిక నియోజకవర్గాల రిజర్వేషన్ ప్రక్రియ జాప్యం అనే అభ్యర్థనపై రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల నిర్వహణను ఆలస్యం చేయరాదని ఎస్ఏఆర్‌సీ సిఫార్సు[19] చేయడం జరిగింది. ఈ సిఫార్సును భారత ప్రభుత్వం ఆమోదించడం జరిగింది.

అయితే, వార్డుల పునర్విభజన, మండలికి సీట్ల రిజర్వేషన్, మేయర్/చైర్ పర్సన్, డిప్యూటీ మేయర్/వైస్ చైర్ పర్సన్ వంటి పదవులు మరియు వార్డు సభ్యుల రిజర్వేషన్‌కు సంబంధించిన అధికారాలు రాష్ట్ర ఎన్నికల సంఘానికి బదులుగా ఇంకా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయి.

[19] సిఫారసు – పేరా సంఖ్య 3.2.1.12

### 3.5.1.1 ఎన్నికల స్థితి మరియు మండళ్ళ ఏర్పాటు

ఏపీఎం (ఎన్నిక నిర్వహణ) నియమాలు[20] తో పాటు ఏపీఎంసీ చట్టం, ఏపీఎం చట్టాలలో నిర్దేశించినట్లు, ఎస్ఈసీ ఎన్నికలు నిర్వహించాలి. ప్రస్తుత మండలి కాల అవధి పూర్తి కాక ముందే, పట్టణ స్థానిక సంస్థల మండలికి ఎన్నికలు పూర్తి చేయాలి. ఇంకా, భారత రాజ్యాంగములోని 243యూ(3)(ఎ) అధికరణ, ఏపీఎంసీ మరియు ఏపీఎం చట్టాలలోని నిబంధనలు, పట్టణ స్థానిక సంస్థల కార్పొరేటర్/కౌన్సిలర్లకు వారి మొదటి సమావేశ తేదీ నుండి ఐదు సంవత్సరాల స్థిర కాల వ్యవధిని నిర్ణయించడమైనది. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నికల మరియు మండళ్ల ఏర్పాటు స్థితిని క్రింద ఇచ్చిన ***పట్టిక 3.3*** లో చూపడమైనది:

**పట్టిక 3.3: పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నికల మరియు మండళ్ల ఏర్పాటు స్థితి (2022 జులై నాటికి)**

| | |
|---|---|
| పట్టణ స్థానిక సంస్థల మొత్తం సంఖ్య | 123 |
| కొత్తగా ఏర్పాటైన పట్టణ స్థానిక సంస్థలు | 15 |
| ప్రస్తుత మండళ్ల పూర్తయిన అవధి | 2019 జులై |
| జాప్యం 20 నెలలు | 2019 ఆగష్టు నుండి 2021 మార్చ్ |
| ఎన్నికలు జరిగి మండళ్లు ఏర్పాటైనవి | 100 |
| ఎన్నికలు జరిగి మండళ్లు ఏర్పాటు కానివి | 1 |
| 2019-21లో ఎన్నికలు జరగాల్సి ఉండి కోర్టు కేసులు/పరిపాలనా కారణాల వలన జరపనివి | 22 (2005 నుండి ఒకటి, 2019 నుండి 16, 2020 నుండి ఐదు జరగాల్సి ఉంది) |

***మూలం**: సీడీఎంఏ సమకూర్చిన సమాచారం ప్రకారం*

2019 ఆగష్టు నుండి 2021 మార్చ్/నవంబర్ మధ్య కాలంలో పట్టణ స్థానిక సంస్థలలో మండళ్ళు ఏర్పడలేదని పై పట్టిక నుండి తెలుస్తోంది. ఈ పట్టణ స్థానిక సంస్థలకు 2019 జులైలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఆడిట్ గుర్తించడమైనది. ఎన్నికైన సంఘం లేకపోవడం, నిర్ణయాధికారం మరియు దాని అమలులో ఎన్నికైన ప్రతినిధుల భాగస్వామ్యం లేకపోవడం వలన భాగస్వామ్య ప్రజాస్వామ్య అంశం లోపించింది. ఇంకా, సంఘం లేని పట్టణ స్థానిక సంస్థ, పౌరులకు జవాబుదారీగా ఉండదు.

2021 మార్చ్/నవంబర్‌లో మండళ్లు ఏర్పాటు అయ్యే వరకు ప్రత్యేక అధికారులు సంఘం విధులు నిర్వర్తించారు.

### 3.5.1.2 ఖాళీగా ఉన్న వార్డులలో సభ్యుల ఎంపికకు తిరిగి ఎన్నికలు నిర్వహించకపోవటం

ఏపీఎం చట్టంలోని సెక్షన్ 21 ప్రకారం, పురపాలక సంస్థలో ఎన్నికైన సభ్యుని పదవిలో ఏర్పడిన ప్రతి సాధారణ ఖాళీని, అట్టి ఖాళీ అయిన తేదీ నుండి 15 రోజుల లోపు కమీషనర్, రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించాలి. అట్టి తేదీ నుండి నాలుగు నెలల లోపు ఆ ఖాళీని భర్తీ చేయాలి.

ఆడిట్‌కు సమకూర్చిన సమాచార పరిశీలనలో, వివిధ కారణాల రీత్యా 2014-19 మధ్యకాలంలో ఐదు పట్టణ స్థానిక సంస్థలలో 13[21] మంది వార్డు సభ్యులు అనర్హులు కాబడినట్లు గమనించడమైనది. అయితే, 2021 మార్చ్‌లో ఈ పట్టణ స్థానిక సంస్థలకు సాధారణ ఎన్నికలు జరిగే వరకు ఆ ఖాళీలను భర్తీ చేయటానికి తిరిగి ఎన్నిక జరుపలేదు. అందువల్ల, 2014 జూలై నుండి 2019 జూలై మధ్య కాలంలో ప్రజా ప్రాతినిధ్యం లేకుండా వార్డులు ఖాళీగా ఉన్నాయి.

[20] ఆంధ్రప్రదేశ్ పురపాలక సంస్థల(ఎన్నికల నిర్వహణ) నియమాలు, 1965

[21] యలమంచిలి పురపాలక సంఘం (30/12/2017న ఒక సభ్యుడు వరుసగా మూడు మండలి సమావేశాలకు హాజరు కాకపోవడంతో), మచిలీపట్నం నగరపాలక సంస్థ(30/06/2018న ఒక సభ్యుడు వరుసగా మూడుసార్లు మండలి సమావేశాలకు హాజరు కాకపోవడంతో), రాయచోటి పురపాలక సంఘం (పార్టీ విప్ అవిధేయత కారణంగా 04/07/2014న ఇద్దరు సభ్యులు), యర్రగుంట్ల పురపాలక సంఘం (పార్టీ విప్‌కు అవిధేయత కారణంగా 23/08/2014న ఎనిమిది మంది సభ్యులు) మరియు నగరి (పార్టీ విప్ అవిధేయత కారణంగా 31/07/2014న ఒక సభ్యుడు)

### 3.5.2 వార్డు కమిటీ

రాజ్యాంగంలోని 243ఎస్ అధికరణం, మూడు లక్షలు అంతకు పైబడి జనాభా గల అన్ని పురపాలక సంస్థలలో వార్డుల కమిటీల (డబ్ల్యూసి) ఏర్పాటుకు అవకాశం ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ల (ఏపీఎంసీ) చట్టం, 1994[22] లోని సెక్షన్ 10 మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక మండలి (వార్డు కమిటీల ఏర్పాటు) నియమాలు, 1995[23] లోని నియమం 3 ప్రకారం, అన్ని పట్టణ స్థానిక సంస్థలు వార్డుల కమిటీలను ఏర్పాటు చేయాలి. ఈ సంస్థల పదవీ కాలం సంఘం పదవీ కాలంతో పాటు ముగుస్తుంది. డబ్ల్యూసీల కూర్పులో నగరపాలక సంస్థ సభ్యుడు (డబ్ల్యూసీ అధ్యక్షుడు), పౌర సమాజం నుండి ప్రతినిధులు (10), ప్రాంతీయ సభ ప్రతినిధులు ఉంటారు. ఈ వార్డు కమిటీలు పురపాలక ప్రభుత్వం మరియు పౌరుల మధ్య వారధిగా, పౌరుగుపాలనా సంస్థలుగా పని చేస్తాయి. ఎన్నికైన ప్రతినిధులు మరియు పౌరుల మధ్య సామీప్యతను పెంచడమే కాక స్థానిక స్థాయి ప్రణాళికలో పౌరుల భాగస్వామ్యానికి అవకాశం కల్పిస్తాయి. పారిశుద్ధ్య పనులు, మురుగు కాల్వల నిర్వహణ, నీటి సరఫరా పంపిణీ, వీధి దీపాల నిర్వహణ మొదలగు విధులను[24] నిర్వహించవలసి ఉన్నది.

మచ్చుకు తనిఖీ చేసిన అన్ని పట్టణ స్థానిక సంస్థలలో వార్డు కమిటీల ఏర్పాటు చేయలేదని ఆడిట్ గమనించడమైనది. ఆ విధంగా, వార్డు కమిటీలను ఏర్పాటు చేయకపోవటం వలన, వార్డు కమిటీలకు సంబంధించిన నిబంధన అమలు కాకుండానే మిగిలిపోయింది. ఇది, స్థానిక పాలనలో వికేంద్రీకరణను దెబ్బతీసింది. స్థానిక పాలనలో సమాజ భాగస్వామ్యాన్ని ఏర్పరిచే లక్ష్యం నెరవేరలేదు.

వార్డు కమిటీలను ఏర్పాటు చేయలేదని శాఖ అంగీకరించడమైనది (2022 డిసెంబర్).

### 3.5.3 ప్రాంతీయ సభలు

ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 8బీ ప్రకారం, నగరపాలక సంస్థలోని ప్రతి వార్డును జనాభా ఆధారంగా ప్రతి ప్రాంతం రెండు వేలకు తక్కువ కాకుండా ఐదు వేల జనాభాకు మించకుండా ఉండేటట్లుగా ప్రాంతాలను విభజించాలి.

ఆ ప్రాంత అధికార పరిధిలోని ఓటర్లందరితో ప్రతి ప్రాంతానికి ప్రాంతీయ సభ ఉండాలి. నిర్దేశిత విధంగా ప్రతి ప్రాంతానికి పౌర సమాజం ప్రతినిధుల నుండి నగర పాలక సంస్థ నియమించే ఒక ప్రాంతీయ సభ ప్రతినిధి ఉండాలి. ప్రాంతీయ సభ నిర్వర్తించాల్సిన విధులను కూడా చట్టంలో పేర్కొనడం జరిగింది.

అయితే, మచ్చుకు తనిఖీ చేసిన అన్ని నగరపాలక సంస్థలలో ప్రాంతీయ సభలు ఏర్పాటు కానట్లు ఆడిట్ గుర్తించడమైనది. తత్ఫలితంగా, ప్రాంతీయ సభ ద్వారా స్థానిక పాలనలో పౌరుల భాగస్వామ్యం ఉండేటట్లు చూడలేకపోవడమైనది. స్థానిక పాలనలో సమాజ భాగస్వామ్యాన్ని ఏర్పరచే లక్ష్యం నెరవేరలేదు.

ప్రాంతీయ సభలను ఏర్పాటు చేయలేదని శాఖ అంగీకరించడమైనది (2022 డిసెంబర్).

### 3.5.4 వార్డు సచివాలయం

స్థానిక పరిపాలనలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు మరియు పౌరులను భాగస్వామ్యం చేయడం, పౌరులకు పాలనను చేరువ చేయటం స్థానిక స్వపరిపాలన ప్రధాన లక్ష్యంగా ఉంది.

22 జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 8ఏ

23 ఒకవేళ పురపాలక సంఘం వార్షిక ఆదాయం నాలుగు కోట్ల రూపాయలకు తక్కువగా ఉంటే, పుర పరిపాలన కమిషనర్ మరియు సంచాలకులు కూడా మూడు లక్షల కంటే తక్కువ జనాభా కలిగిన పురపాలక సంఘంలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయవచ్చు

24 ఈ విధులను నిర్వర్తించటానికి పట్టణ స్థానిక సంస్థలు వార్షిక బడ్జెట్‌లో 20 శాతం కేటాయించాలి

ప్రభుత్వం వార్డు సచివాలయాల[25] వ్యవస్థను ఆంధ్రప్రదేశ్‌లో తీసుకురావడం జరిగింది (2019 జులై)[26]. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, వార్డు సచివాలయాలకు పరిపాలనా విధుల బదలాయింపు రాష్ట్రం, జిల్లా, పట్టణ స్థానిక సంస్థల వలే వార్డును ఒక పరిపాలనా విభాగంగా చేస్తుంది. వార్డు సచియాలయాలు వార్డు కమిటీలతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తాయి. పట్టణ స్థానిక సంస్థల స్వయంప్రతిపత్తికి భంగం కలుగకుండా, పరిపాలనా సౌలభ్యం కోసం, వార్డు కార్యదర్శి రెండు లేదా అంతకంటే ఎక్కువ సమీప వార్డులకు కూడా సేవలను అందిస్తారు. ఒక్కొక్క వార్డు సచివాలయంలో 10 మంది వార్డు కార్యదర్శుల చొప్పున 37,860 వార్డు కార్యదర్శుల పోస్టులతో ప్రభుత్వం 3,786 వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసింది[27]. ప్రస్తుతం ఉన్న బిల్ కలెక్టర్, వర్క్ ఇన్‌స్పెక్టర్, ట్యాప్ ఇన్‌స్పెక్టర్, ఫిట్టర్ మరియు టీపీ ట్రేసర్ పోస్టులను విలీనం[28] చేసి (మొత్తం 2,434 పోస్టులు) వార్డ్ పరిపాలన/సౌకర్యాలు/టీపీ&ఆర్ కార్యదర్శులుగా పేర్లు మార్చడం జరిగింది. మిగిలిన పోస్టులను రాష్ట్ర సెలక్షన్ కమిటీ ప్రత్యక్ష నియామక ప్రక్రియతో భర్తీ చేయడమైనది.

పరిపాలనలోని అన్ని స్థాయిలలో అవినీతిని నిర్మూలించడానికి, అర్హత ఉన్న కుటుంబాలకు సకాలంలో పారదర్శకమైన సేవలను అందించడానికి ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో వార్డు వాలంటీర్ల వ్యవస్థను ఏర్పరచింది[29]. దీని ప్రకారం, ఒక వార్డులో పనితీరు ఆధారిత గౌరవ వేతనంపై వార్డు వాలంటీర్లను ఉంచాలని పట్టణ స్థానిక సంస్థలకు ఆదేశాలు[30] జారీ చేయడమైనది. పురపాలక కమీషనర్ మరియు ఇతరులతో కూడిన ఎంపిక కమిటీ ఇంటర్వ్యూల ద్వారా వాలంటీర్లను ఎంపిక చేయడం జరిగింది. 2019 సెప్టెంబర్ నాటికి, పట్టణ స్థానిక సంస్థలలో 70,888 వాలంటీర్ల పోస్టులు ఉన్నాయి.

తదనంతరం, వార్డు సచివాలయాల పనితీరును నిర్వహించడానికి గ్రామ వాలంటీర్లు మరియు గ్రామ కార్యదర్శులు మరియు వార్డు కార్యదర్శులు (డీజీవీడబ్ల్యూవీ & వీఎస్‌డబ్ల్యూఎస్) శాఖను ప్రభుత్వం ఏర్పాటుచేసింది[31].

2019-20 మరియు 2020-21 సంవత్సరాల్లో, ఈ వార్డు సచివాలయాల వేతనాలు/గౌరవ వేతనాల కోసం ప్రభుత్వం ₹ 303.94 కోట్లు మరియు ₹ 887.01 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ ఖర్చును రాష్ట్ర సంచిత నిధి నుండి చేయడం జరిగింది.

ఆ విధంగా, వార్డు స్థాయిలో కొత్త వ్యవస్థ ఏర్పాటు 74వ సీఏఏ మరియు పురపాలక చట్టాలకు అనుగుణంగా లేదు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం, ఎన్నుకోబడిన ప్రతినిధులతో కూడిన వార్డు కమిటీ, వార్డు స్థాయిలో ఏర్పాటు చేయబడిన రాజ్యాంగ వ్యవస్థ. వార్డు సచివాలయాలను ప్రవేశపెట్టడంతో, వార్డు కమిటీ వ్యవస్థ అసంబద్ధమవడమే కాక వాటి ప్రయోజనం దెబ్బతింది. ప్రభుత్వం ఈ వార్డు సచివాలయాలను వార్డు కమిటీలు మరియు ప్రాంతీయ సభలకు జవాబుదారీగా చేయడం ద్వారా రాజ్యాంగపరమైన వ్యవస్థతో ఏకీకృతం చేయాల్సింది.

ఆ విధంగా, వార్డు స్థాయిలో వార్డు సచివాలయాలను ఏర్పాటు చేయడం వల్ల రాజ్యాంగంలో నిర్దేశించినట్లు పౌరులకు, పాలనకు మధ్య వారధిగా ఉండాలనే వార్డు కమిటీ ఉద్దేశ్యం, రాజ్యాంగ నిబంధనలను నీరుగార్చడం జరిగింది.

25 లైన్ విభాగములకు 10 మంది కార్యాచరణ సహాయకులను అందించే రాష్ట్ర ప్రభుత్వ వేదికను 'వార్డు కార్యదర్శి' అంటారు. వీరు పౌరులకు సేవలు అందించటానికి, పరిపాలనా సోపాన క్రమంలో, సంబంధిత పట్టణ స్థానిక సంస్థలలో పురపాలక కమీషనర్ పరిపాలనా నియంత్రణలో ఉంచబడతారు

26 ఎంఏ & యూడీ (యూబీఎస్) విభాగం జీఓఎంఎస్ సంఖ్య 217 తేదీ 20/07/2019 & జీఓఆర్ టీ సంఖ్య 650 తేదీ 3/10/2019 ప్రకారం

27 ఎంఏయూడీ(యూబీఎస్) విభాగం జీఓఆర్ టీ సంఖ్య 650 తేదీ 3/10/2019

28 ఎంఏయూడీ(యూబీఎస్) విభాగం జీఓఆర్ టీ సంఖ్య 286 తేదీ 7/11/2019

29 ఎంఏయూడీ(యూబీఎస్) విభాగం జీఓఎంఎస్ సంఖ్య 201 తేదీ 23/06/2019 & డీజీవీడబ్ల్యూవీ & వీఎస్‌డబ్ల్యూఎస్ విభాగం జీఓఆర్ టీ సంఖ్య 8 తేదీ 1/4/2021

30 ఎంఏయూడీ(యూబీఎస్) విభాగం జీఓఎంఎస్ సంఖ్య 254 తేదీ 09/09/2019

31 సాధారణ పరిపాలన (క్యాబినెట్ II) విభాగం జీఓఎంఎస్ సంఖ్య 156 తేదీ 21/12/2019

వార్డు సచివాలయం వార్డు స్థాయిలో సేవలు అందించటానికి ఏర్పాటు చేసిన ఒక పరిపాలనా కార్యనిర్వహణ వ్యవస్థ అనీ, వార్డు కార్యదర్శులు పురపాలక కమీషనర్ ద్వారా ఎన్నికైన మండలికి బాధ్యత వహిస్తారని శాఖ తెలపడమైనది (2022 డిసెంబర్). వార్డు కమిటీలు/ప్రాంతీయ సభల లాంటి వ్యవస్థలలో నిర్దేశించినట్లు ఎన్నికైన ప్రతినిధులు లేదా పౌర సమాజ సభ్యుల భాగస్వామ్యం లేదు గనుక శాఖ సమాధానం ఆమోదయోగ్యం కాదు.

### 3.5.5 వార్షిక పరిపాలనా నివేదిక

ఏపీఎం చట్టం, సెక్షన్ 34 ప్రకారం, మండలి ప్రభుత్వానికి వార్షిక పరిపాలనా నివేదికను సమర్పించాలి. జిల్లా పరిషత్‌కు[32] దాని ప్రణాళిక పథకాలకు సంబంధించిన సమాచారాన్ని అందజేయాలి. ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 180 ప్రకారం, కమీషనర్ ప్రతి ఏప్రిల్ మొదటి రోజు తర్వాత, గత ఆర్థిక సంవత్సరం[33]లో పురపాలక పాలనకు సంబంధించిన వివరణాత్మక నివేదికను సిద్ధం చేయాలి. దానిని స్టాండింగ్ కమిటీకి సమర్పించాలి. స్టాండింగ్ కమిటీ పరిశీలించిన తర్వాత నివేదిక మరియు పట్టికను ఆమోదం కోసం నగరపాలక సంస్థ ముందు కూడా ఉంచాలి. కమిటీ చేసిన సమీక్ష ప్రతితో పాటు, కమీషనర్, సెక్షన్ 180 క్రింద తాను తయారు చేసిన నివేదిక మరియు వివరణ ప్రతిని, రాష్ట్ర శాసనసభ ముందు ఉంచడం కోసం, శాఖకు పంపాలి.

అయితే, మచ్చుకు తనిఖీ చేసిన అన్ని పట్టణ స్థానిక సంస్థలలో, 2016–21 మధ్య కాలంలో, ప్రభుత్వానికి/శాసనసభ ముందు ఉంచడానికి తదుపరి సమర్పణకు వార్షిక పరిపాలనా నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు పంపలేదని ఆడిట్ గమనించడమైనది.

### 3.5.6 మేయర్/సభాపతిచే విధుల పర్యవేక్షణ

ఏపీఎం చట్టం, 1965లోని సెక్షన్ 47 మరియు ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 112, సభాపతి అధికారాలు మరియు విధులను[34] పేర్కొన్నాయి. చట్టంలో ఏవైనా ఇతర నిబంధనలు ఉన్నప్పటికీ, సభాపతి చట్టనిబంధనల ప్రకారం మున్సిపాలిటీ విధులను నిర్వహించాలి.

2016–19 మధ్య కాలంలో క్షేత్ర స్థాయిలో కేటాయించిన విధులు సమర్థవంతంగా అమలు అయ్యేటట్లు చూడడానికి, మేయర్/సభాపతి నిర్వహించిన తనిఖీల ఆధారాలు, రికార్డులలో లేనట్లు, ఎంపిక చేసిన పట్టణ స్థానిక సంస్థల మినిట్ బుక్స్ ద్వారా ఆడిట్ గమనించడమైనది.

---

32 (ఎ) ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ తర్వాత, అంతకుముందు సంవత్సరం మున్సిపాలిటీ పరిపాలనపై జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన తేదీ కంటే తరువాత కాకుండా నిర్ణీత రూపంలో మరియు వివరాలతో కూడిన నివేదిక ప్రభుత్వం నిర్దేశించవచ్చు

(బి) కమీషనర్ నివేదికను సిద్ధం చేసి మండలికి సమర్పించాలి. మండలి నివేదికను పరిగణనలోకి తీసుకుంటుంది మరియు తీర్మానం ఏదైనా ఉంటే దానితో ప్రభుత్వానికి పంపుతుంది

(సి) నివేదిక మరియు దానిపై తీర్మానాలు, ఏవైనా ఉంటే, ప్రభుత్వ ఆమోదానికి లోబడి మండలిలోని పద్ధతి ప్రకారం ప్రచురించబడతాయి

(డి) జిల్లా పరిషత్‌కు కావాల్సినట్లుగా, పురపాలక సంస్థ ప్రణాళిక పథకాలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత జిల్లా పరిషత్‌కు కౌన్సిల్ ఎప్పటికప్పుడు అందజేయాలి

33 పేర్కొన్న సంవత్సరంలో పురపాలక నిధి (ఆదాయం మరియు ఖర్చుల మొత్తాలు, ఆస్తులు మరియు అప్పులు, రాబడులు మరియు చెల్లింపులు) మరియు పేర్కొన్న సంవత్సరం ముగిసే సమయానికి నిధిలో జమ చేయబడిన నిల్వని చూపించే పట్టికతో పాటు

34 సరైన పారిశుధ్యం, నీటి సరఫరా, వీధి దీపాలు నిర్వహణ , శాస్త్రీయ ప్రక్రియ మరియు ఘన మరియు ద్రవ వ్యర్థాలను పారవేయడం; పురపాలక సంఘంలో 100 శాతం గృహాలు మరియు వాణిజ్య సంస్థలు వ్యర్థాలను వేరుచేసి పురపాలక సంఘం నియమించిన వ్యక్తి/సంస్థకు అందజేయటాన్ని నిర్ధారించటం; పురపాలక సంఘంలో ప్రభుత్వ/పురపాలక భూముల్లోని ఆక్రమణల 100 శాతం తొలగింపును నిర్ధారించుట; పురపాలక సంఘంలో అనధికార నిర్మాణాలు జరగకుండా చూసుకోవటం; పురపాలక సంఘంలో పార్కులు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి మరియు నిర్వహణ; పురపాలక సంఘంలో వర్షపు నీటి నిల్వ వ్యవస్థ నిర్మాణాన్ని నిర్ధారించుట; పురపాలక సంఘంలో సరైన మొక్కల పెంపకం, నిర్వహణ, గ్రీన్ కవరేజ్ నిర్వహణ నిర్ధారించుట

ఇంకా,

- మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో సంఘం తీర్మానాల అమలును పర్యవేక్షించటానికి ఎటువంటి యంత్రాంగమూ లేదని గమనించడమైనది. మరియు
- రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్ర ప్రభుత్వాల మాదిరిగా సంబంధిత చట్టాలలో సభాపతి/మేయర్ మరియు వార్డు సభ్యుల (కౌన్సిలర్ లేదా కార్పొరేటర్) విధులు మరియు బాధ్యతలను నిర్వచించలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పురపాలక చట్టం 2019లో సభాపతి (సెక్షన్ 23) మరియు వార్డు సభ్యుల (సెక్షన్ 56) నిర్దిష్ట విధులు మరియు బాధ్యతలను నిర్వచించింది.

### 3.5.7 జిల్లా ప్రణాళికా కమిటీ

జిల్లాలోని పురపాలక సంస్థలు, పంచాయతీలు తయారు చేసిన ప్రణాళికల ఏకీకరణకు జిల్లా ప్రణాళికా కమిటీ (డీపీసీ)ల ఏర్పాటుకు రాజ్యాంగంలోని 243 జెడ్‌డీ అధికరణం అవకాశమిస్తోంది. ఆ మేరకు, రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా కమిటీల చట్టం, 2005ను రూపొందించింది. ఇది 2003 డిసెంబర్ 30వ తేదీ (చట్టంలో పేర్కొన్నట్లుగా) నుండి అమలులోకి వచ్చింది. చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం, ఈ చట్టం యొక్క ఉద్దేశ్యాల అమలు కోసం ప్రభుత్వం నియమాలను రూపొందించవచ్చు. అయితే, చట్టం అమలుకు ఏ విధమైన నియమాలు రూపొందించలేదని ఆడిట్ గమనించడమైనది.

ఇంకా, పై చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం, ప్రతి పురపాలక సంస్థ, నగర పాలక సంస్థ మరియు నగర పంచాయతీ, ఆర్థిక సంవత్సరంలో అవి విధించిన పన్ను, వాటికి వచ్చిన పన్నేతర రాబడి, ప్రభుత్వం, ఇతర శాఖలు లేదా ఏజెన్సీల నుండి వచ్చే నిధులను పరిగణనలోకి తీసుకుని ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలి. అట్టి ప్రణాళికలో ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే మానవ అభివృద్ధి లేదా విపత్తు ఉపశమన కార్యక్రమాలను కూడా చేర్చాలి.

జిల్లాల్లో డీపీసీలు ఏర్పాటు చేయలేదని, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయలేదని ఆడిట్ గమనించడమైనది. డీపీసీలు ఏర్పాటు చేయలేదని శాఖ అంగీకరించడమైనది (2022 డిసెంబర్).

### 3.5.8 మహానగర ప్రణాళికా కమిటీ

అధికరణం 243 జెడ్‌ఈ, ప్రతి మహానగర ప్రాంతంలో[35] మహానగర ప్రణాళికా కమిటీ (ఎమ్‌పీసీ) మెట్రోపాలిటన్ ప్రాంతం మొత్తానికి ఒక ముసాయిదా అభివృద్ధి ప్రణాళికను తయారు చేయాలని నిర్దేశిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రణాళిక కమిటీ చట్టం, 2007ను రూపొందించింది. ఇది 2007 అక్టోబర్ 22వ తేదీ నుండి అమలులోకి వచ్చింది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో కేవలం విశాఖపట్నం మహా నగరపాలక సంస్థ (జీవీఎమ్‌సీ) ఒక మిలియన్ జనాభాతో ఎమ్‌పీసీ ఏర్పాటుకు గల ప్రమాణాలను అందుకుంది. అయితే, జీవీఎమ్‌సీ, నిబంధనల మేరకు ముసాయిదా అభివృద్ధి ప్రణాళికను తయారు చేయటానికి ఎంపీసీని ఏర్పాటు చేయలేదు.

పట్టణ ప్రణాళికలకు సంబంధించిన బృహత్ ప్రణాళికలను, పట్టణాభివృద్ధి సంస్థ సిద్ధం చేస్తున్నదని, వాటికీ ఎంపీసీకీ సంబంధం లేదని శాఖ సమాధానమివ్వడమైనది (2022 అక్టోబర్). ఎంపీసీలు ఏర్పాటు చేయలేదని శాఖ అంగీకరించడమైనది (2022 డిసెంబర్).

[35] ఒక మిలియన్ జనాభా కలిగిన ప్రాంతం మహానగర ప్రాంతంగా నిర్వచించబడింది.

### 3.5.9 రాష్ట్ర ఆర్థిక సంఘం

భారత రాజ్యాంగం 243ఐ అధికరణం ప్రకారం, సీఏఏ అమలు ప్రారంభమైన ఒక సంవత్సరంలోపు మరియు ఆ తరువాత గడువు ముగిసిన ప్రతీ ఐదు సంవత్సరాలకు, రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఒక ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయాలి. స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితులను సమీక్షించడం మరియు గవర్నర్‌కు నిధుల కేటాయింపులకు సంబంధించి సిఫారసులు చేయడం రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్‌సీ) విధి. రాష్ట్ర ప్రభుత్వం, ఏపీఎమ్‌సీ, ఏపీఎం చట్టాలలో ఎస్ఎఫ్‌సీ ఏర్పాటుకు నిబంధనలను పొందుపరచింది. ఆ విధంగా ***పట్టిక 3.4*** లో వివరించినట్లు మూడు ఎస్ఎఫ్‌సీలను ఏర్పాటు చేయడం జరిగింది.

**పట్టిక 3.4: రాష్ట్ర ఆర్థిక సంఘాల ఏర్పాటుకు సంబంధించిన స్థితి**

| ఎస్ఎఫ్ సి | ఏర్పాటు కావలసిన తేదీ | వాస్తవికంగా ఏర్పడిన తేదీ | అలస్యం | నివేదిక అందజేయవలసిన తేది | సంబంధిత కాలం |
|---|---|---|---|---|---|
| ఒకటవ | 31/03/1994 నాటికి | 20/06/1994 | 3 నెలలు | అందుబాటులో లేదు | 1997-98 నుండి 1999-2000 |
| రెండవ | 1999-2000 | 08/12/1998 | – | అందుబాటులో లేదు | 2001-01 నుండి 2004-05 |
| మూడవ | 2004-05 | 29/12/2004 | – | అందుబాటులో లేదు | 2005-06 నుండి 2009-10 |

***మూలం:*** *సీడీఎంఏ కార్యాలయం అందించిన సమాచారం ప్రకారం*

2010-11 నుండి 2015-16 మధ్య కాలానికి సంబంధించి 2018 మే లో ఏర్పాటైన నాల్గవ ఎస్ఎఫ్‌సీ, వాస్తవంగా 2009-10 లో ఏర్పాటు కావలసి ఉండగా, ఎనిమిదేళ్ళు అలస్యంగా ఏర్పాటై, 2021 సెప్టెంబర్ వరకు గవర్నర్‌కు నివేదిక అందజేయలేదు. ఎస్ఎఫ్‌సీ సిఫారసులు/నివేదికలు సమర్పించిన తేదీలు ప్రభుత్వం/శాఖ వద్ద అందుబాటులో లేవు. ఎస్ఎఫ్‌సీల ఏర్పాటులో జాప్యం, ఈ ప్రక్రియ పట్ల గల అలసత్వాన్ని సూచిస్తుంది. దీనిని, ***పేరా 5.1.1.2*** లో వివరించడం జరిగింది.

నాల్గవ ఎస్ఎఫ్‌సీ ఏర్పాటులో జాప్యం జరిగినట్లు శాఖ అంగీకరించడమైనది (2022 డిసెంబర్).

### 3.5.10 ఆస్తి పన్ను బోర్డు

స్వతంత్ర మరియు పారదర్శక ఆస్తి పన్నుల మదింపు కొరకు, రాష్ట్రంలోని ప్రతి పురపాలక సంఘం మరియు నగరపాలక సంస్థకు సహకరించటానికి, ఆస్తి పన్ను బోర్డుల ఏర్పాటును, 13వ ఆర్థిక సంఘం తప్పనిసరి చేసింది. ఏపీఎం చట్టంలోని సెక్షన్ 85ఎ మరియు ఏపీఎం సీ చట్టంలోని సెక్షన్ 197ఎ కూడా హైకోర్టు న్యాయమూర్తి పదవిని అలంకరించిన ఒక చైర్ పర్సన్, ఆస్తి పన్ను మదింపు చేయడానికి ఆస్తులను విలువ కట్టే రంగాలలో ప్రావీణ్యం, అనుభవం ఉన్న సభ్యులతో పీటీబీ ఏర్పాటుకు నిబంధనలను పొందుపరిచాయి. శాశ్వత చైర్మన్ ను నియమించే వరకు, ఆ విధులను[36] నిర్వర్తించడానికి, పురపాలక శాఖ కమీషనర్ మరియు సంచాలకులను చైర్మన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను బోర్డు (పీటీబీ) ను ఏర్పాటు చేసింది (2011 మార్చ్).

ఆడిట్ పరిశీలన ఏమనగా –

➢ ఇది రెండు రాష్ట్రాలలోని ఏమ్ఏ & యూడీ శాఖలకు సేవలందించిడానికి గల ప్రభుత్వ యంత్రాంగం గనుక రాష్ట్ర విభజనాంతరం, లోగడ గల పీటీబీ విభజన కోసం ఏర్పాటయిన నిపుణల కమిటీ భారత ప్రభుత్వానికి తెలియజేసి,

[36] ఆస్తి పన్ను యొక్క దత్తాంశాల తయారీ ఏర్పాట్లు చేయుట; రిజిస్టర్లు, రికార్డుల సరైన నిర్వహణ కోసం ఏర్పాట్లు చేయడానికి; పురపాలక సంఘ పరిధిలోని అన్ని భవనాలు మరియు భూములపై ఆస్తి పన్నును అంచనావేయడానికి ఏర్పాట్లు చేయటం; ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒకసారి అసెస్‌మెంట్ పుస్తకాలను కమీషనర్ పూర్తిగా సవరిస్తున్నారా లేదా అనే పర్యవేక్షణ కోసం

షెడ్యూలు IX (62వ ఐటం) నుండి పీటీబీ ని తీసివేయుటకు ప్రయత్నించమని సిఫారసు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఆస్తి పన్ను బోర్డు (ఏపిపీటీబీ) విభజనపై భారత ప్రభుత్వానికి తెలియజేసి షెడ్యూలు IX నుండి ఆ ఐటమ్‌ను తొలిగించాలని కోరే ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించడమైనది (2018 జనవరి). ఆస్తి పన్ను సరైన విధంగా మదింపు చేయడానికి సహాయం మరియు సాంకేతిక మార్గదర్శనం చేయడానికి ఏపీపీటీబీని తిరిగి ఏర్పాటు చేయలేదని ఆడిట్ గమనించడమైనది.

- ఉమ్మడి రాష్ట్ర విభజనానంతరం, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణా రాష్ట్ర పన్నుల బోర్డును ఏర్పాటు చేసుకుంది (2015 అక్టోబర్). అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీటీబీ ఏర్పాటు చేయడానికి 2021 సెప్టెంబర్ వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు.
- సంబంధిత పురపాలక చట్టాలను[37] సవరణ చేస్తూ పన్నుల విధింపు అమలులో ఉన్న వార్షిక అద్దె విలువ (ఏఆర్‌వీ) పద్ధతిలో కాకుండా క్యాపిటల్ విలువ (సీవీ)[38] పద్ధతికి 2021 ఏప్రిల్ నుండి మార్చారని, ప్రభుత్వం, ఆస్తి పన్ను విధింపు మరియు మదింపు నియామలను జారీ చేయడం జరిగింది (2020 నవంబర్)[39].

దీనిని బట్టి రాష్ట్రంలో ఉన్న పట్టణ స్థానిక సంస్థలకు ఆస్తి పన్ను మదింపు మరియు సవరణకు సాంకేతిక మార్గదర్శక లోపం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ విధంగా 13వ సీఎఫ్‌సీ అవార్డు ప్రకారం పనితీరు గ్రాంటును పొందటానికి షరతులను నెరవేర్చడానికి సంబంధిత చట్టాలలో నిబంధనలను పొందుపర్చడమైనది.

పీటీబీని శాఖా ఉద్యోగులతో ఏర్పాటు చేయడం జరిగిందని మరియు అది పనిచేస్తుందని శాఖ తెలపడమైనది (2022 డిసెంబర్). అయితే, చట్ట నిబంధనల ప్రకారం పీటీబీని ఏర్పాటు చేయలేదు. ప్రస్తుత పీటీబీ ఏర్పాటు 13వ సీఎఫ్‌సీ అవార్డు ప్రకారం పనితీరు గ్రాంటును పొందుటకు షరతులను నెరవేర్చడానికి చేపట్టిన మెరుగులు అద్దిన చర్యగా ఉంది. సీడీఎంఏ, ఆడిట్ అభ్యంతరాన్ని అంగీకరిస్తూ, ఈ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలపడమైనది.

## 3.6 పట్టణ స్థానిక సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వ అధికారాలు

భారత రాజ్యాంగ అధికరణం 243క్యూ ప్రకారం, పురపాలక సంస్థల ఏర్పాటు, వాటి కొనసాగింపు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థల అధికారాలపై ఆధిపత్యం కలిగి ఉందని ఆడిట్ గమనించడమైనది. కొన్ని నిబంధనలను (అధికరణలు) క్రింది ***పట్టిక 3.5***లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.5: పట్టణ స్థానిక సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వ అధికారాలు**

| క్రమ సంఖ్య | విషయం | పురపాలక చట్టంలో నిబంధనలు |
|---|---|---|
| 1 | నియమాలు రూపొందించే అధికారం | 74వ సీఏఏ తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం, రాజపత్రంలో నోటిఫికేషను ద్వారా, శాసనసభ ఆమోదం తర్వాత, చట్టాల అన్ని లేదా ఏదైనా ఉద్దేశాలను నెరవేర్చడానికి నియమాలను రూపొందిచవచ్చు (ఏపీఎంసీ చట్టం, 1955 లోని సెక్షన్ 585, ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టం, 1965 లోని సెక్షన్ 326). ఉదా: ఆస్తి పన్ను. |
| 2 | పట్టణ స్థానిక సంస్థలు చేసిన తీర్మానం లేదా తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేసే లేదా నిలిపి ఉంచే అధికారం | పట్టణ స్థానిక సంస్థలు చేసిన తీర్మానం లేదా నిర్ణయం చట్టబద్ధంగా ఆమోదించబడ లేదనీ, లేదా పురపాలికల చట్టాలు, ఇతర ఏదైనా చట్టాల క్రింద నగరపాలక సంస్థకు దఖలుపడిన అధికారాలను అతిక్రమించి ఉన్నదని లేదా మానవ ప్రాణానికి హాని చేసే, పురపాలక సంస్థకు, ప్రజా భద్రతకు, ఆరోగ్యానికి లేదా సమాజ ఐక్యతకు నష్టం కలిగించేటట్లు ఉన్నా లేదా ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను అతిక్రమించినట్లు రాష్ట్ర |

37 2020 లో చట్టం 44 ద్వారా

38 ఆంధ్రప్రదేశ్ రివిజన్ ఆఫ్ మార్కెట్ వాల్యూ గైడ్ లైన్ రూల్స్, 1998 ప్రకారం, రిజిస్ట్రేషన్ ప్రయోజనం కోసం స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించిన భూ, భవనాల మూలధన విలువ, ఆస్తి పన్ను స్థిరీకరణకు మార్గదర్శక విలువగా పరిగణించబడుతుంది

39 జీఓఎంఎస్ సంఖ్య 198, తేదీ 24/11/2020 ద్వారా

| క్రమ సంఖ్య | విషయం | పురపాలక చట్టంలో నిబంధనలు |
|---|---|---|
| | | ప్రభుత్వం భావించినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వం వాటిని రద్దు చేయవచ్చు లేదా నిలిపి ఉంచవచ్చు (ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం, 1965 లోని సెక్షన్ 59, ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 679ఎ). |
| 3 | పట్టణ స్థానిక సంస్థలను రద్దు చేసే అధికారం | రాష్ట్ర ప్రభుత్వం, ఒకవేళ పట్టణ స్థానిక సంస్థలు వాటికి నిర్దేశించిన కర్తవ్య నిర్వహణలో వైఫల్యం చెందినా లేక పనులు చేయుటలో విఫలమైనా వాటికి తగు అవకాశం ఇచ్చి నోటిఫికేషన్ ద్వారా రద్దు చేయవచ్చు. పట్టణ స్థానిక సంస్థల రద్దుకు గల కారణాలను తెలుపుతూ ఇరు శాసన సభలకు తెలియజేయాలి (ఏపీ పురపాలక చట్టం, 1965 లోని సెక్షన్ 62 మరియు కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 679 డీ) |
| 4 | ఉప నిబంధనలకు ప్రభుత్వ ఆమోదం | పట్టణ స్థానిక సంస్థలకు ఉప నిబంధనలను రూపొందించుకొను అధికారాన్ని చట్టాలు ఇచ్చాయి. అయితే, ఆ ఉప నిబంధనలను (ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 598 మరియు ఏపీ పురపాలక చట్టం, 1965 లోని సెక్షన్ 330 & 330ఎ) రాష్ట్ర ప్రభుత్వం ధ్రువపరచాలి. |
| 5 | మిగులు ధనాన్ని జమ చేయుట మరియు పెట్టుబడి పెట్టుటకు అనుమతి | రాష్ట్ర ప్రభుత్వ ముందస్తు ఆమోదం పొందిన తరువాత మాత్రమే పట్టణ స్థానిక సంస్థలు మిగులు మొత్తాన్ని పెట్టుబడి పెట్టుట లేదా జమ చేయుటకు అధికారం ఉంది (ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 178). |
| 6 | అప్పు పొందుటకు అనుమతి | రాష్ట్ర ప్రభుత్వ ముందస్తు ఆమోదం పొందిన తరువాత మాత్రమే పట్టణ స్థానిక సంస్థలు అప్పు పొందవచ్చు (ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 149) |
| 7 | ఆస్తిని లీజుకు ఇవ్వడం మరియు అమ్మకం | పరిమితులకు లోబడి ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతులు పొందిన తరువాత మాత్రమే పట్టణ స్థానిక సంస్థలు తమ స్థిర మరియు చర ఆస్తిని లీజుకు ఇవ్వడానికి లేదా అమ్మడానికి అవకాశం ఉంది (జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 148 మరియు ఏపీఎం చట్టం, 1965 లోని సెక్షన్ 42). |

74వ సీఏఏలో పొందుపరచిన నిబంధనలకు విరుద్ధంగా, పట్టణ స్థానిక సంస్థల రికార్డులను కోరే మరియు తమ బాధ్యతల నిర్వహణలో విఫలమైతే ఏ పురపాలక సంస్థపైనైనా చర్య తీసుకునే అధికారాలు రాష్ట్ర ప్రభుత్వం తన వద్దే ఉంచుకోవడమైనది. మండలి చేసిన తీర్మానాలను రద్దుచేసే అధికారం కూడా ప్రభుత్వానికి ఉంది. అలాగే మండలిని రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. అప్పు తెచ్చుకునే అధికారం, ఉప నిబంధనలకు అనుమతి, ఆస్తులను లీజుకు ఇవ్వడానికి, అమ్మడానికి చేపట్టవలసిన పనులకు అనుమతి కూడా ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయి.

## 3.7 ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ నగరాల ఏర్పాటు మరియు నిర్వహణ

మౌలిక వసతుల ఏర్పాటు, పౌరులకు తగిన నాణ్యమైన జీవన ప్రమాణాలు, పరిశుభ్రత, సుస్థిర పర్యావరణ కల్పన మరియు స్మార్ట్ పరిష్కారాలను అనువర్తించే నగరాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం '100 స్మార్ట్ సిటీస్ మిషన్'ను 2015 జూన్ 25న ప్రారంభించడమైనది. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు నగరాలను స్మార్ట్ నగరాలుగా అభివృద్ధి చేయుటకు ఎంపిక చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఆ నాలుగు స్మార్ట్ నగరాలు విశాఖపట్నం, కాకినాడ, అమరావతి మరియు తిరుపతి. మిషన్ మార్గదర్శకాలననుసరించి స్మార్ట్ నగరాలు చేపట్టిన పనులు రహదారుల నిర్మాణం, గృహ నిర్మాణం, ఉద్యానవన నిర్మాణాలు మరియు నిర్వహణ, పురాతన స్థలాల పునరుద్ధరణ వంటి వాటికి సంబంధించినవి. ఇంకా, ప్రాంతాధారిత అభివృద్ధి భావనతో కొన్ని ప్రాంతాలను స్మార్ట్ నగరాల మిషనుకు కేటాయించడం జరిగింది. ఉదాహరణకు, విశాఖపట్నంలో ఆర్కే బీచ్, తిరుపతిలో 'తిరుపతి పట్టణ కేంద్రాలను (టీటీసీ)' స్మార్ట్ సిటీస్ మిషన్ అభివృద్ధి చేస్తున్నది. 2016-21 మధ్య కాలంలో, విశాఖపట్నం, తిరుపతిలో వరుసగా ₹ 1,000 కోట్లు, ₹ 520.06 కోట్ల మొత్తం నిధులను వ్యయం చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థలకు అన్యధా వికేంద్రీకరించిన విధులైన స్థల వినియోగం ప్రోత్సహించడం, గృహాలు, నీటి సరఫరా, రహదారులు, ఘన వ్యర్థాల నిర్వహణ, ఉద్యానవనాల ఏర్పాటు మరియు ఖాళీ స్థలాల అభివృద్ధి, స్మార్ట్ నగరాల విధులలో ఉన్నాయి. పైన తెలిపినట్లు స్మార్ట్ నగరాలు వాటి విధుల నిర్వహణ కొరకు ముఖ్యమైన నిధులను పొందుతున్నాయి. అట్లా కాకుంటే వీటిని పట్టణ స్థానిక సంస్థలు వినియోగించుకొని ఉండేవి.

ఇంకా, స్మార్ట్ సిటీస్ మిషన్ మార్గదర్శకాల ప్రకారం, స్మార్ట్ నగరాల విధులు మరియు భాధ్యతలలో పట్టణ స్థానిక సంస్థలు అనుమతించిన వాడుక ఛార్జీలు, పన్నులు, సర్‌ఛార్జీల నిర్ధారణ, వసూళ్ళు మొదలగునవి కూడా ఉన్నాయి. ఈ క్రియాత్మక ఉల్లంఘన, పట్టణ స్థానిక సంస్థల ఆదాయం మరియు నిర్ణయం తీసుకునే స్థాయిలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యాన్ని మరింత తగ్గించే అవకాశం ఉంది.

స్మార్ట్ నగరాల ఆవిర్భావం పట్టణ స్థానిక సంస్థల ఉనికిని మరింత క్షీణింపజేసింది.

## 3.8 అనుబంధ సంస్థలు, వాటి విధులు మరియు పట్టణ స్థానిక సంస్థలపై వాటి ప్రభావం

పట్టణ స్థానిక సంస్థలకు ప్రధాన పౌర విధులను అప్పగించడం అనేది సీఏఏ ముఖ్య ఉద్దేశ్యం. అయితే, పట్టణ ప్రణాళికీకరణ, భూ వినియోగ నియంత్రణ, పట్టణ దారిద్ర్య నిర్మూలన సహా పట్టణ ప్రణాళికీకరణ విధులను ***పట్టిక 3.1*** లో సూచించినట్లు ప్రభుత్వ అనుబంధ సంస్థలే నిర్వహిస్తూ ఉన్నాయి. ఈ అనుబంధ సంస్థలు ప్రభుత్వ నియంత్రణలో ఉంటాయి. వాటికి పట్టణ స్థానిక సంస్థల నుండి ఎన్నికైన ప్రతి నిధులు లేని సొంత పాలక సంఘం ఉంటుంది. ఇవి పట్టణ స్థానిక సంస్థలకు కాకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి జవాబుదారీగా ఉంటాయి. ఈ అనుబంధ సంస్థల వివరాలు, వాటి విధులను ***అనుబంధం 1.4*** లో ఇవ్వడమైనది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఈ అనుబంధ సంస్థల పాత్ర, వికేంద్రీకరించిన విధులపై వాటి ప్రభావం క్రింద చర్చించడమైనది:

(i) పట్టణ ప్రణాళికతో సహా నగర ప్రణాళికీకరణ విధిని రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు వికేంద్రీకరించలేదు. ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంత అభివృద్ధి చట్టం, 1975, ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రాంతం మరియు పట్టణాభివృద్ధి అథారిటీల చట్టం, 2016 మరియు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ చట్టం, 2014 క్రింద వాటి వాటి అధికార పరిధిలో ఉన్న ముఖ్యమైన పట్టణ ప్రాంతాల ప్రణాళికాబద్ధ అభివృద్ధికి ఏర్పాటు చేసిన పట్టణాభివృద్ధి అథారిటీలు (పట్టణాభివృద్ధి సంస్థలు) పట్టణ ప్రణాళిక మరియు భూ వినియోగ నియంత్రణ విధులను నిర్వర్తిస్తున్నాయి. ఆంధ్రపదేశ్‌లో, 123 పట్టణ స్థానిక సంస్థలలో 94 పట్టణ స్థానిక సంస్థ ప్రాంతాలకు సంబంధించి, 18 పట్టణాభివృద్ధి సంస్థలు[40] పనిచేస్తున్నాయి. పట్టణాభివృద్ధి సంస్థలు బృహత్ ప్రణాళికల తయారీ, జోన్‌ల నియంత్రణతో పాటు నివాస, వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ, వినోద, విద్య మరియు ఇతర ప్రయోజనాల కోసం భూ వినియోగాన్ని జోన్‌లుగా విభజించడానికి బాధ్యత వహిస్తాయి.

    2017 డిసెంబరులో జారీ చేసిన[41] రాష్ట్ర ప్రభుత్వం బదలాయింపు ప్రకారం, తమ అధికార పరిధిలోని పట్టణ ప్రాంతాల్లో ఎత్తైన భవనాలకు భవన అనుమతులను కూడా పట్టణాభివృద్ధి సంస్థలు జారీ చేస్తున్నాయి.

(ii) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పట్టణాల బృహత్ ప్రణాళికల రూపకల్పనలో, పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి రాని పట్టణ స్థానిక సంస్థల బృహత్ ప్రణాళికల సవరణలో సంచాలకులు, పట్టణ మరియు గ్రామీణ ప్రణాళిక శాఖ పాలుపంచుకుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో 29 పట్టణ స్థానిక సంస్థలు డీటీసీపీ పరిధిలో ఉన్నాయి. డీటీసీపీ తన అధికార పరిధిలోకి వచ్చే పట్టణ ప్రాంతాల కోసం లే అవుట్‌లు, గృహ సముదాయాలు, వాణిజ్య

[40] రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీతో (సీఆర్‌డీఏ) కలుపుకుని

[41] జీఓఎంఎస్ సంఖ్య 443 తేదీ 18/12/2017 ప్రకారం

సముదాయాలకు సాంకేతిక అనుమతులు, సామాజిక మరియు ప్రభుత్వ భవనాల డిజైన్ల రకాలకు అనుమతులు మంజూరు చేస్తుంది.

రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) మరియు భవన పీనలైజేషన్ పథకం (బీపీఎస్) ఆన్‌లైన్ పర్యవేక్షణ కోసం డీటీసీపీ కార్యనిర్వహణ సంస్థగా కూడా వ్యవహరిస్తోంది. ఈ పథకాల క్రింద సేకరించిన మొత్తాలను డీటీసీపీ ఖాతాలో జమ చేయడం జరుగుతోంది.

(iii) ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీయూఎఫ్ఐడీసీ) పట్టణ స్థానిక సంస్థలకు ఆర్థిక మరియు సాంకేతిక సహకారాన్ని అందిస్తుంది. అంతేకాక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర బాహ్య సంస్థల ప్రాయోజిత ప్రాజెక్టులు విడుదలచేసే నిధులకు మార్గనిర్దేశ సంస్థగా కూడా పనిచేస్తుంది. పట్టణ స్థానిక సంస్థలు తమ సంభావ్య పెట్టుబడికి మద్దతుగా ఋణ/గ్రాంటు ప్రతిపాదనతో ఏపీయూఎఫ్ఐడీసీని సంప్రదిస్తాయి. ఈ సందర్భంగా, పట్టణ స్థానిక సంస్థలు ఏపీయూఎఫ్ఐడీసీతో ఋణ నిబంధనలు మరియు షరతులను పేర్కొంటూ ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంటాయి. ఇది రాష్ట్రంలోని మొత్తం 32 అమృత్ పట్టణ స్థానిక సంస్థలకు రాష్ట్ర మిషన్ సంచాలకులుగా పనిచేస్తుంది. నిర్వహణకు సంబంధించి కాలానుగుణ పురోగతి, నిధుల నిర్వహణ, పట్టణ అభివృద్ధి కోసం సామర్థ్య పెంపుదల, సంస్కరణల అమలును పర్యవేక్షించడం/ సమీక్షించడం దీని పాత్ర.

ఈ నేపథ్యంలో, పట్టణ ప్రణాళికతో పాటు నగర ప్రణాళికీకరణ మరియు భూ వినియోగం నియంత్రణ వంటి విధులను పట్టణ స్థానిక సంస్థలకు వికేంద్రీకరించడం, పట్టణ స్థానిక సంస్థల పెరుగుతున్న పట్టణీకరణ అవసరాలను తీర్చడానికి సొంత ఆర్థిక వనరులను పెంచుకోవడం కోసం మాత్రమే కాకుండా మొత్తం ప్రణాళికా ప్రయోజనాల కోసం కూడా ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రణాళిక మరియు భూ వినియోగానికి సంబంధించిన విధులను పట్టణ స్థానిక సంస్థలకు అప్పగించలేదని ***పట్టిక 3.1*** నుండి స్పష్టంగా తెలుస్తుంది. రాజ్యాంగంలో తగిన నిబంధనలు ఉన్నప్పటికీ, డీటీసీపీతో పాటు పట్టణ అభివృద్ధి సంస్థలు ఈ విధుల్లో కీలక పాత్ర పోషిస్తూ పట్టణ స్థానిక సంస్థల స్వయంప్రతిపత్తిని పరిమితం చేస్తున్నాయి.

74వ సీఏఏ అమలుకు ముందు మరియు తర్వాత కూడా నోటిఫికేషన్ల జారీ ద్వారా అనుబంధ సంస్థలను స్థాపించడం జరిగింది. ఇవి సంబంధిత రాష్ట్ర చట్టాలచే పాలించబడతాయి. ప్రభుత్వం, 74వ సీఏఏలోని నిబంధనలకు అనుగుణంగా ఈ చట్టాలను సవరించి, వాటిని పట్టణ స్థానిక సంస్థలకు జవాబుదారీగా చేసి ఉండవలసింది.

విధులను పూర్తిగా వికేంద్రీకరించకుండా, రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థలను బలోపేతం చేయడం సాధ్యం కాదు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నుకోబడిన ప్రతినిధులు లేకపోవడం లేదా వారిని చేర్చుకొనకపోవడం వలన ఈ అనుబంధ సంస్థలు, పట్టణ పాలనలో పౌరుల భాగస్వామ్యం లేకుండా చేస్తున్నాయి.

అనుబంధ సంస్థలు, పట్టణ స్థానిక సంస్థలు సమర్థవంతంగా పనిచేయడం కోసం సృష్టించబడ్డాయనీ, ఇవి పట్టణ స్థానిక సంస్థలకు అనుబంధంగా పనిచేస్తున్నాయే తప్ప వాటి పనితీరును బలహీనపరచడం లేదని శాఖ సమాధానమివ్వడమైనది (2022 డిసెంబర్). అంతేగాక, పట్టణ స్థానిక సంస్థలకు సాంకేతిక సహాయాన్ని అందించడం ద్వారా ప్రభుత్వానికి నేరుగా సహాయపడుతున్నాయని కూడా తెలపడమైనది. పట్టణ స్థానిక సంస్థలకు 74వ సీఏఏ ప్రకారం వికేంద్రీకరించిన విధులపై పూర్తి క్రియాత్మక స్వయంప్రతిపత్తి/అధికార పరిధి ఉండాలి గనుక సీడీఎంఏ సమాధానం ఆమోదయోగ్యం కాదు.

## సారాంశం:

- భారత రాజ్యాంగంలోని 12 వ షెడ్యూల్ లో పేర్కొన్న 18 విధులలో, కేవలం 16 విధులను మాత్రమే నగరపాలక సంస్థలకు వికేంద్రీకరించగా, 12 విధులను మాత్రమే పురపాలక సంస్థలకు, నగర పంచాయతీలకు వికేంద్రీకరించడం జరిగింది. వికేంద్రీకరించిన విధులలో కూడా పట్టణ స్థానిక సంస్థలు పూర్తి క్రియాత్మక స్వయంప్రతిపత్తి/అధికార పరిధిని కలిగి లేవు. పట్టణ స్థానిక సంస్థలకే ప్రత్యేకించిన విధుల్లో, బహుళ అనుబంధ సంస్థలను సృష్టించి రాష్ట్రం పట్టణ స్థానిక సంస్థల పాత్రను బలహీనపరచింది.
- క్రమబద్ధంగా ఎన్నికలను నిర్వహించడం లేదు. తద్వారా ప్రత్యేక అధికారుల పాలనకు దారి తీసి, 74వ సీఏఏ స్ఫూర్తి దెబ్బ తింటోంది. ఇతర ఎన్నికల సంబంధిత కార్యకలాపాలైన పునర్విభజన, స్థానాల రిజర్వేషన్ వంటి వాటిలో ఎస్ఈసీకి పాత్ర లేక పోవడం వలన ఎన్నికల ముందు కసరత్తు రాష్ట్ర ప్రభుత్వ విచక్షణ ప్రకారం ఉంటోంది.
- రాష్ట్ర ప్రభుత్వం, ఆలస్యంగా ఎనిమిది సంవత్సరాల తర్వాత నాలుగో ఎస్ఎఫ్‌సీని ఏర్పాటు చేసింది. అయితే, ఈలోగా సంబంధిత సిఫారసులు లేకుండానే నిధులను విడుదల చేయడం జరిగింది.
- మచ్చుకు తనిఖీ చేసిన రెండు పురపాలక సంఘాలలో, నిర్దేశిత విధానం ప్రకారం సంఘాలలో గ్రామాల చేరిక సరిగా జరగలేదు.
- భారత రాజ్యాంగం పౌరులను పట్టణ స్థానిక సంస్థల ప్రణాళికా రచన మరియు కార్యాచరణలో భాగస్వాములను చేయటానికి ప్రాంతీయ సభ, వార్డు కమిటీల వంటి సంస్థాగత యంత్రాంగాన్ని సూచించింది. ప్రభుత్వం కూడా క్షేత్ర స్థాయిలో సేవలు అందించటానికి వార్డు సచివాలయం లాంటి సమాంతర అధికారిక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇది, ప్రాంతీయ సభ, వార్డు కమిటీల ప్రాతినిధ్య సూత్రాన్ని మరియు పాత్రను నిర్వీర్యపరిచింది.
- ఎంపీసీలు, డీపీసీల ఏర్పాటుకు సంబంధించిన చట్టాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయలేదు. పురపాలక చట్టాలు ఇప్పటికీ పరిపాలన మరియు ఆర్థిక అంశాలలో పట్టణ స్థానిక సంస్థలతో పోలిస్తే రాష్ట్రానికే విస్తృతమైన అధికారాన్ని ఇస్తున్నాయి.
- పట్టణ స్థానిక సంస్థలు ఆస్తి పన్ను అంచనా వేయడం మరియు సవరించడంలో ఆస్తి పన్ను బోర్డు నుండి సాంకేతిక మార్గదర్శనం తీసుకోవాలి. కానీ, ఆస్తి పన్ను అంచనా మరియు సవరణకు ప్రభుత్వమే ఉత్తర్వులు జారీ చేస్తుంది.

## సిఫారసులు:

- ప్రభుత్వం పట్టణ ప్రణాళిక, పారిశుధ్యం మొదలైన వాటికి సంబంధించిన అధికారాలను అనుబంధ సంస్థలకు బదులుగా పట్టణ స్థానిక సంస్థలకే కేటాయించాలి.
- స్వపరిపాలన కల్పించటానికి ప్రభుత్వం వార్డు కమిటీలను ఏర్పాటుచేసి వాటిని వార్డు సచివాలయాలు, ప్రాంతీయ సభలతో అనుసంధానించాలి.
- స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడానికి పట్టణ స్థానిక సంస్థల మార్గదర్శకత్వంలో ప్రభుత్వం జిల్లా ప్రణాళికా కమిటీలు మరియు మహానగర ప్రణాళికా కమిటీలను ఏర్పాటు చేయాలి.
- చట్ట నిబంధనలకు అనుగుణంగా ఆస్తి పన్ను బోర్డును ఏర్పాటు చేయాలి.

# అధ్యాయం IV

## ఎంపికచేసిన విధుల అమలు ప్రభావం

పేజీలు 31 నుండి 50

# అధ్యాయం IV
# ఎంపికచేసిన విధుల అమలు ప్రభావం

ఆస్తి పన్ను, భూ వినియోగం మరియు భవనాల నిర్మాణం, నీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, బస్సు స్టాప్‌లు, పబ్లిక్ పార్కులు మొదలైన ప్రజా సౌకర్యాల వనరుల సమీకరణ మరియు సేవానాణ్యత ప్రమాణంగా తీసుకునే ఐదు విధులు మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో అంచనా వేయడానికి నమూనాగా పరిశీలించబడ్డాయి.

రాష్ట్ర ప్రభుత్వ సూచనల కారణంగా పట్టణ స్థానిక సంస్థలకు ఆస్తి పన్ను నిర్వహణలో స్వయంప్రతిపత్తి లేదు. ఇంకా, నిబంధనలను అమలు చేయకపోవడం వల్ల, ఎగవేతదారుల నుండి ఆస్తిపన్ను బకాయిలు వసూలు చేయబడలేదు మరియు మాఫీ చేసిన సందర్భాల్లో ప్రభుత్వం నుండి పరిహారం అందలేదు. ఎగవేత విషయంలో జరిమానా నిబంధనలు ఈఆర్‌పి మాడ్యూల్స్‌లో పొందుపరచబడనందున, ఎగవేతదారుల విషయంలో అదనపు పన్ను వసూలు చేయబడలేదు. నిర్దిష్ట భవనాల నిర్మాణ అనుమతికి సంబంధించి రుసుము వసూలు మరియు వసూలు చేసే అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం తన వద్దే ఉంచుకుంది మరియు ఆదాయాలను పారాస్టేటల్‌కు కేటాయించి పట్టణ స్థానిక సంస్థలకు ఆదాయాన్ని రాకుండా చేస్తోంది.

2017–18లో 110 పనులకు ప్రణాళిక రూపొందించినా ఎనిమిది పనులు మాత్రమే పూర్తయ్యాయి. ₹ 6,424.34 కోట్ల విలువైన మిగిలిన పనులు (102) పూర్తి చేయాల్సి ఉంది. మచ్చుకు తనిఖీ చేయబడిన 20 పట్టణ స్థానిక సంస్థలలోని 51 శాతం కుటుంబాలకు నీటి సరఫరా కనెక్షన్లు అందించలేదు. ఘన వ్యర్థాల నిర్వహణ కోసం సమర్థవంతమైన నిబంధనలను రూపొందించారు. అయినప్పటికీ, మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో ఈ నిబంధనలను ఇంకా అమలు చేయవలసి ఉన్నది. ఘన వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ మరియు తొలగింపు కోసం తగినంత లేదా అసలు సామర్థ్యం లేకుండా, అధికంగా తాత్కాలిక పద్ధతులు పాటిస్తుంది.

## 4. ఎంపిక చేసిన విధుల అమలు ప్రభావం

74వ సీఏఏ ద్వారా అమలు చేయబడిన రాజ్యాంగ సవరణ ప్రకారం పట్టణ స్థానిక సంస్థల పనితీరును అంచనా వేయడంలో భాగంగా, పట్టణ స్థానిక సంస్థ ద్వారా ఇప్పటికే ఉన్న సంస్థాగత రూపంతో ముఖ్యమైన విధుల అమలును పరిశీలించాలని నిర్ణయించారు. పట్టణ స్థానిక సంస్థల వనరుల సమీకరణ మరియు సాధారణ పట్టణ జనాభా కోసం సేవా నాణ్యత పరంగా వాటి ప్రాముఖ్యత ఆధారంగా పరీక్ష కోసం క్రింది ఐదు విధులు ఎంపిక చేయబడ్డాయి.

1. ఆస్తి పన్ను
2. భూ వినియోగం మరియు భవనాల నిర్మాణం
3. నీటి సరఫరా
4. ఘన వ్యర్థాల నిర్వహణ
5. ప్రజా సౌకర్యాలు – వీధి దీపాలు, బస్సు స్టాప్‌లు, పబ్లిక్ పార్కులు మొదలైనవి.

## 4.1 ఆస్తి పన్ను

భూములు మరియు భవనాలు ఉన్న పట్టణ స్థానిక సంస్థల ముఖ్యమైన ప్రధాన ఆదాయ వనరు ఆస్తి పన్ను (పీటీ). 20 నమూనా పట్టణ స్థానిక సంస్థలలోని మొత్తం ఆదాయంలో ఆస్తి పన్ను సగటున 35 శాతం ఉంటుంది.

ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 197 & 199 మరియు ఏపీఎం చట్టంలోని సెక్షన్ 85 ప్రకారం, భవనాల వార్షిక అద్దె విలువ (ఏఆర్వీ)[42] ఆధారంగా భూములు మరియు భవనాలపై ఆస్తి పన్ను (పీటీ)[43] విధించేందుకు పురపాలక సంస్థలు మరియు పురపాలక సంఘాలు/నగర పంచాయతీలకు అధికారం ఉంది. దీని ప్రకారం, పట్టణ స్థానిక సంస్థలు భవనంలోని ప్రతి వర్గానికి సంబంధించిన రేట్లను (2002 మరియు 2007) తెలియజేయడం ద్వారా ఎఆర్విని నిర్ణయించాయి. సంబంధిత పట్టణ స్థానిక సంస్థల రెవెన్యూ విభాగం ఆస్తి పన్ను మదింపు, విధించడం మరియు వసూలు చేయడం వంటి విధులను నిర్వహిస్తుంది.

ఆస్తి పన్ను వసూలు చేసే అధికారం మరియు బాధ్యత పట్టణ స్థానిక సంస్థల ఆధీనంలోనే ఉంది. ధరలను నిర్ణయించడం, వాటి సవరణ, వసూలు ప్రక్రియ, మినహాయింపులు, రాయితీలు మొదలైన వాటికి సంబంధించిన అధికారాలు రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతున్నాయి. అందువల్ల, రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలకు వసూలు కోసం ధరల నిర్ణయం/సవరణ, వసూలు, మినహాయింపులు, రాయితీలు వంటి విధానాన్ని నియంత్రించడంలో పూర్తి అధికారం లేదు.

### 4.1.1 ఆస్తి పన్ను పునఃపరిశీలన

(i) ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 226ఎ మరియు పురపాలక సంఘాల (ఆస్తి పన్ను అంచనా) నియమాలు, 1990, నియమం 7, ఆస్తి పన్ను (పీటీ) అంచనా కోసం నెలవారీ లేదా వార్షిక అద్దెల రేట్లను ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించడానికి వీలు కల్పిస్తుంది.

అయితే, మంగళగిరి పురపాలక సంఘం మినహా రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో నివాస మరియు నివాసేతర భవనాల వార్షిక అద్దె విలువ (ఏఆర్వీ) చివరిసారిగా 2002 మరియు 2007లో సవరించబడింది. మంగళగిరి పురపాలక సంఘం చివరిసారిగా 2018 ఏప్రిల్‌లో సవరించబడింది. అందువల్ల, ధరలు సవరించడానికి మరియు ఆదాయాన్ని పెంచడానికి ప్రయత్నాలు జరగలేదు. ఇప్పటికే ఉన్న ఏఆర్వీ పద్ధతి నుండి మూలధన విలువ పద్ధతికి సక్రమంగా మార్చడం ద్వారా ఆస్తి పన్నును 2021 ఏప్రిల్‌లో సవరించినట్లు ప్రభుత్వ శాఖ పేర్కొంది (2022 డిసెంబర్).

(ii) ఏపీఎం చట్టంలోని సెక్షన్ 81(2) & 83, సెక్షన్ 81లోని నిబంధనలకు లోబడి, మొదటిసారిగా లేదా కొత్త ధరతో ఏదైనా పన్ను విధించాలని సంఘం నిర్ణయించినప్పుడు, కమీషనర్ నిర్ణీత పద్ధతిలో ధరను, ఏ తేదీ నుండి మరియు విధించే కాలం ఏదైనా ఉంటే, అటువంటి పన్ను విధించేటప్పుడు వెంటనే నోటిఫికేషన్‌ను విడుదలచేయాలి.

ఇంకా, ఏపీఎం చట్టంలోని సెక్షన్ 85 I 1(ii) ప్రకారం, ఆస్తి పన్ను అంచనా లేదా సవరణ కోసం ప్లింత్ ఏరియాలోని చదరపు మీటరుకు నెలవారీ అద్దెను ప్రతిపాదిస్తూ ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసే ముందు కమీషనర్ బోర్డుని సంప్రదించాలి. ఆస్తి పన్ను బోర్డు ముసాయిదా నోటిఫికేషన్‌ను అధ్యయనం చేసి ఈ విషయంలో జిల్లాలోని ఇతర పురపాలక సంఘాలు ప్రతిపాదించిన నెలవారీ అద్దె విలువలను తులనాత్మకంగా అధ్యయనం చేసి తన అభిప్రాయాలను అందిస్తుంది. అయితే, పైన పేర్కొన్న విధానాన్ని అనుసరించకుండా,

42 జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 212(ఎ) ప్రకారం, ఏఆర్వీ అనేది స్థానం, నిర్మాణ రకం, పునాది ప్రాంతం, భవనం వయస్సు, ఉపయోగం యొక్క స్వభావం మొదలైన వాటికి సంబంధించి సహేతుకంగా నెల నుండి నెలకు లేదా సంవత్సరం నుండి సంవత్సరానికి స్థూల వార్షిక అద్దె అంచనాతో, భూములు మరియు భవనాల వార్షిక అద్దె విలువగా పరిగణించబడుతుంది

43 భూములు మరియు భవనములపై పన్ను

2018 ఏప్రిల్ 1 నుంచి మంగళగిరి పురపాలక సంఘం సొంతంగా ఆస్తి పన్ను ఏఆర్‌వీని సవరించింది. ధరల సవరణ కోసం జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వం నుండి అనుమతి పొందలేదు.

రెవెన్యూ సిబ్బంది 2018 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ (ఈఆర్‌పి) లోని మాస్టర్ స్క్రీన్‌లలో పెంచిన నివాస యూనిట్ ధరలను తప్పుగా నమోదు చేశారు. తనిఖీ పరిశీలనను అంగీకరిస్తూ, పురపాలక సంఘం సమాధానం ఇచ్చింది. అయితే, పురపాలక సంఘం ధరలను సరిచేయడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు మరియు అటువంటి పొరపాటుకు బాధ్యులైన సిబ్బందిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

### 4.1.2 ఆస్తుల సమగ్ర సమాచారం

ఏపీఎంసీ చట్టం, 1955 లోని సెక్షన్ 214 ప్రకారం, కమీషనర్ తన అధికార పరిధిలో పన్ను విధించదగిన ఆస్తుల వివరాలన్నింటినీ కలిగి ఉన్న అంచనా పుస్తకాన్ని నిర్వహించాలని పేర్కొంది. పట్టణ స్థానిక సంస్థలు వార్డుల వారీగా అంచనా పుస్తకాన్ని నిర్వహించాయి. రిజిస్ట్రేషన్ శాఖతో సమన్వయంతో కూడిన అన్ని ఆస్తుల సమగ్ర సమాచారాన్ని తనిఖీకి సమర్పించలేదు.

రాష్ట్ర ప్రభుత్వం (2012 మార్చ్) ఆస్తుల మ్యాపింగ్ మరియు ఇంటి నంబర్ వ్యవస్థ హేతుబద్ధీకరణ కోసం జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) ని ఏర్పాటు చేయడం ద్వారా, పన్ను సమాచారాన్ని విస్తృతం చేయాలని పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించింది. 2021 సెప్టెంబర్ నాటికి 110 పట్టణ స్థానిక సంస్థలలో ఆస్తుల మ్యాపింగ్ నిర్వహించబడింది మరియు 71 శాతం ఆస్తుల అక్షాంశాలు మరియు రేఖాంశాలతో భౌగోళికంగా గుర్తించబడ్డాయి.

ఇంకా, ఎస్ఏఆర్‌సీ, పేరా 5.3.3.8(డి) ప్రకారం పన్ను అంచనావేయు అధికారి మరియు ఆస్తి యజమానుల మధ్య అపార్థాన్ని నివారించడానికి అన్ని ఆస్తులకు సంబంధించిన పన్ను వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని సిఫార్సు చేసింది. అయితే, అన్ని ఆస్తుల వివరాలు సీడీఎంఏ వెబ్‌సైట్‌లో ప్రజలకు అందుబాటులో లేవని తనిఖీ గుర్తించింది.

### 4.1.3 ఎగవేతదారుల నుండి ఆస్తి పన్ను రాబట్టడం కోసం చట్ట నిబంధనలను అమలు చేయకపోవడం

మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు అందించిన సమాచారం ప్రకారం, మచ్చుకు తనిఖీ చేయబడిన ప్రతి పట్టణ స్థానిక సంస్థలోని మొదటి 1,000 మంది ఎగవేతదారులలో, దిగువ వివరించిన విధంగా మొత్తం 20 మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో 7,801 స్వాభావిక ఎగవేతదారుల నుండి ₹ 262.21 కోట్ల పన్ను బకాయిలు ఉన్నట్లు తనిఖీ గమనించింది:

(i) ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 278(ఎ) తో సెక్షన్ 269(1) మరియు ఏపీఎం చట్టం, 1965 లోని సెక్షన్ 365(1) ప్రకారం, కార్పొరేషన్/మున్సిపాలిటీ కమిషనర్ నోటీసు అందించిన 15 రోజుల లోపు ఆస్తి పన్ను చెల్లించకపోతే నిర్బంధ వారెంట్[44] మరియు చరాస్తిని విక్రయించడం ద్వారా బకాయిలను తిరిగి పొందవచ్చని నిర్దేశిస్తుంది.

పన్ను చెల్లించాల్సిన తేదీ నుండి మూడు సంవత్సరాల గడువు ముగిసిన తర్వాత నిర్బంధ వారెంట్ అందించకూడదు. మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో(19)[45] ₹ 26.10 కోట్ల డిమాండ్ పెండింగ్‌లో ఉన్న 2,678 ఆస్తుల ఎగవేతదారులు, నిర్బంధ వారెంట్ నుండి తప్పించుకున్నారు. ఈ పన్ను చెల్లింపుదారులు ఆదాయాన్ని కోల్పోవడానికి దారితీసే కాలపరిమితి (మూడు సంవత్సరాల కాలపరిమితి) కారణంగా పన్ను రికవరీ నుండి తప్పించుకున్నారు. పట్టణ స్థానిక సంస్థ వారీగా వివరాలు దిగువ ***పట్టిక 4.1***లో ఇవ్వబడ్డాయి:

[44] 'నిర్బంధం' అంటే పన్ను చెల్లింపు కోసం సెక్యూరిటీగా ఉంచిన చరాస్తిని స్వాధీనం చేసుకోవడం, అట్టిపెట్టుకోవడం మరియు పన్ను చెల్లించనప్పుడు దానిని అమ్మడం మరియు 'వారెంట్' అంటే ఒక ఆదేశం (అమలు చేయదగినది)

[45] కుప్పం కొత్తగా ఏర్పాటైన పురపాలక సంఘము

పట్టిక 4.1: పట్టణ స్థానిక సంస్థల వారీగా నిర్బంధ వారెంట్ నుండి తప్పించుకున్న ఆస్తుల వివరాలు

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | బకాయి కాలం | తప్పించుకున్న ఆస్తుల సంఖ్య | పన్ను బకాయి (₹ లక్షలలో) |
|---|---|---|---|---|
| 1 | ఏలూరు నగరపాలక సంస్థ | 2015-18 | 62 | 87.29 |
| 2 | తిరుపతి నగరపాలక సంస్థ | 2015-18 | 163 | 475.00 |
| 3 | గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ | 2015-18 | 110 | 1,012.64 |
| 4 | మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ | 2015-18 | 195 | 75.2 |
| 5 | గుంటూరు నగరపాలక సంస్థ | 2015-18 | 186 | 504.00 |
| 6 | తణుకు పురపాలక సంఘం | 2015-18 | 98 | 35.75 |
| 7 | హిందూపురం పురపాలక సంఘం | 2015-18 | 94 | 68.75 |
| 8 | తాడిపత్రి పురపాలక సంఘం | 2015-18 | 21 | 10.89 |
| 9 | ధర్మవరం పురపాలక సంఘం | 2015-18 | 98 | 54.8 |
| 10 | పెద్దాపురం పురపాలక సంఘం | 2015-18 | 24 | 6.63 |
| 11 | చిలకలూరిపేట పురపాలక సంఘం | 2015-18 | 106 | 29.30 |
| 12 | బొబ్బిలి పురపాలక సంఘం | 2015-18 | 198 | 42.1 |
| 13 | పొన్నూరు పురపాలక సంఘం | 2015-18 | 62 | 17.11 |
| 14 | కావలి పురపాలక సంఘం | 2015-18 | 90 | 37.62 |
| 15 | పాలకొండ పురపాలక సంఘం | 2015-18 | 299 | 77.85 |
| 16 | పెడన పురపాలక సంఘం | 2015-18 | 70 | 7.19 |
| 17 | నందిగామ నగర పంచాయతీ | 2015-18 | 164 | 24.76 |
| 18 | అద్దంకి నగర పంచాయతీ | 2015-18 | 229 | 40.19 |
| 19 | పెనుకొండ నగర పంచాయతీ | 2015-18 | 409 | 3.08 |
| | **మొత్తం** | | **2,678** | **2,610.15** |

(ii) ఏపీఎం చట్టం, 1965 లోని సెక్షన్ 278(ఎ) తో సెక్షన్ (3) మరియు సెక్షన్ 365(1) ప్రకారం, ఏ కారణం చేతనైనా ఎగవేతదారు ఆస్తిపై జప్తు చేయకపోవడం లేదా తగినంతగా నియంత్రణ అసాధ్యమైతే, కమీషనర్ ఎగవేతదారులను తగిన న్యాయస్థానం ముందు విచారణ జరుపవచ్చు. విచారణ మొదట ప్రారంభించబడిన తేదీ నుండి ఆరు సంవత్సరాల వ్యవధి ముగిసిన తర్వాత ఎటువంటి విచారణ చేయబడదు.

దిగువ ***పట్టిక 4.2*** లో వివరించిన విధంగా కాలపరిమితి ముగియడం వల్ల మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు[46] (18) 2,776 ఆస్తుల ఎగవేతదారులను (₹ 52.86 కోట్ల డిమాండ్ పెండింగ్‌లో ఉంది) విచారణ చేయలేదని గమనించబడింది. ₹ 52.86 కోట్లలో అధిక భాగం గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ)కి సంబంధించిన ₹ 31.34 కోట్లు.

పట్టిక 4.2: విచారణ నుండి తప్పించుకున్న పట్టణ స్థానిక సంస్థల వారీగా ఆస్తుల వివరాలు

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | బకాయి కాలం | తప్పించుకున్న ఆస్తుల సంఖ్య | పన్ను బకాయి (₹ లక్షలలో) |
|---|---|---|---|---|
| 1 | ఏలూరు నగరపాలక సంస్థ | 2012-15 | 70 | 98.16 |
| 2 | తిరుపతి నగరపాలక సంస్థ | 2012-15 | 129 | 548.00 |
| 3 | గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ | 2012-15 | 160 | 3134.02 |

46 మచ్చుకు తనిఖీ చేయబడిన 20 పట్టణ స్థానిక సంస్థలలో, వాటి వద్ద ఎగవేతదారుల సమాచారం లేనందువల్ల, కొత్తగా ఏర్పాటైన కుప్పం పురపాలక సంస్థ, పెనుకొండ నగర పంచాయితీ మినహాయించ బడ్డాయి.

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | బకాయి కాలం | తప్పించుకున్న ఆస్తుల సంఖ్య | పన్ను బకాయి (₹ లక్షలలో) |
|---|---|---|---|---|
| 4 | మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ | 2012-15 | 69 | 51.68 |
| 5 | గుంటూరు నగరపాలక సంస్థ | 2012-15 | 68 | 335.00 |
| 6 | తణుకు పురపాలక సంఘం | 2012-15 | 226 | 68.43 |
| 7 | హిందూపురం పురపాలక సంఘం | 2012-15 | 156 | 55.99 |
| 8 | తాడిపత్రి పురపాలక సంఘం | 2012-15 | 308 | 99.20 |
| 9 | ధర్మవరం పురపాలక సంఘం | 2012-15 | 222 | 68.73 |
| 10 | పెద్దాపురం పురపాలక సంఘం | 2012-15 | 51 | 13.12 |
| 11 | చిలకలూరిపేట పురపాలక సంఘం | 2012-15 | 26 | 11.26 |
| 12 | బొబ్బిలి పురపాలక సంఘం | 2012-15 | 32 | 8.24 |
| 13 | పొన్నూరు పురపాలక సంఘం | 2012-15 | 40 | 41.25 |
| 14 | కావలి పురపాలక సంఘం | 2012-15 | 74 | 330.23 |
| 15 | పాలకొండ పురపాలక సంఘం | 2012-15 | 13 | 1.81 |
| 16 | పెడన పురపాలక సంఘం | 2012-15 | 74 | 14.08 |
| 17 | నందిగామ నగర పంచాయతీ | 2012-15 | 34 | 20.19 |
| 18 | అద్దంకి నగర పంచాయతీ | 2012-15 | 63 | 9.64 |
| | **మొత్తం** | | **2,776** | **5,286.22** |

(iii) ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 278(ఎ) తో సెక్షన్ 278 మరియు ఏపీఎం చట్టం, 1965 లోని సెక్షన్ 365(1) ప్రకారం పన్ను వసూలు కోసం జప్తు మరియు విచారణ చేయలేకపోతే, పన్ను చెల్లించాల్సిన తేదీ నుండి తొమ్మిది సంవత్సరాలలోపు సివిల్ దావా వేయవచ్చు. దావా మొదట వేసిన తేదీ, అంటే పన్ను చెల్లించాల్సిన తేదీ నుండి తొమ్మిది సంవత్సరాల గడువు ముగిసిన తర్వాత ఎటువంటి దావా దాఖలు చేయుబడదు.

పరీక్షా తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు (18)[47] దావా వేయడానికి మరియు రాబడిని పొందేందుకు న్యాయపరమైన ఆశ్రయం పొందలేదని గమనించబడింది. దిగువ పట్టికలో వివరించిన విధంగా తొమ్మిది సంవత్సరాల గడువు ముగిసినందున 2,347 మంది దీర్ఘకాలిక ఎగవేతదారులపై సివిల్ దావాలు దాఖలు చేయబడలేదు. అందువల్ల, చట్టపరమైన ఆశ్రయం తీసుకోకపోవడం వలన 18 పట్టణ స్థానిక సంస్థలలో 2,347 ఎగవేతదారులకు సంబంధించి ₹ 183.25 కోట్ల ఆదాయ నష్టం జరిగింది.

**పట్టిక 4.3: పట్టణ స్థానిక సంస్థల వారీగా సివిల్ దావా నుండి తప్పించుకున్న ఆస్తుల వివరాలు**

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | బకాయి కాలం | తప్పించుకున్న ఆస్తుల సంఖ్య | పన్ను బకాయి (₹ లక్షలలో) |
|---|---|---|---|---|
| 1 | ఏలూరు నగరపాలక సంస్థ | 1993-94 | 433 | 1,273.74 |
| 2 | తిరుపతి నగరపాలక సంస్థ | 1993-94 | 76 | 1,184.00 |
| 3 | గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ | 1985-86 | 484 | 9,655.69 |
| 4 | మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ | 1994-95 | 121 | 341.08 |
| 5 | గుంటూరు నగరపాలక సంస్థ | 1982-83 | 225 | 4,486.00 |
| 6 | తణుకు పురపాలక సంఘం | 1990-91 | 65 | 64.22 |
| 7 | హిందూపురం పురపాలక సంఘం | 1993-94 | 244 | 165.58 |
| 8 | తాడిపత్రి పురపాలక సంఘం | 2002-03 | 16 | 4.54 |

[47] మచ్చు తనిఖీ చేయబడిన 20 పట్టణ స్థానిక సంస్థలలో, వాటి వద్ద ఎగవేతదారుల సమాచారం లేనందువల్ల, కొత్తగా ఏర్పాటైన 1) కుప్పం పురపాలక సంస్థ, 2) పెనుకొండ నగర పంచాయితీలు మినహాయించ బడ్డాయి

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | బకాయి కాలం | తప్పించుకున్న ఆస్తుల సంఖ్య | పన్ను బకాయి (₹ లక్షలలో) |
|---|---|---|---|---|
| 9 | ధర్మవరం పురపాలక సంఘం | 1989-90 | 163 | 380.00 |
| 10 | పెద్దాపురం పురపాలక సంఘం | 1993-94 | 96 | 165.00 |
| 11 | చిలకలూరిపేట పురపాలక సంఘం | 1993-94 | 63 | 42.63 |
| 12 | బొబ్బిలి పురపాలక సంఘం | 2002-03 | 117 | 39.66 |
| 13 | పొన్నూరు పురపాలక సంఘం | 1993-94 | 41 | 118.00 |
| 14 | కావలి పురపాలక సంఘం | 1993-94 | 72 | 347.00 |
| 15 | పాలకొండ పురపాలక సంఘం | 2008-09 | 23 | 3.11 |
| 16 | పెడన పురపాలక సంఘం | 1987-88 | 77 | 41.72 |
| 17 | నందిగామ నగర పంచాయతీ | 2006-07 | 5 | 8.53 |
| 18 | అద్దంకి నగర పంచాయతీ | 2007-08 | 26 | 4.82 |
| | **మొత్తం** | | **2,347** | **18,325.32** |

ఎగవేతదారుల నుండి ఆస్తిపన్ను బకాయిలను వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వశాఖ (2022 డిసెంబర్) పేర్కొంది.

### 4.1.4 ఆస్తి పన్ను మినహాయింపు

ఆస్తి పన్ను నుండి మినహాయింపుల వర్గాలను సమీక్షించి, తగ్గించాల్సిన అవసరం ఉందని రెండవ పరిపాలనా సంస్కరణల సంఘం (ఎస్ఏఆర్సీ) సిఫార్సు చేసింది. ఇంకా, 14వ ఆర్థిక సంఘం సాధారణ క్రమములో అటువంటి మినహాయింపును అందించడం లేదు మరియు అవసరమైన చోట రాష్ట్ర ప్రభుత్వం నష్టాన్ని భర్తీ చేయవచ్చని సిఫార్సు చేసింది.

ఒక్క అవకాశంగా పురపాలక సంఘాలు మరియు సంస్థలలో 2018-19 సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను (భవనాలు మరియు ఖాళీ స్థలాల పన్ను) బకాయిలు, బకాయిలపై వడ్డీని మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం (2019 ఫిబ్రవరి)[48] ఆదేశించినట్లు గమనించబడింది. మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో (18), దిగువ ***పట్టిక 4.4***లో వివరించిన విధంగా 2018-19 సంవత్సరంలో ఆస్తి పన్నుపై వడ్డీ మొత్తం ₹ 20 కోట్లు మాఫీ చేయబడింది:

**పట్టిక 4.4: పట్టణ స్థానిక సంస్థల వారీగా పన్ను మాఫీ చేసిన వివరాలు**

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | మాఫీ చేయబడిన మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|
| 1 | ఏలూరు నగరపాలక సంస్థ | 4.34 |
| 2 | తణుకు పురపాలక సంఘం | 0.81 |
| 3 | హిందూపురం పురపాలక సంఘం | 1.03 |
| 4 | తాడిపత్రి పురపాలక సంఘం | 0.10 |
| 5 | మంగళగిరి (మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ) | 0.38 |
| 6 | తాడేపల్లి (మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ) | 0.28 |
| 7 | తిరుపతి నగరపాలక సంస్థ | 2.40 |
| 8 | గుంటూరు నగరపాలక సంస్థ | 6.02 |
| 9 | నందిగామ నగర పంచాయతీ | 0.20 |
| 10 | చిలకలూరిపేట పురపాలక సంఘం | 0.43 |
| 11 | అద్దంకి నగర పంచాయతీ | 0.18 |

48 జీఓఎంఎస్ సంఖ్య 53 తేదీ 06/02/2019 ప్రకారం

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | మాఫీ చేయబడిన మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|
| 12 | ధర్మవరం పురపాలక సంఘం | 0.85 |
| 13 | పెద్దాపురం పురపాలక సంఘం | 0.25 |
| 14 | పొన్నూరు పురపాలక సంఘం | 0.61 |
| 15 | కావలి పురపాలక సంఘం | 1.01 |
| 16 | బొబ్బిలి పురపాలక సంఘం | 0.85 |
| 17 | పాలకొండ పురపాలక సంఘం | 0.12 |
| 18 | పెడన పురపాలక సంఘం | 0.14 |
| | **మొత్తం** | **20.00** |

అయితే, రాష్ట్ర ప్రభుత్వం అటువంటి ఆస్తిపన్ను నష్టానికి పట్టణ స్థానిక సంస్థలకు పరిహారం చెల్లించలేదు. తత్ఫలితంగా, మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో మినహాయింపు/మాఫీ కారణంగా వాటి సొంత ఆదాయంలో గణనీయమైన భాగం ₹ 20 కోట్లు కోల్పోయాయి.

### 4.1.5 సంస్థ వనరుల ప్రణాళిక

ప్రభుత్వం (2016) ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ (ఈఆర్‌పీ) వ్యవస్థ ద్వారా ఆదాయాన్ని పెంచడం మరియు సకాలంలో వసూలు చేయడం, రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ప్రామాణీకర ప్రక్రియ ద్వారా, డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడం, పౌరులకు త్వరితగతిన సేవలను అందించడం మరియు పారదర్శకత మరియు జవాబుదారీతనం వంటి వాటిని ప్రారంభించింది. పట్టణ స్థానిక సంస్థల రెవెన్యూ విభాగం పన్ను మరియు పన్నేతర ఆదాయానికి సంబంధించి ఈఆర్‌పీ మాడ్యూళ్లను అవలంబించింది. పట్టణ స్థానిక సంస్థలలో ఈఆర్‌పీ మాడ్యూల్ ద్వారా ఆస్తి పన్ను విధించడం, అంచనా వేయడం మరియు వసూలు చేయడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ నిర్మాణ నియమాలు 2017[49] ఆస్తి పన్నును అంచనా వేసేటప్పుడు జరిమానాలు విధించాలని నిర్దేశించింది. జరిమానాలు విధించడానికి క్రింది నియమాలు అందించబడ్డాయి:

- ఆంధ్రప్రదేశ్ భవన నియమాలలోని 155వ నియమం ప్రకారం, దరఖాస్తుదారు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణం నిర్మించడంలో విఫలమైతే, పట్టణ స్థానిక సంస్థ వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను నిర్మించి నిర్వహించే వరకు ఆస్తి పన్నులో అదనంగా 10 శాతానికి సమానమైన జరిమానాని విధిస్తుంది.
- నియమం 57(6)(సి), (డి) మరియు (ఇ) ప్రకారం, స్థలం యొక్క ముందు వైపు సెట్‌బ్యాక్లో కనీసం 1మీ. పచ్చదనం/పచ్చిక బయలును అభివృద్ధి చేసి, పచ్చదనంతో నిర్వహించాలి[50]. నియమం 57(6)(ఎఫ్) ప్రకారం, పచ్చదనం/పచ్చిక బయలును మరియు వ్యవస్థీకృత బహిరంగ స్థలం (టోట్ లాట్) నిర్వహించబడకపోతే, షరతు నెరవేరే వరకు ప్రతి సంవత్సరం 10 శాతం అదనపు ఆస్తి పన్ను జరిమానాగా నిర్ణయాధికారి ద్వారా విధించబడుతుంది.
- నియమం 156 ప్రకారం (2018 జూలై 9 నాటి సవరించబడిన జీఓఎంఎస్ సంఖ్య 223 ప్రకారం), 4,000 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణం కోసం ప్రతిపాదించిన కొత్త భవనాలు మరియు అన్ని ప్రజా భవనాల విషయంలో, సౌర పైకప్పు వ్యవస్థలు (ఎస్ఆర్‌టీఎస్) అమర్చాలి. దరఖాస్తుదారు విఫలమైతే (నియమం

49 జీఓఎంఎస్ సంఖ్య 119 తేదీ 28/03/2017

50 300 చ. మీ కంటే ఎక్కువ వైశాల్యం గల ప్రదేశంలో, ముందు వైపు, సెట్ బ్యాక్‌లో మిగిలిన అన్నివైపులా కనీసం 1 మీ. వెడల్పు గల నిరంతర పచ్చని మొక్కల పెంపకం చేపట్టాలి. 750 చ.మీ. కంటే ఎక్కువ వైశాల్యం గల నివాస/సంస్థాగత/పారిశ్రామిక ప్రదేశంలో, ముందు తెలిపిన వాటితో పాటుగా, 5 శాతం ప్రాంతం వ్యవస్థీకృత బహిరంగ ప్రదేశంగా అభివృద్ధి చేయబడి, పచ్చదనంగా ఉపయోగించబడుతూ, తప్పనిసరి సెట్ బ్యాక్‌లకు అదనంగా, టోట్ లాట్ లేదా సాఫ్ట్ లాండ్ స్కేపింగ్ మొదలైనవి ఉంచాలి. ఇటువంటి వ్యవస్థీకృత బహిరంగ ప్రాంతం, ఒకటి కంటే ఎక్కువ చోట్ల, ప్రతి ప్రాంతంలో కనీసం 3 మీ. వెడల్పు, కనీసం 15 చ.మీ. వైశాల్యం కలిగి ఉండాలి.

163 ప్రకారం), ఎస్ఆర్‌టీఎస్ నిర్మించి నిర్వహించబడేవరకు, సంబంధిత పట్టణ స్థానిక సంస్థ ద్వారా ఆస్తి పన్నుకు సమానమైన 10 శాతం జరిమానా అదనంగా విధించబడుతుంది.

ఉపయోగంలో ఉన్న ఈఆర్‌పీ మాడ్యూల్‌లో జరిమానా నిబంధనలు చేర్చబడలేదని మేము గమనించాము. పట్టణ స్థానిక సంస్థలు ఆస్తి పన్నును అంచనా వేసేటప్పుడు జరిమానాలు విధించలేవు మరియు సంబంధిత పట్టణ స్థానిక సంస్థల యొక్క డిమాండ్, వసూలు మరియు బ్యాలెన్సుల (డీసీబీ) యథార్థ స్థితిని చూపలేవు.

శాఖ నిర్దిష్ట సమాధానమేదీ అందజేయలేదు.

## 4.2 భవన నిర్మాణ అనుమతులు

ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 381(4) & (5) మరియు ఏపీఎం చట్టంలోని సెక్షన్ 209 & 210 ప్రకారం భవనాన్ని నిర్మించాలని లేదా స్థాపించాలని లేదా దానికి అదనంగా/మార్పు చేయాలని భావించే ప్రతి వ్యక్తి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 622(2), ఏపీఎం చట్టంలోని సెక్షన్ 344(2) ప్రకారం, నగరపాలక సంస్థ మరియు పురపాలక సంఘం/నగర పంచాయితీ నిర్ణయించిన రుసుమును వసూలు చేసిన తర్వాత అనుమతి ఇవ్వబడుతుంది. రాష్ట్రంలో భవనాల నిర్మాణానికి ఏకరీతి నిబంధనలను తీసుకురావడానికి మునుపటి భవన నియమాలు 2012[51]ని సవరిస్తూ 2017 మార్చ్‌లో ఆంధ్రప్రదేశ్ భవన నియమాలు, 2017 ద్వారా సమగ్ర భవన నియమాలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది.

ఇ-గవర్నెన్స్‌ను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో, సమగ్ర ఆన్‌లైన్ భవన అనుమతి, నిర్వహణ వ్యవస్థ (ఓబీపీఎంఎస్) 2017 మార్చ్‌లో ప్రవేశపెట్టబడింది. తదనంతరం, భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం పట్టణ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థలు/సీఆర్‌డీఏ మరియు గ్రామ పంచాయతీలకు అధికారాలను అప్పగించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు[52] జారీ చేసింది. 2012 ఏప్రిల్‌లో జారీ చేయబడిన మునుపటి భవన నిబంధనలను సవరించడం మరియు ఓబీపీఎంఎస్‌లో సంస్కరణల అమలు కోసం (2020 అక్టోబర్)[53] ఉత్తర్వులు జారీ చేశారు.

భవన నిర్మాణ అనుమతి ఛార్జీలను వసూలు చేయడానికి మరియు భవన నిర్మాణ అనుమతులను జారీచేసే అధికారం పట్టణ స్థానిక సంస్థలకు ఉన్నప్పటికీ, అధిక ఎత్తుగల భవనాల & సమూహ అభివృద్ధి పథకాల కోసం భవన అనుమతికి సంబంధించిన అధికారాలు, అభివృద్ధి ఖర్చులు మరియు ఇతర ఖర్చులు విధించడం మరియు వసూలు చేయడం[54], మినహాయింపులు మొదలైన వాటికి సంబంధించిన అధికారాలను, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయని గమనించబడింది. 2019-20 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పట్టణాభివృద్ధి సంస్థలు/సీఆర్‌డీఏ/ఎంఆర్‌డీఏలు అధిక ఎత్తుగల భవనాల అభివృద్ధి రుసుములు మరియు ఇతర రుసుముల క్రింద ₹ 5.97 కోట్లను పొందాయని, వాటి సొంత వనరులలో భాగమైనప్పటికీ పట్టణ స్థానిక సంస్థలు ఈ ఆదాయాన్ని కోల్పోయాయని కూడా గమనించబడింది. ఈ అధిక ఎత్తుగల భవనాలకు అన్ని పౌర సదుపాయాలు పట్టణ స్థానిక సంస్థల ద్వారా మాత్రమే అందించబడుతున్నాయి.

ఇంకా, మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో భవన అనుమతుల జారీలో క్రింది లోపాలు గమనించబడ్డాయి:

(i) అభివృద్ధి నియంత్రణ సమూహం కోసం (భవన అనుమతులు, లేఅవుట్ అనుమతులు మొదలైన వాటి కోసం) సంబంధిత స్థానిక సంస్థలు మరియు అధికారంలో పనిచేస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం

---

51 జీఓఎంఎస్ సంఖ్య 168 ఎంఏ&యూడీ(ఎం) విభాగం తేదీ 07/04/2012

52 జీఓఎంఎస్ సంఖ్య 62 తేదీ 27/03/2015, జీఓఎంఎస్ సంఖ్య 443 తేదీ 18/12/2017, జీఓఎంఎస్ సంఖ్య 49 తేదీ 01/02/2018 ప్రకారం

53 జీఓఎంఎస్ సంఖ్య 179 తేదీ 01/10/20 ప్రకారం

54 పచ్చదన రుసుము, నగర స్థాయి మౌలిక వసతుల ప్రభావ రుసుము, ఆవాస రుసుము, బహిరంగ ప్రదేశ రుసుము

(2015 మార్చి)[55] అధికారాలను అప్పగించింది. తదనుగుణంగా, రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ (సీఆర్‌డీఏ) పరిధిలోకి వచ్చే నగరపాలక సంస్థలు, అన్ని భవన నిర్మాణ అనుమతులను జారీ చేయగల సాధికారత కలిగి ఉంటాయి. సీఆర్‌డీఏ చట్టం 2020 జూలైలో[56] రద్దు చేయబడింది. సీఆర్‌డీఏ అధికార పరిధిలోకి వచ్చే ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రాంతం మరియు పట్టణాభివృద్ధి అధికార (ఏపీఎంఆర్ & యూడీఏ) చట్టం, 2016 పరిధిలోకి వస్తాయి. ఈ నియమాల ప్రకారం, ఏపీఎంఆర్ & యూడీఏ పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో భవన నిర్మాణ అనుమతుల జారీకి, పట్టణాభివృద్ధి సంస్థ/సీఆర్‌డీఏ మరియు పట్టణ స్థానిక సంస్థలకు 2017 డిసెంబర్‌లో[57] ప్రభుత్వం అధికారాలను అప్పగించింది.

అధికార బదలాయింపు ప్రకారం, గుంటూరు నగరపాలక సంస్థకు 1,000 చదరపు మీటర్ల స్థల విస్తీర్ణం వరకు మాత్రమే భవన నిర్మాణ అనుమతులు జారీ చేయగల అధికారం ఉంది మరియు 1,000 చదరపు మీటర్ల కంటే ఎక్కువ స్థలం కోసం పట్టణాభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సాధికారణ కలిగి ఉంటుంది. అయితే, తగిన అధికారం లేకపోయినా, గుంటూరు నగరపాలక సంస్థ 1,000 చ.మీ.ల కంటే ఎక్కువ స్థల విస్తీర్ణం గల భవన నిర్మాణ అనుమతులు జారీ చేసినట్లు గమనించబడింది. 2020 జూలై నుండి 2021 డిసెంబర్ వరకు నగరపాలక సంస్థ ఏడు అక్రమ అనుమతులను జారీ చేసింది. ఆ కాలంలో జారీ చేయబడిన అనుమతులపై 2022 జనవరి నాటికి ఎటువంటి ధ్రువీకరణ చర్యలు తీసుకోబడలేదు.

(ii) ఆన్‌లైన్ భవనాల అనుమతుల నిర్వహణ వ్యవస్థ (ఓబీపీఎంఎస్) ద్వారా అనుమతులు మంజూరు చేసిన తర్వాత వివిధ స్థాయిలలోని భవనాలను వివిధ స్థాయిలలోని[58] సంబంధిత పట్టణ ప్రణాళికా సిబ్బంది తనిఖీ చేయడానికి ప్రభుత్వం (2016 ఫిబ్రవరి) సమయపాలనను నిర్ణయించింది. సంబంధిత పట్టణ ప్రణాళికా సిబ్బంది, ఆన్‌లైన్ ద్వారా జారీ చేసిన భవన నిర్మాణ అనుమతులను నిర్దేశిత కాలానుసారం తనిఖీ చేసిన తర్వాత, 48 గంటల లోపు ఓబీపీఎంఎస్‌లో క్షేత్ర తనిఖీ నివేదికను సమర్పించాలి.

అయితే, భవన నిర్మాణ అనుమతులు జారీ చేసిన తర్వాత, మచ్చుకు తనిఖీ చేయబడిన 20 పట్టణ స్థానిక సంస్థలలో 2016-20 మధ్య కాలంలో పట్టణ ప్రణాళికా సిబ్బంది[59] అన్ని సందర్భాల్లోను క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించలేదని గమనించడమైనది.

(iii) అన్ని పట్టణ స్థానిక సంస్థలు మరియు పట్టణాభివృద్ధి సంస్థలలో, సంబంధిత సిబ్బంది పట్టణ ప్రణాళికా కార్యకలాపాలపై సమర్థవంతమైన పర్యవేక్షణ తనిఖీలను కలిగి ఉండటం కోసం, యాదృచ్ఛిక దస్త్రాలను ఎంచుకోవడానికి, తనిఖీ నివేదికలు అప్‌లోడ్ చేయడానికి, పర్యవేక్షణకు ఒక కేంద్రీకృత ఆన్‌లైన్ మాడ్యూల్‌ను డీటీసీపీ అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది (2020 అక్టోబర్[60]).

డీటీసీపీ వివిధ స్థాయిలలో పర్యవేక్షక తనిఖీల ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిపాదించలేదని మరియు 2022 ఫిబ్రవరి నాటికి ధ్రువీకరణ అనంతర తనిఖీలు ఆపివేసిన తర్వాత పట్టణ ప్రణాళిక సిబ్బందికి విధులను కేటాయించిందని గమనించబడింది.

---

55 జీఓఎంఎస్ సంఖ్య 62 తేదీ 27/03/15 ప్రకారం

56 2020 లో చట్టం సంఖ్య 27 ప్రకారం

57 జీఓఎంఎస్ సంఖ్య 443 తేదీ 18/12/2017 ప్రకారం

58 టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్ సీయర్(టీపీబీఓ)/టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్(టీపీఎస్)- అన్ని భవనాలు – అనుమతి లభించిన 10 రోజుల్లో మరియు ఆ తరువాత ప్రతి 30 రోజుల్లో అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ)- 300 చ.మీ. వైశాల్యం కంటే ఎక్కువ కల అన్ని భవనాలు – సిటీ ప్లానర్ (సీపీ) 3 నెలల్లో ఒక సారి – యాధృచ్చికంగా భవనాలలో 10 శాతం – 3 నెలల్లో ఒక సారి

59 సంబంధిత పట్టణ స్థానిక సంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది

60 జీఓఎంఎస్ సంఖ్య 179, తేదీ 01/10/2020 ప్రకారం

ఇంకా, అభివృద్ధి చేయబడిన కేంద్రీకృత ఆన్‌లైన్ మాడ్యూల్ వివరాలు, యాదృచ్ఛికంగా ఎంపిక చేయబడిన తనిఖీ ఫైళ్ళు, తనిఖీ నివేదికలు డీటీసీపీ ద్వారా పరిశీలన కోసం ఆడిట్ చేయడానికి అందించబడలేదు.

(iv) ఓబీపీఎంఎస్ వెబ్‌సైట్‌లో పట్టణ స్థానిక సంస్థలు జారీ చేసిన భవన నిర్మాణ అనుమతుల ధ్రువీకరణ సమయంలో, తిరుపతి మరియు గుంటూరు నగరపాలక సంస్థలలో బహిరంగ ప్రదేశ ఖర్చులు, అభివృద్ధి ఛార్జీలు లాంటి నిర్ణీత ఛార్జీలు చెల్లించకుండా డీమ్డ్ (భావించిన) అనుమతులు/భవన అనుమతులు రూపొందించినట్లు గమనించబడింది. డీమ్డ్ అనుమతులను రూపొందించిన తర్వాత పురపాలక సంస్థలు పోస్ట్ తనిఖీలను నిర్వహించనందున, ఆమోదించబడిన లేఅవుట్ ప్లాన్‌లు, భూమార్పిడి ధ్రువపత్రాలు మొదలైన వాటికి అవసరమైన పత్రాలను అందించలేదు.

ఈ విధంగా, డీమ్డ్ అనుమతుల నుండి బహిరంగ ప్రదేశ ఖర్చులను వసూలు చేయకపోవడం వల్ల నగరపాలక సంస్థలు ₹ 3.66 కోట్ల[61] ఆదాయాన్ని కోల్పోయాయి.

(v) ప్రభుత్వ ఉత్తర్వుల[62] ప్రకారం, అన్ని భవనాలకు నివాస ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని నిర్దేశించబడింది. మంజూరుచేయు అధికారి ద్వారా అటువంటి భవనానికి నివాస ధ్రువీకరణ పత్రం మంజూరు చేయబడితే తప్ప, ఏదైనా భవనం లేదా భవనంలోని కొంత భాగాన్ని ఏదైనా ప్రయోజనం కోసం ఏ వ్యక్తి ఆక్రమించకూడదు లేదా ఏ ఇతర వ్యక్తిని ఆక్రమించడానికి అనుమతించకూడదు. నివాస ధ్రువీకరణ పత్రం ఆమోదం లేదా తిరస్కరణను మంజూరు చేసే అధికారి, దరఖాస్తును స్వీకరించిన తేదీ నుండి 15 రోజుల లోపు తెలియజేయాలి లేదా అపరాధ రుసుము వసూలు చేసిన తర్వాత దానిని జారీ చేయవచ్చు.

2016-17 & 2017-18లో, మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు (18) 6,886 కేసులకు భవన నిర్మాణ అనుమతులను జారీ చేశాయి. అయితే 1,498 కేసులకు (22 శాతం) మాత్రమే నివాస ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి. నిర్మాణం పూర్తయిన వెంటనే ఆస్తిని పన్ను పరిధిలోకి తీసుకురాకపోవడానికి అవకాశం ఉంది, ఫలితంగా ఆదాయానికి నష్టము కలుగుతుంది. మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థల కోసం నిర్మాణ అనుమతులు మరియు నివాస ధ్రువీకరణ పత్రాల జారీపై పట్టణ స్థానిక సంస్థల వారీగా వివరాలు ***అనుబంధం 4.1*** లో ఇవ్వబడ్డాయి.

(vi) ఇంకా, ఆంధ్రప్రదేశ్ భవన నియమాలు, 2017లోని నియమం 33 క్రింద 'జె' క్లాజ్ ప్రకారం, నివాస ధ్రువీకరణ పత్రం సమర్పించకపోతే క్రియాత్మక/లైన్ ఏజెన్సీలు, విద్యుత్, నీరు, మురుగునీరు మొదలైనవాటిని అనుసంధానము చేయకూడదు, లేదా ప్రత్యామ్నాయంగా నివాస ధ్రువీకరణ పత్రం సమర్పించే వరకు మూడు రెట్లు సుంకం వసూలు చేయవచ్చు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అనుమతి నిర్వహణ వ్యవస్థ (ఏపీడీపీఎంఎస్) వెబ్‌సైట్ నుండి అన్ని పట్టణ స్థానిక సంస్థలు, దరఖాస్తు చేసిన తేదీ నుండి 3 సంవత్సరాల నిర్ణీత వ్యవధి పూర్తయిన తర్వాత పూర్తి చేసిన ఇళ్లను గుర్తించి సర్వే నిర్వహించలేదని, నివాస ధ్రువీకరణ పత్రం కోసం నోటీసు జారీ చేయలేదని గమనించబడింది. దీంతో పట్టణ స్థానిక సంస్థలు అనుమతులు జారీ చేసిన తర్వాత భవనాల నిర్మాణాన్ని ప్రారంభించడం, పూర్తి చేయడం వంటి వాటిని పర్యవేక్షించలేకపోయాయి. నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయని భవనాలు/ఇళ్ల నుంచి రెన్యూవల్ ఛార్జీలు వసూలు చేయకపోవడంతో ఇది నష్టానికి దారితీసింది.

భవన నిర్మాణ అనుమతుల సమస్యకు సంబంధించి పైన పేర్కొన్న లోపాలను, సరైన పట్టణ ప్రణాళిక మరియు ప్రజా భద్రత కోసం పట్టణ స్థానిక సంస్థలపై విడదీయరాని బాధ్యతను అప్పగించడం ద్వారా ప్రభుత్వం పరిష్కరించాలి.

[61] తిరుపతి నగరపాలక సంస్థ- బహిరంగ ప్రాంత ఛార్జీలతో కూడిన 11 డీమ్డ్ ఆమోదాలు ₹ 1,20,31,596 విలువ (భూమి యొక్క మార్కెట్ విలువలో 14 శాతం) (ఎంవీ ₹ 8,59,39,971 x 14 శాతం), గుంటూరు నగర పాలక సంస్థ- బహిరంగ ప్రాంత ఛార్జీలతో కూడిన 3 డీమ్డ్ ఆమోదాలు ₹ 2,45,65,639 విలువ (భూమి యొక్క మార్కెట్ విలువలో 14 శాతం) (ఎంవీ ₹ 2,45,65,639 x 14 శాతం))

[62] ఆంధ్రప్రదేశ్ భవన నియమాలు, 2017 లోని 32వ నియమం మరియు జీఓఎంఎస్ సంఖ్య 168, తేదీ 07/04/2012 లోని 26వ నియమం

ఎత్తైన భవనాల అనుమతులకు సంబంధించి రుసుము విధించడం మరియు వసూలు చేసే అధికారాలను ప్రభుత్వం కలిగి ఉందని ప్రభుత్వ శాఖ అంగీకరించింది (2022 డిసెంబర్).

## 4.3 నీటి సరఫరా

ఆర్టికల్-243డబ్ల్యూ ప్రకారం, నివాస, వాణిజ్య మరియు పారిశ్రామిక సంస్థలకు నీటి సరఫరా రాష్ట్ర ప్రభుత్వంచే అప్పగించబడిన పట్టణ స్థానిక సంస్థలకు తప్పనిసరి మరియు ముఖ్యమైన విధి. పట్టణ స్థానిక సంస్థలు తమ సొంత ఉపరితల మరియు భూగర్భ జలాలకు అదనంగా నదుల నుండి నీటిని అందుకుని వాటి పరిధిలోని పౌరులకు సరఫరా చేస్తున్నాయి. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంఓయూడీ) నిర్ణయించిన సేవా స్థాయి బెంచ్‌మార్క్‌ల (ఎస్ఎల్‌బీ) ప్రకారం మరియు 13వ మరియు 14వ ఆర్థిక సంఘాలలో సిఫార్సు చేసిన ప్రకారం, రోజువారీ ప్రాతిపదికన ఇంటింటికి నీటిని సరఫరా చేయాలి.

### (i) తలసరి నీటి సరఫరా

14వ ఆర్థిక సంఘం యొక్క ఎస్ఎల్‌బీల ప్రకారం, 100 శాతం కనెక్షన్ల కవరేజీతో పట్టణ స్థానిక సంస్థలలో 135 ఎల్‌పీసీడీ (రోజుకు తలసరి లీటరు) (అంటే, 24 గంటల నీటి సరఫరా) నీటిని సరఫరా చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం దార్శనికత ప్రకారం రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలకు సీపీహెచ్ఈఈఓ[63] మాన్యువల్ ప్రకారం @135 ఎల్‌పీసీడీ నీటి సరఫరాను అందించాలి.

మచ్చుకు తనిఖీ చేసిన అన్ని పట్టణ స్థానిక సంస్థలలో 2021 మార్చ్ వరకూ ఈ లక్ష్యం నెరవేరలేదని గమనించడమైనది. మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో 15 వాటిల్లో నీటి సరఫరా తక్కువగా[64] ఉన్నది మరియు @135 ఎల్‌పీసీడీ సాధించిన ఐదు పట్టణ స్థానిక సంస్థలలో స్వల్ప సమయంతో రోజుకొక్కసారి[65] నీటి సరఫరా జరుగుతోంది. తక్కువ వనరులు, పంపిణీ వ్యవస్థ, నిల్వ సామర్థ్యం వగైరాల వలన ఎనిమిది[66] మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో రెండు రోజులకొక్కసారి నీటి సరఫరా జరుగుతోంది.

మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో నీటి సరఫరా పరిమాణం మరియు సరఫరా చేయబడిన నీటి ఫ్రీక్వెన్సీ వివరాలు ***అనుబంధం 4.2*** లో ఇవ్వబడ్డాయి.

ఇంకా, 2017-18 లో ప్రజారోగ్యం పురపాలక ఇంజనీరింగ్ విభాగం (పీహెచ్ఎంఈడీ)[67] వివిధ గ్రాంట్ల[68] క్రింద ₹ 7,835.56 కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల ద్వారా 110 నీటి సరఫరా పనులను చేపట్టింది. అయితే, 2022 ఫిబ్రవరి నాటికి ₹ 148.40 కోట్ల వ్యయంతో 110లో ఎనిమిది మాత్రమే పూర్తయ్యాయి. ఒప్పందం విలువ ₹ 6,424.34 కోట్లు కలిగిన మిగిలిన పనులు (102) ఇంకా పూర్తి కాలేదు. ఈ పనులపై 2022 ఫిబ్రవరి నాటికి వెచ్చించిన ఖర్చు ₹ 2,270.79 కోట్లు.

### (ii) నీటి కనెక్షన్లు

పదమూడవ ఆర్థిక సంఘం (టీఎఫ్‌సీ) పట్టణ స్థానిక సంస్థలలోని గృహాలకు నీటి సరఫరా కనెక్షన్‌ల 100 శాతం కవరేజీకి సేవా స్థాయి ప్రమాణాన్ని నిర్దేశించింది. అయితే, పరీక్షించబడిన పట్టణ స్థానిక సంస్థలలో, దిగువ ***పట్టిక***

63 సెంట్రల్ పబ్లిక్ హెల్త్ అండ్ ఎన్ వైరమెంటల్ ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్

64 135 ఎల్ పీసీడీ కన్నా తక్కువ ఉన్న సరఫరా

65 ఏలూరు నగరపాలక సంస్థ, తిరుపతి నగరపాలక సంస్థ, గుంటూరు నగరపాలక సంస్థ, పెద్దాపురం పురపాలక సంఘం, పొన్నూరు పురపాలక సంఘాలలో రోజుకు రెండుసార్లు

66 తిరుపతి, ధర్మవరం, కుప్పం, బొబ్బిలి, పెడన, చిలకలూరిపేట, నందిగామ, పెనుకొండ

67 ఎంఏ&యూడీ విభాగ పాలనా నియంత్రణలో కల అనుబంధ విభాగము, రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలలో వివిధ గ్రాంటుల క్రింద నీటి సరఫరా పనులు/ప్రాజెక్టులు చేపడుతుంది

68 అమృత్, ప్లాన్ గ్రాంట్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీ ఎస్ ఆర్) మరియు ఆసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ (ఏ ఐ ఐ బీ)

*4.5* లో వివరించిన విధంగా 2021 మార్చి నాటికి 11,61,091 గృహాలలో 5,91,878 గృహాలకు (50.97 శాతం) సర్వీస్ కనెక్షన్‌లు అందించబడలేదు:

**పట్టిక 4.5: మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో అందించబడిన నీటి కనెక్షన్ల వివరాలు**

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | ఉనికిలో ఉన్న కుటుంబాల సంఖ్య | అందించబడిన కనెక్షన్‌లు | కనెక్షన్‌లు కలిగి ఉన్న గృహాల శాతం | కనెక్షన్‌లు లేని గృహాల శాతం |
|---|---|---|---|---|---|
| 1 | ఏలూరు నగరపాలక సంస్థ | 55,014 | 29,800 | 54.17 | 45.83 |
| 2 | తిరుపతి నగరపాలక సంస్థ | 9,660 | 42,942 | 43.53 | 56.47 |
| 3 | గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ | 4,83,000 | 2,51,105 | 51.99 | 48.01 |
| 4 | మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ | 48,071 | 12,841 | 26.71 | 73.29 |
| 5 | గుంటూరు నగరపాలక సంస్థ | 1,84,966 | 1,02,211 | 55.26 | 44.74 |
| 6 | తణుకు పురపాలక సంఘం | 24,408 | 5,171 | 21.19 | 78.81 |
| 7 | హిందూపురం పురపాలక సంఘం | 36,725 | 23,125 | 62.97 | 37.03 |
| 8 | తాడిపత్రి పురపాలక సంఘం | 29,800 | 16,159 | 54.22 | 45.78 |
| 9 | ధర్మవరం పురపాలక సంఘం | 31,045 | 24,316 | 78.33 | 21.67 |
| 10 | పెద్దాపురం పురపాలక సంఘం | 16,348 | 7,907 | 48.37 | 57.63 |
| 11 | చిలకలూరిపేట పురపాలక సంఘం | 36,083 | 16,067 | 44.53 | 55.47 |
| 12 | బొబ్బిలి పురపాలక సంఘం | 14,437 | 4,755 | 32.94 | 67.06 |
| 13 | పొన్నూరు పురపాలక సంఘం | 11,109 | 4,435 | 39.92 | 60.08 |
| 14 | కావలి పురపాలక సంఘం | 23,980 | 5,556 | 23.17 | 76.83 |
| 15 | పాలకొండ పురపాలక సంఘం | 9,350 | 2,028 | 21.69 | 78.31 |
| 16 | పెడన పురపాలక సంఘం | 11,000 | 2,826 | 25.69 | 74.31 |
| 17 | నందిగామ నగర పంచాయతీ | 16,269 | 6,637 | 40.80 | 59.20 |
| 18 | అద్దంకి నగర పంచాయతీ | 10,272 | 4,780 | 46.53 | 53.47 |
| 19 | కుప్పం నగర పంచాయతీ | 12,937 | 2,729 | 21.09 | 78.91 |
| 20 | పెనుకొండ నగర పంచాయతీ | 7,617 | 3,823 | 50.19 | 49.81 |
| | **మొత్తం** | **11,61,091** | **5,69,213** | **49.03** | **50.97** |

### (iii) నీటి మీటర్లు అమర్చడం

భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా నిర్ణయించబడిన సేవా స్థాయి ప్రమాణాల (ఎస్ఎల్‌బి) ప్రకారం, 13వ మరియు 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం, 100 శాతం నీటి కనెక్షన్లకు మీటర్లు అమర్చాలి. వృధాను తగ్గించడానికి మరియు నీటి ఆర్థిక ధరను నిర్వహించడానికి నీటి సరఫరా యొక్క మీటరింగ్[69] అవసరం. అయితే, మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు 7,453[70] కనెక్షన్లకు మాత్రమే మీటర్లను అమర్చాయి, అంటే 5,69,213 సర్వీస్ కనెక్షన్లలో ఒక శాతం.

ఆ విధంగా, వృధాను తగ్గించటం, సరైన పరిమాణాన్ని లెక్కించటం, నీటికి సరైన ధరను నిర్ణయించటం సాధ్యపడలేదు.

69 ఆపరేషన్ మరియు నిర్వహణ మాన్యువల్ లోని పేరా 1.2.2 ప్రకారం

70 వాణిజ్య కనెక్షన్లు/అపార్టుమెంట్ల కోసం

### (iv) నీటి సరఫరా కార్యక్రమం మరియు నిర్వహణ ఖర్చు

మండలి తీర్మానాలను పొందడం ద్వారా పట్టణ స్థానిక సంస్థలు నెలవారీ నీటి ఛార్జీలను నిర్ణయించాయి. సీపీహెచ్ఈఈఓ మాన్యువల్[71] ప్రకారం, 2016-21 కాలంలో నీటి ఛార్జీలు, కార్యక్రమం మరియు నిర్వహణ (ఓ&ఎం) ఖర్చులను కూడి ఉండాలి. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు[72] నీటి సరఫరా ఓ&ఎం కోసం ₹ 289.22 కోట్ల వ్యయం చేశాయి. దీనికి విరుద్ధంగా, ₹ 137.33 కోట్లు తక్కువగా ₹ 151.89 కోట్లు మాత్రమే నీటి రుసుములు వసూలయ్యాయి. నీటి ఛార్జీలు సవరించటానికి పట్టణ స్థానిక సంస్థ ఎటువంటి సమీక్ష చేపట్టలేదు.

### (v) నీటి తనిఖీ మరియు శక్తి తనిఖీ

భారత ప్రభుత్వం 2012లో జాతీయ నీటి విధానాన్ని సవరించింది. జాతీయ నీటి విధానంలోని పేరా 11.3 ప్రకారం పట్టణ గృహ నీటి వ్యవస్థలు నీటి లెక్కలు మరియు నీటి తనిఖీ నివేదికలను సేకరించి ప్రచురించాల్సిన అవసరం ఉంది. సామాజిక సమస్యలను పరిగణనలోకి తీసుకుని లీకేజీలు, దొంగతనాలను తగ్గించాలి.

నీటి సరఫరాలో లీకేజీలు, దొంగతనాలు గుర్తించడానికి మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు నీటి తనిఖీలు[73] చేపట్టలేదు. అదనంగా, విద్యత్ వినియోగ క్రమబదీకరణ మరియు విద్యుత్ ఖర్చుల తగ్గింపుకు అవసరమైన చర్యల గుర్తింపునకై, నీటి సరఫరా పథకం[74] యొక్క శక్తి తనిఖీ కూడా అన్ని పట్టణ స్థానిక సంస్థలు చేపట్టలేదు.

శాఖ ఈ పరిశీలనను 2022 డిసెంబర్‌లో అంగీకరించింది.

## 4.4 ఘన వ్యర్థాల నిర్వహణ

ఘన వ్యర్థాల నిర్వహణార్థం నిబంధన 2016 (ఎస్‌డబ్ల్యూఎం నిబంధనలు 2016) ను సవరించి రాష్ట్ర ప్రభుత్వం (2017 సెప్టెంబర్) రాష్ట్ర స్థాయి సలహా సంఘం (ఎస్ఎల్ఏబీ)ని ఏర్పాటు చేసి, రాష్ట్రంలో పారిశుద్ధ్య విధానాన్ని మరియు అమలు చేసే విధానాన్ని రూపొందించింది.

పట్టణ స్థానిక సంస్థలు, ఎస్‌డబ్ల్యూఎం నిబంధనలు, 2016ను అనుసరించి పట్టణాలు/నగరాలలో ఘన వ్యర్థాల నిర్వహణ చేయవలసి ఉన్నది. ఈ నిబంధనలు, పట్టణ స్థానిక సంస్థలు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ఆసుపత్రులు, పరిశ్రమలు మొదలైన వివిధ శాఖలు/ఏజెన్సీలలో ఘన వ్యర్థాల నిర్వహణకు నిర్దిష్టమైన బాధ్యతలను తెలియజేశాయి. ఇంకా, ప్రతి పట్టణ స్థానిక సంస్థ ఈ ప్రకటన[75] విడుదలైన ఆరు నెలల లోపు ఎస్‌డబ్ల్యూఎం ప్రణాళిక రూపొందించాలి.

కాని, పరీక్షించిన 20 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం ఐదు[76] మాత్రమే 2021 డిసెంబర్ నాటికి వ్యర్థ నిర్వహణ ప్రణాళికలు సిద్ధం చేశాయి.

ఎస్‌డబ్ల్యూఎం ప్రణాళిక లేకపోవడం వల్ల వ్యర్థ నిర్వహణ ప్రణాళికలు మరియు అమలుపై మరియు పనిచేసే పద్ధతులపై ప్రభావం పడుతుంది. ఎలాగంటే ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించుట మరియు చెత్తను వేరుచేయుట, వ్యర్థాలను పోగుచేసే వారికి శిక్షణ, వినియోగదారుల వద్ద చార్జీల వసూలు, వ్యర్థాల సేకరణలో స్వయం సేవా సంఘాలను కలుపుకొనిపోవటం మొదలగునవి.

---

71 పేరా సంఖ్య 2.6.11

72 విశాఖపట్నం నగరపాలక సంస్థ సమాచారం అందించలేదు, రెండు పట్టణ స్థానిక సంస్థలు పొన్నూరు & పెనుకొండలో మాన్యువల్ ప్రకారం వసూలు చేయబడ్డాయి

73 ఓ&ఎం మాన్యువల్ అధ్యాయం 15 ప్రకారం మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓఆర్‌టీ 147 తేది 24/03/2016)

74 ఓ&ఎం మాన్యువల్ పేరా 16.1 ప్రకారం మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓఆర్‌టీ 147 తేది 24/03/2016)

75 అన్ని పట్టణ స్థానిక సంస్థలు ఎస్‌డబ్ల్యూఎం నిబంధనలు 2016 ప్రకారం తక్షణమే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

76 తిరుపతి, బొబ్బిలి, పెద్దాపురం, పెడన మరియు పొన్నూరు

### 4.4.1 చెత్త/వ్యర్థాల సేకరణ నిమిత్తమై యూజర్ ఛార్జీలు వసూలు చేయకపోవుట

ఎస్‌డబ్ల్యూఎం 2016లో నిబంధన 15(ఎఫ్), చెత్తను ప్రోది చేసేవారి వద్ద నుండి యూజర్ ఛార్జీలు వసూలు చేసుకొనుటకు పట్టణ స్థానిక సంస్థలకు అధికారం ఇచ్చింది. కాని, పరీక్షించిన 20 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం 13[77] మాత్రమే చెత్త ప్రోది చేసేవారి నుండి యూజర్ ఛార్జీలు వసూలు చేశాయి.

ఈ పరిశీలనను శాఖ అంగీకరించింది (2022 డిసెంబర్). కాని కొన్ని పట్టణ స్థానిక సంస్థలు యూజర్ ఛార్జీలను 2020 అక్టోబర్ నుండి వసూలు చేస్తున్నట్లు తెలిపింది.

### 4.4.2 చెత్తను వేరుచేయుట మరియు సేకరణ

పట్టణ స్థానిక సంస్థలు ప్రతి ఇంటి నుండి వేరుచేసిన ఘన వ్యర్థాలను సేకరించాలి. ప్రకటన విడుదలైన ఒక సంవత్సరము లోపల ఉప చట్టాలలో పేర్కొన్న నిబంధనలను రూపొందించుకొని సమయానుసారంగా అమలు జరపాలి.

మా పరిశీలనలు –

- పరీక్షించిన అన్ని పట్టణ స్థానిక సంస్థలలో 100 శాతం ప్రతి ఇంటి నుండి వ్యర్థాల సేకరణ లక్ష్యం సాధించారు.
- నియమం 15(హెచ్) ప్రకారం, తొమ్మిది[78] పరీక్షించిన పట్టణ స్థానిక సంస్థలలో మూలాల వద్దే ఘన వ్యర్థాల విభజన జరిగింది.
- నోటిఫికేషన్ తేది (2016 ఏప్రిల్) నుండి ఒక సంవత్సరం లోపు ఎస్‌డబ్ల్యూఎం నియమాలు, 2016 యొక్క నిబంధనలను అన్వయిస్తూ స్థానిక అధికారి ఉప-చట్టాలు రూపొందించాలి. కాని, మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం తొమ్మిది[79] మాత్రమే ఉప-చట్టాలను (నియమం 15ఈ) రూపొందించాయి.
- నియమం 15(జెడ్ఎఫ్) ఉప-చట్టాలను రూపొందించుట మరియు ఉప-చట్టాల ప్రకారం అధికారులకు అధికారాల బదలాయింపు ద్వారా ఘటనా స్థలం వద్దనే చెత్తను వేసిన వ్యక్తి వద్ద జరిమానా వసూలు చేయుట లేక నియమాలను ఉల్లంఘించిన ఘటనా స్థలం వద్ద జరిమానాలు వసూలు చేయాలి. కేవలం 10[80] పట్టణ స్థానిక సంస్థలు మాత్రమే నిబంధనలను సవరించి జరిమానాలు వసూలు మరియు నియమాలు ఉల్లంఘించిన వారి మీద చర్యలు తీసుకొంది.

### 4.4.3 నిల్వ మరియు రవాణా

ఘన వ్యర్థ నిర్వహణా నియమాలు, 2016 (నియమం 15-హెచ్) ప్రకారం, (i) స్థానిక సంస్థలు వ్యర్థాల సేకరణా కేంద్రాలు లేదా వ్యర్థాల నుంచి పునర్వినియోగానికి వీలున్న సామగ్రి ఏరివేతకు మరియు వాటిని క్రమబద్ధీకరించడానికి తగిన జాగాతో ద్వితీయ శ్రేణి నిల్వ కేంద్రాలు ఏర్పాటుచేయాలి. ప్రమాదకర గృహ వ్యర్థాల జమకు వ్యర్థాల సేకరణా కేంద్రాలు ఏర్పాటుచేసి, గృహస్థులు ప్రమాదకర గృహ వ్యర్థాలను ఆయా కేంద్రాల్లో జమచేసేలా నిర్దేశించాలి. (ii) ప్రమాదకర గృహ వ్యర్థాల సేకరణా కేంద్రాల ఏర్పాటు (నియమం 15-ఐ), వ్యర్థాల సురక్షిత నిల్వ మరియు వ్యర్థాల నిర్మూలనా కేంద్రాలకు వాటి తరలింపు ఏర్పాట్లు చేయాలి. మేము పరిశీలించినది ఏమనగా–

[77] తిరుపతి, మంగళగిరి, తాడేపల్లి, హిందూపురం, తాడిపత్రి, బొబ్బిలి, పెద్దాపురం, తణుకు, పెడన, చిలకలూరుపేట, పొన్నూరు, కావలి, పాలకొండ మరియు నందిగామ.

[78] తిరుపతి, మంగళగిరి-తాడేపల్లి, హిందూపురం, తాడిపత్రి, బొబ్బిలి, చిలకలూరిపేట, పొన్నూరు, కావలి మరియు నందిగామ

[79] తిరుపతి, మంగళగిరి-తాడేపల్లి, ధర్మవరం, బొబ్బిలి, పెద్దాపురం, తణుకు, పెడన, పొన్నూరు మరియు కావలి

[80] తిరుపతి, గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి, బొబ్బిలి, పెద్దాపురం, పెడన, తణుకు, చిలకలూరిపేట, పొన్నూరు మరియు కావలి

- వ్యర్థాల సేకరణా కేంద్రాల (ఎంఆర్ఎఫ్) నుండి కాగితం, ప్లాస్టిక్, లోహాలు, గాజు సామాన్లు, వస్త్రాలు మొదలైన వేరుచేయబడిన పునర్వినియోగ యోగ్యమైన వ్యర్థాలను సేకరించడానికి, క్రమబద్ధీకరించడానికి రాష్ట్రంలోని 71 పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థాల సేకరణా కేంద్రాలు స్థాపించబడ్డాయి.

  ఇంకా, మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో, కేవలం తొమ్మిది[81] పట్టణ స్థానిక సంస్థలలో మాత్రమే వ్యర్థాల సేకరణా కేంద్రాలను లేదా పునర్వినియోగ యోగ్యమైన వ్యర్థాలను సేకరించడానికి, క్రమబద్ధీకరించడానికి తగినంత స్థలంతో ద్వితీయ శ్రేణి నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేశాయి.

- మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం ఆరు[82] మాత్రమే ప్రమాదకర గృహ వ్యర్థాల నిర్మూలనా కేంద్రాలను స్థాపించాయి (నియమం 15ఐ).

- మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం ఆరు[83] మాత్రమే నివాస మరియు నివాసేతర సంస్థల నుండి వ్యర్థాలను నిల్వ చేయడానికి మధ్యంతర నిల్వ కేంద్రాలు/తరలింపు కేంద్రాలను కలిగి ఉన్నాయి. తత్ఫలితంగా, 14 పట్టణ స్థానిక సంస్థలు బయో డిగ్రేడబుల్ మరియు నాన్-బయో డిగ్రేడబుల్ వ్యర్థాలను వేరుచేయకుండా మరియు నియమం 15(క్యూ) ప్రకారం తప్పనిసరైన సురక్షిత నిల్వ, తరలింపులను నిర్ధారించుకోకుండా ఘన వ్యర్థాలను తరలిస్తున్నాయి.

- నియమం 15(ఎక్స్) ప్రకారం, వార్షిక బడ్జెట్‌లో మూలధన పెట్టుబడులు అలాగే ఘన వ్యర్థాల నిర్వహణా కార్యకలాపాలకు తగిన నిధులు, ఘన వ్యర్థాల నిర్వహణ మరియు ఇతర తప్పనిసరి విధులకు అవసరమైన నిధుల అవసరాన్ని తీర్చిన తరువాత మాత్రమే స్థానిక సంస్థ యొక్క విచక్షణాపరమైన విధులకు నిధులు కేటాయించబడతాయి. కాని, మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో ఎనిమిది[84] మాత్రమే ఘన వ్యర్థాల నిర్వహణ కోసం నిధులు కేటాయించాయి.

### 4.4.4 శుద్ధి చేయుట మరియు తొలగింపు

16సి నియమం ప్రకారం, ఘన వ్యర్థాల ప్రక్రియలు/పునర్వినియోగం/శుద్ధి చేయుట/తొలగింపుల అధికారం పొందడం కోసం పట్టణ స్థానిక సంస్థలు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) కి ఫారమ్-I లో దరఖాస్తును సమర్పించవలసియున్నది.

కాని, రాష్ట్రంలోని అన్ని 123 పట్టణ స్థానిక సంస్థలు ఏపీపీసీబీ నుండి ఘన వ్యర్థాలను శుద్ధి చేయడానికి, పారవేయడానికి అధికారమునకై దరఖాస్తులు చేసుకోలేదు.

- నియమం 15(ఎం) ఎస్‌డబ్ల్యూఎం నియమానుసారంగా, పట్టణ స్థానిక సంస్థలు పరిశుభ్రత కోసం పండ్లు, కూరగాయలు, పూలు, మాంసం, కోళ్ళు, మరియు చేపల సంతల నుండి రోజు వారీగా వ్యర్థాలను సేకరించాలి. వికేంద్రీకృత కాంపోస్టు కేంద్రం లేక బయో-మీథనేషన్ ప్లాంటు సరైన ప్రదేశంలో మార్కెట్లు లేక మార్కెట్ల దగ్గరలో ఏర్పాటు చేయాల్సింది. అయితే, మచ్చుకు తనిఖీ చేయబడిన 20 పట్టణ స్థానిక సంస్థలలో తొమ్మిది[85] మాత్రమే మార్కెట్ల పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత కోసం కాంపోస్టు లేక బయో-మీథనేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశాయి.

- నియమం 15(వి) ప్రకారం, నిర్మాణ సౌకర్యాలు, ప్రక్రియ మరియు ఘన వ్యర్థాల నిర్వాహణ సౌకర్యాలు మరియు అనుబంధిత సౌకర్యాలు స్వయంగానైన లేక ప్రైవేటు రంగ భాగస్వామ్యంతో లేక ఏదైనా ఏజెన్సీని వివిధ

---

81 తిరుపతి, మంగళగిరి-తాడేపల్లి, హిందూపురం, తాడిపత్రి, బొబ్బిలి, చిలకలూరిపేట, పొన్నూరు, కావలి మరియు నందిగామ

82 తిరుపతి, గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి, బొబ్బిలి, తణుకు మరియు చిలకలూరిపేట

83 తిరుపతి, గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి, బొబ్బిలి, చిలకలూరిపేట మరియు పొన్నూరు

84 తిరుపతి, మంగళగిరి-తాడేపల్లి, బొబ్బిలి, తణుకు, చిలకలూరిపేట, పొన్నూరు, కావలి మరియు అద్దంకి

85 తిరుపతి, గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి, హిందూపురం, తాడిపత్రి, బొబ్బిలి, తణుకు, పొన్నూరు మరియు నందిగామ

కంపోనెంట్లు/సదుపాయాలను అత్యంత ఉన్నతంగా వాడుకుంటూ తగు సాంకేతిక పరిజ్ఞానాలతో[86] ఘన వ్యర్థ పదార్థాలను నిర్వహణ జరపాలి. తక్కువ తరలింపు ఖర్చు, ప్రకృతిపై ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని వికేంద్రీకృత ప్రక్రియలకు[87] ప్రాధాన్యమివ్వాలి.

శాఖ 2021 సెప్టెంబర్ నాటికి వ్యర్థాల నుండి విద్యుత్తు ఉత్పత్తి చేసే రెండు కేంద్రాలు[88] నిర్మాణంలో ఉన్నట్లు తెలిపింది. రాష్ట్రంలో 2022 మార్చ్ నాటికి తడి వ్యర్థాల క్రమబద్ధీకరణ ద్వారా కంపోస్టు తయారుచేసే 32 కేంద్రాలను ఏర్పాటు చేశామని, 16 కేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయని, 72 కేంద్రాలు టెండరు దశలో ఉన్నాయని తెలిపింది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో మా పరిశీలనలు ఏమంటే, ఐదు[89] పట్టణ స్థానిక సంస్థలు వ్యర్థాన్ని వర్మి కంపోస్టుగా తయారు చేస్తున్నాయి.

- పారిశుద్ధ్య పాలసీ మరియు స్ట్రాటజీ నియమం 9 ప్రకారం, 123 పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థాల నివారణ ప్రక్రియ కోసం 128 వ్యర్థాలు పడవేసే స్థలాలను గుర్తిస్తే, వాటిలో రెండు[90] మాత్రమే 2022 మార్చ్ నాటికి పూర్తయ్యాయి. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సమాధానమిస్తూ మిగిలిన వాటిని స్వచ్ఛభారత్ మిషన్ 2వ దశలో చేపడతామని తెలిపారు.

### 4.4.5 శిక్షణ కార్యక్రమాలు

ఎస్‌డబ్ల్యూఎం నియమాలలోని నియమం 15(ఎల్) ప్రకారం, వ్యర్థాలను సేకరించేవారికి, వ్యర్థాలను పోగుచేసేవారికి ఘన వ్యర్థాల నిర్వహణ మీద శిక్షణ ఇవ్వవలసి ఉన్నది. మేము మచ్చుకు తనిఖీ చేసిన 11[91] పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థాలను సేకరణ చేసేవారికి మరియు వ్యర్థాలను పోగుచేసేవారికి శిక్షణ ఇవ్వడం జరిగింది.

- రాష్ట్ర పారిశుద్ధ్య వ్యూహం (ఎస్ఎస్ఎస్) ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో ఎస్ఎస్ఎస్ అమలు జరుపుటలో తోడ్పాటు, అంకిత భావంతో పనిచేసే, నైపుణ్యం గల శిక్షకుల అవసరం రాష్ట్ర శాఖలకు మరియు పట్టణ స్థానిక సంస్థలకు చాలా ఉంది. ఎంఓయూడీ వారిచ్చే నిధుల సౌలభ్యాన్ని వీలైనంత ఎక్కువ పొంది, రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పట్టణాభివృద్ధి శిక్షణా కేంద్రం (ఎస్ఐయూడీ) ఏర్పాటుకు వినియోగించాలి.

  కాని, పట్టణ స్థానిక సంస్థల శిక్షణా అవసరాల కొరకు ఎస్ఐయూడీ ఏర్పాటు చేయలేదు.

- శిక్షణ మరియు ప్రావీణ్య పెంపుదల కార్యక్రమాలు కొరకు జాతీయ శిక్షణ పాలసీ 12 (ఎన్‌టిపి) వారి సిఫారసు మేరకు ప్రత్యేకించిన నిధులు కేటాయించాలి. ఎంఏ & యూడీ మరియు పట్టణ స్థానిక సంస్థలు వారి జీతాల బడ్జెట్ నుండి 2.5 శాతం శిక్షణ కొరకు వేరుగా ఏర్పాటు చేస్తాయి.

శిక్షణ కొరకు మరియు నైపుణ్యాల అభివృద్ధి కొరకు ప్రత్యేకించిన నిధులు ప్రభుత్వం అందజేయలేదని ఆడిట్ గమనించడమైనది.

కావున, వ్యర్థాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం/ఎంఏ&యూడీ శాఖ పాలసీ మరియు వ్యూహ రచనలో కీలక పాత్ర పోషిస్తాయి. మరియు రాష్ట్ర ప్రభుత్వం/ఎంఏ&యూడీ వారి ఆధ్వర్యంలో పట్టణ స్థానిక సంస్థలు వివిధ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఏర్పాటు పట్టణ స్థానిక సంస్థల స్వయంపాలనను తగ్గిస్తున్నాయి.

---

86 ఎప్పటికప్పుడు పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ జారీచేస్తున్న మార్గదర్శకాలు మరియు కేంద్ర కాలుష్య నివారణ మండలి వారి ప్రమాణాలు.

87 ఎలాగంటే ఎ) బయో–మీథనేషన్, సూక్ష్మజీవ/ఎరువు, వర్మి కంపోస్టు, ఎనరోబిక్ జీవ ప్రక్రియ లేక ఇతర సరైన ప్రక్రియలు జీవ సమతుల్యత జీవ వ్యర్థాలు, బి) వ్యర్థాల నుండి విద్యుత్తు, వ్యర్థాల నుండి ఇంధన ఉత్పాదన లేక విద్యుత్తు ప్లాంట్ల కొరకు పశువుల వ్యర్థాలు లేక సిమెంటు బట్టీల కొరకు

88 విశాఖపట్నం వద్ద, 2021 నవంబర్‌లో స్థాపించారు మరియు 2021 అక్టోబర్ లో గుంటూరు వద్ద స్థాపనకు ప్రస్థావించారు

89 తిరుపతి, గుంటూరు, బొబ్బిలి, చిలకలూరుపేట మరియు పొన్నూరు

90 విజయవాడ మరియు తిరుపతి వద్ద

91 తిరుపతి, గుంటూరు, మంగళగిరి–తాడేపల్లి, హిందూపురం, బొబ్బిలి, పెద్దాపురం, పెడన, పొన్నూరు, కావలి, పాలకొండ మరియు అద్దంకి

శాఖ ఖచ్చితమైన సమాధానం తెలపలేదు.

## 4.5 పౌర సౌకర్యాలు

### 4.5.1 వీధి దీపాలు

వీధి దీపాలు రాత్రి వేళ ట్రాఫిక్ కదలికను సురక్షితం మరియు సులభతరం చేస్తాయి. వెలుగు యొక్క స్థాయి మరియు రకాలు అనేవి వీధిలోని రాకపోకలు, ట్రాఫిక్ పరిమాణంపై అనగా వాహనాలు మరియు పాదచారులపై ఆధారపడుతుంది.

ఏపీఎం చట్టం, 146 సెక్షన్ నిర్దేశించినట్లు, తమ ఆధీనంలోని నిధుల వినియోగ పరిమితి మేరకు కౌన్సిల్ అవసరం అనుకున్న మేర వీధుల్లో వెలుగు కోసం దీపాలను ఇతర పనులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఏపీఎంసీ చట్టంలో సెక్షన్ 424 ప్రకారం, కమీషనర్ పురవీధులలో వీధి దీపాల ఏర్పాటుపై తగు విధమైన చర్యలు తీసుకుంటారు.

మా పరిశీలనలలో –

(i) భారతీయ ప్రమాణాల వేదిక (బీఐఎస్) సూత్రాల ప్రకారం, వీధి దీపాల ఏర్పాటు రహదారులపైన ట్రాఫిక్ సాంద్రత మీద వర్గీకరించారు[92]. కాని మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో ఐదింట[93] రహదారులను బీఐఎస్ ప్రకారం వర్గీకరించారు మరియు అన్ని 20 పట్టణ స్థానిక సంస్థలలో వీధి దీపాల కొరకు పట్టణాభివృద్ధి ప్రణాళిక (సీడీపీ) లు తయారు చేయలేదు.

(ii) ఎల్ఈడీ వీధి దీపాల పథకం – ప్రకాశవంతమైన వీధులకు సమర్ధవంతమైన చర్యల లక్ష్యంగా (2015 ఫిబ్రవరి) రాష్ట్ర ప్రభుత్వం మెస్సర్స్ ఎనర్జీ ఎఫిసియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) ద్వారా అన్ని మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో[94] ఇప్పటికే ఉన్న వీధి దీపాలను ఎల్ఈడీ[95] ఆధారిత వీధి దీపాల వ్యవస్థతో భర్తీ చేయాలని నిర్ణయించింది.

మెస్సర్స్ ఈఈఎస్ఎల్ తో ఒప్పందానికి ప్రామాణిక నమూనా అనుసరించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించింది. ఈఈఎస్ఎల్ తో ఒప్పందం ప్రకారం, ఎల్ఈడీ దీపాలను అమర్చిన తరువాత ప్రస్తుత వినియోగం 50 శాతం తగ్గాలి. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఎల్ఈడీ వీధి దీపాల పథకానికి సంబంధించిన పనులు 6–41 నెలల ఆలస్యంగా పూర్తయ్యాయి. అయితే, 2016 నవంబరులో పనులు పూర్తయిన ఏలూరు నగరపాలక సంస్థలో[96] ఎల్ఈడీ దీపాల ఏర్పాటుకు ముందు, ఆ తరువాత వచ్చిన బిల్లుల ప్రకారం, వీధి దీపాల వినియోగ ఖర్చును పోల్చి చూడగా, ఇంధన వినియోగం తగ్గలేదని తేలింది. ఎల్ఈడీ దీపాల ఏర్పాటుకు ముందు 2016 అక్టోబరులో వీధి దీపాల వినియోగపు ఖర్చు ₹ 6,34,822 మరియు ఎల్ఈడీ దీపాలను అమర్చిన తరువాత 2017 జనవరిలో ₹ 7,76,686. అలాగే ఇతర మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో కూడా, విద్యుత్ ఖర్చుల చెల్లింపు తగ్గలేదు. దీంతో, వీధి దీపాల సామర్ధ్యం పెంపునకు చేపట్టిన చర్యలు ఆశించిన స్థాయిలో ఫలించలేదు.

ఇంకా, ఈఈఎస్ఎల్ తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, పట్టణ స్థానిక సంస్థలు 50 శాతం కంటే తక్కువ శక్తి వినియోగ శాతాన్ని చేరుకోనందుకు జరిమానా విధించలేదు.

---

92 గ్రూప్ ఎ–మెయిన్ రోడ్లు, గ్రూపు బి–ద్వితీయ రహదారులు, గ్రూప్ సి–వర్గీకరించని రహదారులు, గ్రూప్ డి–వంతెనలు మరియు ఫ్లై ఓవర్లు, గ్రూప్ ఇ–పట్టణ మరియు నగర కేంద్రాలు, గ్రూప్ ఎఫ్–ప్రత్యేక అవసరాల కొరకు రహదారులు

93 తిరుపతి, కుప్పం, బొబ్బిలి, తణుకు మరియు అద్దంకి

94 మచ్చు తనిఖీ చేసిన నగరపాలక సంస్థలు మరియు పురపాలక సంఘాలు ఎల్ఈడీ దీపాలు స్వయంగా ఏర్పాటు చేసుకున్న తణుకు, తాడిపత్రి మినహాయించి

95 లైట్ ఎమిటింగ్ డయోడు

96 7,230 అనవాయితీగా ఉన్న దీపాల స్థానంలో 7,230 ఎల్ఈడీ దీపాల ఏర్పాటు

(iii) ఒప్పందంలోని 9(iv) షరతు ప్రకారం, ఈఈఎస్ఎల్ ప్రస్తుతం ఉన్న శక్తి వినియోగంలో కనీసం 50 శాతం ఇంధన ఆదాకు హామీ ఇచ్చింది. ఈ శక్తి వినియోగం తగ్గింపు మొత్తం ఒప్పంద కాల వ్యవధిలో ప్రతి ఏడాదీ ఈఈఎస్ఎల్ మరియు సంబంధిత పట్టణ స్థానిక సంస్థచే నియమించబడిన స్వతంత్ర ఏజెన్సీ ద్వారా ధ్రువీకరించాలి.

అయితే, మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో పథకం పూర్తయిన తర్వాత కూడా శక్తి వినియోగంలో తగ్గింపును ధ్రువీకరించడానికి స్వతంత్ర ఏజెన్సీని నియమించడానికి ఎటువంటి చర్య తీసుకోలేదు.

### 4.5.2 వాహనాలు నిలుపు ప్రదేశాలు

ఏపీఎంసీ చట్టం సెక్షన్ 115(40) ప్రకారం పురపాలక సంస్థలు మోటారు వాహనాలు లోపాటు ఎటువంటి వాహనామైన పెట్టుకొనే ప్రదేశాలు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజా లాండింగ్ ప్రదేశాల్ని ఏర్పరచి, వాటి వినియోగంపై రుసుము వసూలు చేయాలి. ఏపీఎం చట్టం ప్రకారం పార్కింగ్ ప్రదేశాల కొరకు నిబంధనలు లేవు.

ఆడిట్ గుర్తించిన ప్రకారం తిరుపతి మినహాయించి మిగిలిన అన్ని మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో పార్కింగ్ ప్రదేశాలు/ప్రజా లాండింగ్ స్థలాలు లేవు. కాగా 2016–21 కాలంలో అన్ని మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో పార్కింగ్ కోసం లేదా ప్రజా లాండింగ్ కోసం స్థలాల ఏర్పాటు కానీ గుర్తించడం కోసం కానీ ప్రణాళిక లేదని మరియు బడ్జెట్ కేటాయింపులు చేయలేదని గమనించడమైనది.

రాష్ట్రంలో పెరుగుతున్న పట్టణీకరణ వల్ల పట్టణ వీధులపై వాహనాల భారం పెరుగుతుంది, అందువలన పట్టణ స్థానిక సంస్థలలో పార్కింగ్ ప్రదేశాల అవసరం పెరుగుతుంది. తగినన్ని పార్కింగ్ సౌలభ్యాలు లేనందువల్ల ట్రాఫిక్ రద్దీ పెరిగి, జీవన ప్రమాణాలపై ప్రభావం చూపుతుంది కావున పట్టణ స్థానిక సంస్థలు తమ పరిధిలో తగు ప్రదేశాలలో పార్కింగ్ స్థలాలను గుర్తించే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.

### 4.5.3 బస్ స్టాపులు

ఎపిఎంసీ సెక్షన్ 112(30) ప్రకారం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థతో సహా రవాణా సౌకర్యాలు మరియు ప్రజా సౌలభ్యాల నిర్వాహణకు నగరపాలక సంస్థ బాధ్యత వహిస్తుంది. ప్రజలు లేదా వస్తువుల రవాణాకు లేదా ప్రభుత్వం అంచనా వేసిన మరియు నిర్ణయించిన పద్దతిలో అటువంటి ప్రయోజనానికి ఎప్పటికప్పుడు సహాయం చేస్తుంది. ఎపీఎం చట్టంలో బస్ స్టాప్‌ల నిర్మాణం మరియు నిర్వహణ కొరకు ఎటువంటి ప్రస్తావన లేదు.

20 మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో కేవలం మూడు పట్టణ స్థానిక సంస్థలలో[97] మాత్రమే బస్ స్టాపులు వారి పరిధిలో ఉన్నాయి, మిగిలిన 17 సంస్థల పరిధిలో బస్ స్టాపులు లేవని మేము గమనించాము.

### 4.5.4 ప్రజా వసతులు/సౌకర్యాలు

ఏపీఎం చట్టం, సెక్షన్ 156 ప్రకారం, సంఘం వద్ద ఉన్న నిధులతో అనుకూలమైన ప్రదేశాలలో తగినన్ని ప్రజా మరుగుదొడ్లు మరియు మూత్రశాలల ఏర్పాటు మరియు పద్ధతిగా నిర్వహణ మరియు రోజువారీ శుభ్రం చేయవలసి ఉన్నది. సెక్షన్, 156ఎ ప్రకారం మరుగుదొడ్లు మరియు మూత్రశాలల నిర్వహణ ప్రజా ఉపయోగార్థం కమీషనర్ ఎవరికైనా లైసెన్స్ జారీ చేయవచ్చును.

ఏపీఎంసీ చట్టం, సెక్షన్ 112(4) ప్రకారం కాలువలు, మురుగుకాల్వల పనులు, నీటి తొట్టెలు, మూత్రశాలలు మరియు ఇలాంటి సౌకర్యాల నిర్వాహణ మరియు ప్రక్షాళన కోసం కార్పోరేషన్ తగు ఏర్పాట్లు చేస్తుంది. కమీషనర్ ప్రజల సౌకర్యార్థం సరైన అనుకూల ప్రదేశాలను, నీటి తొట్టెలు, మరుగుదొడ్లు, మూత్రశాలలు మరియు ఇతర సామాన్య సౌకర్యాలను అందించి నిర్వహించాలి.

[97] విశాఖపట్టం (28) తణుకు (8) మరియు తిరుపతి (69)

మా పరిశీలనలు –

(i) 15 పట్టణ స్థానిక సంస్థలలో[98] ఏడింట[99] ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయలేదు. 15 పట్టణ స్థానిక సంస్థలలో ఏడింటిలో[100] ప్రజా ప్రైవీలు మరియు మూత్రశాలలు చట్టపరంగా ఏర్పాటు చేయలేదు. పట్టణ స్థానిక సంస్థలలో తొమ్మిదింటిలో[101] చట్ట ప్రకారం గుర్తించిన నీటి తొట్టెలు ఏర్పాటు చేయలేదు.

(ii) ఐదు పట్టణ స్థానిక సంస్థలు[102] వాటి పరిధిలోని ప్రజా సౌకర్యాల వివరాలను, గుర్తించిన సౌకర్యాలను ఆడిట్ తనిఖీకి అందజేయలేదు, అందుచేత చట్టపరిధిలో ఈ పట్టణ స్థానిక సంస్థలలోని ప్రజావసరాలను/వసతులను ధ్రువపరచుకోలేకపోయాము.

(iii) స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ (ఎస్ఏసీ) అనే[103] అనుబంధ సంస్థకు స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా అన్ని పట్టణ స్థానిక సంస్థలలో సాముహిక మరుగుదొడ్లు/ప్రజా స్నాన శాలలు మరియు మూత్రశాలల నిర్మాణ బాధ్యతను అప్పగించారు.

ఎస్ఏసీ, అన్ని పట్టణ స్థానిక సంస్థలలో 9,087 సామాజిక స్నాన శాలలు/మరుగుదొడ్లు మరియు 11,249 మూత్రశాలల అవసరమని అంచనా వేసింది. వాటి నిర్మాణం నిమిత్తం 2016–17 నుండి 2020–21 వరకు ₹ 123.72 కోట్ల ఖర్చును అంచనా వేసి 4,144 సామాజిక స్నాన శాలలు/ప్రజా మరుగుదొడ్లు మరియు 5,035 మూత్రశాలలు ఈ మధ్య కాలంలో నిర్మాణం కొరకు నిర్దేశించారు. కానీ, ఎస్ఏసీ 2016–21 కాలంలో 3,516 సాముహిక మరుగుదొడ్లు/ప్రజా మరుగుదొడ్లు, 4,515 మూత్రశాలలను ₹ 48.95 కోట్ల వ్యయంతో నిర్మించింది.

శాఖ ఈ పరిశీలనను అంగీకరించింది (2022 డిసెంబర్).

*ముగింపు:*

- ***రాష్ట్ర ప్రభుత్వ సూచనల కారణంగా పట్టణ స్థానిక సంస్థలకు ఆస్తి పన్ను నిర్వహణలో స్వయం ప్రతిపత్తి లేదు. ఇంకా, నిబంధనలను అమలు చేయకపోవడం వల్ల, ఆస్తిపన్ను బకాయిలు ఎగవేతదారుల నుండి వసూలు చేయబడలేదు మరియు మాఫీ చేసిన సందర్భాల్లో ప్రభుత్వం నుండి పరిహారం పొందలేదు.***
- ***ఎగవేత విషయంలో జరిమానా నిబంధనలు ఈఆర్‌పీ మాడ్యూల్స్‌లో పొందుపరచబడనందున, ఎగవేతదారుల విషయంలో అదనపు పన్ను వసూలు చేయబడలేదు.***
- ***నిర్దిష్ట భవనాల నిర్మాణ అనుమతికి సంబంధించి రుసుముల విధింపు మరియు వసూలు చేసే అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం తన వద్దే ఉంచుకుంది మరియు పట్టణ స్థానిక సంస్థలకు రాబడిని లేకుండా చేస్తూ ఆదాయాలను అనుబంధ సంస్థలకు కేటాయించింది.***

[98] 20లో ఐదు పట్టణ స్థానిక సంస్థలు, మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు కార్పొరేషన్, ఏలూరు కార్పొరేషన్ మరియు విశాఖపట్నం కార్పొరేషన్, సమాచారం అందించలేదు

[99] నందిగామ నగర పంచాయతీ, తాడిపత్రి, పెనుకొండ, పొన్నూరు, పాలకొండ, కుప్పం, పెడన

[100] నందిగామ నగర పంచాయతీ, తాడిపత్రి, పెనుకొండ, పొన్నూరు, పాలకొండ, కుప్పం, పెడన

[101] నందిగామ నగర పంచాయతీ, తాడిపత్రి, పెనుకొండ, పొన్నూరు, పాలకొండ, కుప్పం, పెడన, బొబ్బిలి మరియు పెద్దాపురం

[102] మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ, గుంటూరు నగరపాలక సంస్థ, ఏలూరు నగరపాలక సంస్థ, మరియు విశాఖపట్నం నగరపాలక సంస్థ, సమాచారం అందించలేదు

[103] ఎంఏయూడీ అధికార పరిధిలో పనిచేస్తూ స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాల కొరకు 2015లో ఏర్పాటైంది. అర్హత ప్రకారం, వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు (ఐహెచ్‌టీ), సామాజిక మరుగుదొడ్లు, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణ కార్యకలాపాలను చేపట్టడానికి, సాంకేతికంగా మార్గనిర్దేశం చేయడానికి ఇది నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది

- 2017-18 లో పనులకు ప్రణాళికలో రూపొందించిన ఎనిమిది పనులు మాత్రమే పూర్తియ్యాయి. మిగిలిన పనులు (102) ₹ 6,424.34 కోట్ల విలువగలవి పూర్తి చేయాల్సి ఉంది. మచ్చుకు తనిఖీ చేయబడిన 20 పట్టణ స్థానిక సంస్థలలోని 51 శాతం కుటుంబాలకు నీటి సరఫరా కనెక్షన్లు అందించబడలేదు.
- ఘన వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ కోసం నియమాలు తీసుకురాబడ్డాయి. అయితే, ఈ నిబంధనలను అమలు చేయడంలో మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో చర్య తీసుకొనకపోవడం గుర్తించబడింది. సేకరణ మరియు పారవేయడం కోసం తగినంత లేదా ఏ సామర్థ్యం లేకుండా ఎస్‌డబ్ల్యూఎం ఎక్కువగా తాత్కాలికంగా ఉంది.

## సిఫారసులు:

- ఆస్తి పన్ను ఎగవేతదారుల నుండి బకాయిల రికవరీని పట్టణ స్థానిక సంస్థలు అమలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం నిర్ధారించుకోవాలి.
- జరిమానా నిబంధనలు ఈఆర్‌పీ మాడ్యూల్‌లో పొందుపరచి ఎగవేత దారులపై జరిమానాలు విధించవచ్చు.
- ప్రభుత్వం అన్ని రకాల భవనాలకు రుసుము విధింపు మరియు వసూలు మరియు భవన నిర్మాణ అనుమతులు మంజూరు అధికారాన్ని పట్టణ స్థానిక సంస్థలకు బదిలీ చేయవచ్చు.
- ప్రభుత్వం మరియు పట్టణ స్థానిక సంస్థలు సమన్వయంతో మిగిలిన నీటి సరఫరా పనులు పూర్తి చేసి అన్ని గృహాలకు నీటి సరఫరా అందించాలి.

# అధ్యాయం V

# పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక వనరులు

# అధ్యాయం V
# పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక వనరులు

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల నుండి గ్రాంట్లు వంటి తగినంత ఆర్థిక వనరుల తోడ్పాటు లభించినప్పుడు మాత్రమే పట్టణ స్థానిక సంస్థలు విధులను సమర్థవంతంగా నిర్వహించగలుగుతాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి పట్టణ స్థానిక సంస్థలకు వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లించింది. పట్టణ స్థానిక సంస్థలకు విడుదల చేసిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యంగా విడుదల చేసింది. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో సగటున సొంత ఆదాయం వాటా మొత్తం ఆదాయంలో 59 శాతంగా గమనించడమైనది. ప్రతి పురపాలక సేవ ఖరీదు శాస్త్రీయంగా అంచనా వేయకపోవడం వల్ల, అంచనాలు, వనరులు మరియు వాస్తవ వ్యయం మధ్య వైవిధ్యాలు ఏర్పడ్డాయి. ఆ విధంగా బడ్జెట్ తయారీ కసరత్తు అవాస్తవికంగా జరిగింది.

## 5 పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక వనరులు

ఏ విధినైనా నిర్వర్తించడానికి స్థిరమైన నిధులు చాలా ముఖ్యం. తగినంత ఆర్థిక వనరుల చేయూత ఉన్నప్పుడే పట్టణ స్థానిక సంస్థలు వికేంద్రీకరించిన విధులను సమర్థవంతంగా నిర్వహించగలుగుతాయి. అట్టి ఆర్థిక వనరులు ముందస్తు ఊహించదగిన ఆర్థిక బదిలీలు లేదా పురోగమన సొంత రాబడి మార్గాల అందుబాటు రూపంలో ఉండవచ్చు. పట్టణ స్థానిక సంస్థలకు ముందస్తు ఊహించదగిన ఆర్థిక బదిలీలు రాష్ట్ర మరియు కేంద్ర ఆర్థిక సంఘాల సిఫార్సులకు అనుగుణంగా జరిగేటట్లు బలీయమైన రాష్ట్ర ఆర్థిక సంఘ యంత్రాంగం ద్వారా చూడాలి. సొంత ఆదాయ వనరుల అందుబాటు అనేది నిర్దిష్ట ఆదాయ మార్గాల నుండి పన్ను విధించి, వసూలు చేసుకునే అధికారం రెండూ కలిగి ఉంటాయి. వ్యయ అధికారాలు అనగా పట్టణ స్థానిక సంస్థలు వాటి ఆర్థిక వనరులను వినియోగించుకోవడానికి అనుమతించే సహేతుకమైన బదిలీ పరిమితులు.

## 5.1 ఆదాయ వనరులు

2016-17 నుండి 2020-21 మధ్య కాలంలో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఆదాయాల వివరాలు దిగువ పటం మరియు పట్టికలో సూచించడమైనది:

**పటం 5.1: 2016-17 నుండి 2020-21 మధ్య కాలంలో పట్టణ స్థానిక సంస్థల రాబడి వివరాలు**



**పట్టిక 5.1: 2016-21 మధ్య కాలంలో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఆదాయాల వివరాలు**

*(₹ కోట్లలో)*

| సంవత్సరం | గ్రాంట్లు | సొంత రాబడి | కేటాయించిన ఆదాయం | మొత్తం ఆదాయం/ ఆర్థిక వనరులు | మొత్తం ఆదాయం/ ఆర్థిక వనరులలో సొంత ఆదాయం శాతం | మొత్తం ఆదాయం/ ఆర్థిక వనరులలో ద్రవ్య బదిలీ శాతం |
|---|---|---|---|---|---|---|
| 2016-17 | 1,030.75 | 1,931.85 | 345.01 | 3,307.61 | 58 | 31 |
| 2017-18 | 1,086.43 | 1,996.87 | 337.62 | 3,420.92 | 58 | 32 |
| 2018-19 | 1,330.71 | 2,123.88 | 374.53 | 3,829.12 | 55 | 35 |
| 2019-20 | 1,049.14 | 1,398.58 | 283.96 | 2,731.68 | 51 | 38 |
| 2020-21 | 854.34 | 2,171.10 | 476.23 | 3,501.67 | 62 | 24 |
| మొత్తం | **5,351.37** | **9,622.28** | **1,817.35** | **16,791.00** | **57** | **32** |

***మూలం:*** *రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలకు సీడీఎంఏ సమకూర్చిన సమాచారం*

పట్టణ స్థానిక సంస్థల మొత్తం ఆర్థిక వనరులలో సొంత ఆదాయం వాటా సగటున 57 శాతంగా వుంది. అందువల్ల, పట్టణ స్థానిక సంస్థలు వాటి నియంత్రణలో లేని ఇతర ఆదాయ వనరులపై కూడా గణనీయంగా ఆధారపడతాయి.

దిగువ పట్టికలో వివరించినట్లు మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో మొత్తం ఆర్థిక వనరులలో సొంత రాబడి వాటా సగటున 59 శాతంగా గమనించడమైనది:

**పట్టిక 5.2: 2016-21 మధ్య కాలంలో మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థల ఆదాయాల వివరాలు**

*(₹ కోట్లలో)*

| సంవత్సరం | గ్రాంట్లు | సొంత రాబడి | కేటాయించిన ఆదాయం | మొత్తం ఆదాయం/ ఆర్థిక వనరులు | మొత్తం ఆదాయం/ఆర్థిక వనరులలో సొంత ఆదాయం శాతం | మొత్తం ఆదాయం/ఆర్థిక వనరులలో ద్రవ్య బదిలీ శాతం |
|---|---|---|---|---|---|---|
| 2016-17 | 517.59 | 904.78 | 127.94 | 1,550.31 | 58 | 33 |
| 2017-18 | 480.08 | 995.99 | 136.18 | 1,612.25 | 62 | 30 |
| 2018-19 | 595.90 | 1,089.96 | 210.99 | 1,896.86 | 57 | 31 |
| 2019-20 | 514.45 | 848.87 | 202.33 | 1,565.65 | 54 | 33 |
| *2020-21 | 380.40 | 1,042.68 | 176.97 | 1,600.06 | 65 | 24 |
| మొత్తం | **2,488.42** | **4,882.29** | **854.41** | **8,225.13** | **59** | **30** |

***గమనిక:*** ** వార్షిక ఖాతాలు ఖరారు కానందున 2020-21 ఏడాదికి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ గణాంకాలను చేర్చలేదు.*

## 5.1.1 పట్టణ స్థానిక సంస్థలకు ద్రవ్య బదిలీలు

పట్టణ స్థానిక సంస్థలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రాంట్ల రూపంలో బదిలీల ద్వారా నిధులు పొందడమైనది. ***పట్టిక 5.1*** నుండి తెలుస్తున్నట్టుగా, మొత్తం రాబడిలో గ్రాంట్ల రూపంలో ప్రభుత్వం నుండి జరిగిన బదిలీలు సగటున 30 శాతంగా ఉన్నాయి. 2016-17 నుండి 2020-21 మధ్య కాలంలో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఆదాయంలో సొంత మరియు కేటాయించిన ఆదాయమే సింహభాగం ఉంది (59 శాతం సొంత రాబడి మరియు 11 శాతం కేటాయించిన రాబడి).

పట్టణ స్థానిక సంస్థలకు చేసిన ద్రవ్య బదిలీలలో క్రింది లోటుపాట్లను గమనించడమైనది:

### 5.1.1.1 కేంద్ర ఆర్థిక సంఘం గ్రాంట్లు

రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు పట్టణ స్థానిక సంస్థల వనరులను భర్తీ చేయడానికి రాష్ట్ర సంఘటిత నిధి పెంపుదలకు కేంద్ర ఆర్థిక సంఘం (సీఎఫ్‌సీ) చర్యలను సిఫారసు చేయాలని భారత రాజ్యాంగంలోని అధికరణం 280(3)I ఆదేశిస్తుంది.

### (ఎ) 14వ ఆర్థిక సంఘం గ్రాంట్లు

సంబంధిత చట్టాల ప్రకారం కేటాయించిన విధులలో ప్రాథమిక సేవలను సజావుగా మరియు ప్రభావవంతంగా ప్రణాళీకరించి, పంపిణీ చేయడానికి పద్నాల్గవ ఆర్థిక సంఘం (ఎఫ్ఎఫ్‌సీ) స్థానిక సంస్థలకు నిశ్చితమైన బదిలీలను చేయాలని సిఫార్సు చేసింది. ఎఫ్ఎఫ్‌సీ రెండు భాగాలుగా తగినవిధంగా ఏర్పాటైన పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్స్-ఇన్-ఎయిడ్‌ను సిఫార్సు చేసింది; అవి – (i) ప్రాథమిక గ్రాంటు (80 శాతం) మరియు (ii) 2015-20 అవార్డు కాలానికి పనితీరు గ్రాంటు (20 శాతం).

2015-16 నుండి 2019-20 మధ్య కాలంలో ఎఫ్ఎఫ్‌సీ సిఫార్సుల మేరకు ప్రాథమిక మరియు పనితీరు గ్రాంట్లకు సంబంధించి భారత ప్రభుత్వ కేటాయింపు మరియు విడుదల వివరాలను క్రింది పట్టికలో పొందుపరచడమైనది:

**పట్టిక 5.3: ఎఫ్ఎఫ్‌సీ సిఫార్సుల ప్రకారం ప్రాథమిక మరియు పనితీరు గ్రాంట్లకు భారత ప్రభుత్వ కేటాయింపు, విడుదల వివరాలు**

*(₹ కోట్లలో)*

| కాలం | ప్రాథమిక గ్రాంట్లు | | | పనితీరు గ్రాంట్లు | | |
|---|---|---|---|---|---|---|
| | కేటాయింపు | భారత ప్రభుత్వం విడుదల చేసినది | విడుదలలో తగ్గుదల | కేటాయింపు | భారత ప్రభుత్వం విడుదల చేసినది | విడుదలలో తగ్గుదల |
| 2015-16 | 348.92 | 331.47 | 17.45 | | | |
| 2016-17 | 483.14 | 483.14 | 0 | 142.59 | 128.33 | 14.26 |
| 2017-18 | 558.23 | 504.94 | 53.29 | 161.36 | 146.69 | 14.67 |
| 2018-19 | 645.77 | 587.06 | 58.71 | 183.25 | 0 | 183.25 |
| 2019-20 | 872.57 | 872.57 | 0 | 239.95 | 0 | 239.95 |
| మొత్తం | **2,908.63** | **2,779.18** | **129.45** | **727.15** | **275.02** | **452.13** |

భారత ప్రభుత్వంలోని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎఫ్ఎఫ్‌సీ సిఫార్సుల అమలు కొరకు జారీచేసిన (2015 అక్టోబర్) మార్గదర్శకాల ప్రకారం, తగిన విధంగా ఏర్పాటైన[104] పట్టణ స్థానిక సంస్థలకు ప్రతీసంవత్సరం 50 శాతం ప్రాథమిక గ్రాంట్లు జూన్‌లోనూ, మిగిలిన 50 శాతం ప్రాథమిక గ్రాంట్లు మరియు మొత్తం పనితీరు గ్రాంట్లు అక్టోబర్‌లోనూ రెండు విడతలుగా విడుదల చేయబడతాయి. గ్రాంట్ల (ప్రాథమిక మరియు పనితీరు) రెండవ మరియు తదుపరి వాయిదాల విడుదల మునుపటి వాయిదాల వినియోగ ధ్రువీకరణ పత్రాలు అందిన తరువాత విడుదల చేయబడుతుంది.

### ప్రాథమిక గ్రాంట్లు

- రాష్ట్రంలో అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నిక కాబడిన సంఘాలు ఏర్పాటు కానందున 2015-20లో భారత ప్రభుత్వం రాష్ట్రానికి విడుదల చేసిన ప్రాథమిక గ్రాంట్లలో ₹ 129.45 కోట్ల తగ్గుదల ఉంది.

[104] తగిన విధంగా ఏర్పాటైన పురపాలక సంస్థ అంటే రాజ్యాంగంలోని పార్ట్ IXఎ భాగంలో పొందుపరచినట్లు ఎన్నికలు నిర్వహించబడి ఎన్నికైన సంఘం కలిగి ఉన్నవి

- భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం[105], భారత ప్రభుత్వం గ్రాంట్లను రాష్ట్ర ప్రభుత్వాల ఖాతాకు జమ చేసిన 15 రోజులలో పట్టణ స్థానిక సంస్థలకు విడుదల చేయాలి. విడుదలలో ఆలస్యమైతే, వడ్డీతో సహా (అంటే ఆర్‌బీఐ బ్యాంకు రేటు) రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని విడుదల చేయాలి. 2015-19 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేయడంలో 16 నుండి 523 రోజుల వరకూ జాప్యం జరిగినట్లు గమనించడమైనది. అయితే, ***అనుబంధం 5.1*** లో వివరించినట్లు భారత ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా పట్టణ స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేయడంలో జాప్యం జరిగినందుకు రాష్ట్ర ప్రభుత్వం ₹ 28.20 కోట్ల[106] వడ్డీని విడుదల చేయలేదు.
- స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన గ్రాంట్ల నుంచి మూలం వద్ద ఎటువంటి తగ్గింపులు చేయకూడదని పై మార్గదర్శకాలు నిర్దేశిస్తున్నవి. అయితే, 2015-16 సంవత్సరంలో పట్టణ స్థానిక సంస్థలకు 1వ మరియు 2వ విడత గ్రాంట్ల విడుదలలో ప్రభుత్వం వరుసగా ₹ 6.77 కోట్లు మరియు ₹ 5.70 కోట్ల మొత్తాలను ఆపి ఉంచడం జరిగిందని గమనించడమైనది. ఇంకా, మార్గదర్శకాలలో నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించి ప్రభుత్వం ₹ 3.02 కోట్లు (2016-17లో మొదటి విడత) మరియు ₹ 17.22 కోట్లను (2018-19 రెండవ విడత) నిలుపుదలచేసినది.
- ఎట్టి పరిస్థితిలోనూ ప్రాథమిక గ్రాంట్ క్రింద ఓ&ఎం సంబంధించి సాంకేతిక మరియు పరిపాలనా ఖర్చు మరియు ప్రాథమిక గ్రాంటు క్రింద మూలధన వ్యయం పురపాలక సంస్థకి చేసిన కేటాయింపులో 10 శాతానికి మించకూడదని భారత ప్రభుత్వ మార్గదర్శకాలు సూచించడమైనది (అక్టోబర్ 2015). పనితీరు గ్రాంట్‌లను పొందడానికి పట్టణ స్థానిక సంస్థలు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధంచేసి లక్ష్యాల సముదాయాన్ని సాధించాలి. దీనికి అధిక నైపుణ్యం అవసరం గనుక పట్టణ స్థానిక సంస్థలకు సాంకేతిక మరియు పాలనాపర సహాయంగా చేసిన 10 శాతం కేటాయింపులో ఒక శాతం సమాచారం, విద్య మరియు కమ్యూనికేషన్ (ఐఈసీ) కార్యకలాపాలకు కేటాయించాలి. ఒక శాతం పట్టణ స్థానిక సంస్థలలో భాగస్వాముల సామర్థ్యాన్ని పెంపొందించడానికి కేటాయించాలి.

2016-17 నుండి 2020-21 మధ్య కాలంలో ఐఈసీ మరియు సామర్థ్య పెంపు కాంపోనెంట్ల క్రింద నిధులను పొందినప్పటికీ మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఈ కార్యకలాపాలను చేపట్టలేదని గమనించడమైనది. బదులుగా, పట్టణ స్థానిక సంస్థలు సీడీఎంఏ ఆదేశాల ప్రకారం ₹ 7.98 కోట్ల మేరకు (దిగువ పట్టికలో వివరించినట్లు) ఈ కాంపోనెంట్ క్రింద కేటాయించిన నిధులను సీడీఎంఏకి బదిలీ చేయడం జరిగింది.

**పట్టిక 5.4: సీడీఎంఏకి బదిలీ చేసిన ప్రాథమిక గ్రాంట్ల వివరాలు**

*(₹ లక్షలలో)*

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | ఐఈసీ మొదలైన వాటి కొరకు సీడీఎంఏకి బదిలీచేసిన ప్రాథమిక గ్రాంట్లు |
|---|---|---|
| 1 | ఏలూరు నగరపాలక సంస్థ | 141.81 |
| 2 | తణుకు పురపాలక సంఘం | 44.34 |
| 3 | హిందూపురం పురపాలక సంఘం | 75.85 |
| 4 | తాడిపత్రి పురపాలక సంఘం | 32.21 |
| 5 | మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ | 58.47 |
| 6 | తిరుపతి నగరపాలక సంస్థ | 63.46 |
| 7 | గుంటూరు నగరపాలక సంస్థ | 126.11 |
| 8 | నందిగామ నగర పంచాయతీ | 25.75 |

[105] భారత ప్రభుత్వ లేఖ సంఖ్య. 13(32)ఎఫ్ఎఫ్సీ/ఎఫ్సీడీ/2015-16 తేదీ 08/10/2015 లోని పేరా 17.

[106] ప్రాథమిక గ్రాంటు (₹22.24 కోట్లు) మరియు పనితీరు గ్రాంటు (₹5.96 కోట్లు) రెండూ

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | ఐఈసీ మొదలైన వాటి కొరకు సీడీఎంఏకి బదిలీచేసిన ప్రాథమిక గ్రాంట్లు |
|---|---|---|
| 9 | చిలకలూరిపేట పురపాలక సంఘం | 24.26 |
| 10 | అద్దంకి నగర పంచాయతీ | 33.51 |
| 11 | ధర్మవరం పురపాలక సంఘం | 27.49 |
| 12 | పెనుకొండ నగర పంచాయతీ | 0 |
| 13 | పెద్దాపురం పురపాలక సంఘం | 22.53 |
| 14 | పొన్నూరు పురపాలక సంఘం | 30.43 |
| 15 | కావలి పురపాలక సంఘం | 25.01 |
| 16 | బొబ్బిలి పురపాలక సంఘం | 23.81 |
| 17 | పాలకొండ నగర పంచాయితీ | 26.09 |
| 18 | కుప్పం పురపాలక సంఘం | 0 |
| 19 | పెడన పురపాలక సంఘం | 16.85 |
| | **మొత్తం** | **797.88** |

ఆ విధంగా, 14వ ఎఫ్‌సీ క్రింద ఐఈసీ కార్యకలాపాలు & సామర్థ్య పెంపుకు కేటాయించాల్సిన నిధులను మళ్లించడమైనది. ఆడిట్ పరిశీలనకు సీడీఎంఏ సమాధానాన్ని సమకూర్చలేదు.

### పనితీరు గ్రాంట్లు

సకాలంలో ఆడిట్ చేసిన ఖాతాల లభ్యత, సొంత రాబడిలో మెరుగుదల, ప్రాథమిక సేవల కోసం సేవా స్థాయి ప్రమాణాలను ప్రచురించడం అనే మూడు పనితీరు ప్రమాణాలను నిర్దేశించడం ద్వారా పట్టణ స్థానిక సంస్థలు జవాబుదారీగా ఉండేటట్లు చూడడానికి పద్నాలుగో ఆర్థిక సంఘం పనితీరు గ్రాంట్లను (పీజీ) సిఫార్సు చేసింది. తగినంత సమయం ఇవ్వడానికి మరియు రాష్ట్ర ప్రభుత్వం, పట్టణ స్థానిక సంస్థలు మార్గదర్శకాల అమలు కోసం ఒక పథకాన్ని, యంత్రాంగాన్ని ఏర్పరచుకోవడం కోసం ఈ గ్రాంట్లను 2016-17 నుండి పంపిణీ చేయాల్సి ఉంది.

- 14వ ఎఫ్‌సీ సిఫార్సు చేసినట్లు పనితీరు గ్రాంట్ల విడుదలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది (2016 మార్చ్). భారత ప్రభుత్వం 2016-17 సంవత్సరానికి ₹ 128.33 కోట్ల పనితీరు గ్రాంటును విడుదల చేసింది. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని పట్టణ స్థానిక సంస్థలకు పంపిణీ చేసింది.

- 2016-18 లో ₹ 28.93 కోట్ల పనితీరు గ్రాంటు తక్కువగా రావడం జరిగింది. భారత ప్రభుత్వం 2018-19 & 2019-20 సంవత్సరాలకు మొత్తం కేటాయించిన ₹ 423.20 కోట్ల పనితీరు గ్రాంటును రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేయలేదు. తక్కువగా రావడానికి/అసలు రాకపోవడానికి గల కారణాలను సీడీఎంఏ తెలుపలేదు.

- రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు 14వ ఎఫ్‌సీ గ్రాంటును కేటాయించిన కాల వ్యవధిలో ఉపయోగించుకోలేదు. పట్టణ స్థానిక సంస్థల వద్ద మిగిలిన నిధులను 2022 మార్చ్ వరకు ఖర్చు చేయడానికి ఒక్కసారి ప్రత్యేక అనుమతి ఇవ్వాలన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను భారత ప్రభుత్వం ఆమోదించింది (2021 జూన్). అయితే, పట్టణ స్థానిక సంస్థలు పొడిగించిన వ్యవధిలో గ్రాంట్లను వినియోగించుకోలేదు. 2022 మే నాటికి ₹ 275.34 కోట్ల మేర వినియోగించని మొత్తం రాష్ట్రంలో అందుబాటులో ఉంది. మిగిలిన గ్రాంట్‌ను వినియోగించుకోవడానికి 2022 అక్టోబర్ వరకు గడువును పొడిగించాలని భారత ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించడమైనది (2022 మే). భారత ప్రభుత్వం నుండి ప్రతిస్పందన రావలసి ఉంది.

## (బి) 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు:

15వ ఆర్థిక సంఘం పట్టణ స్థానిక సంస్థలను రెండు వర్గాలుగా విభజించి గ్రాంట్లను సిఫార్సు చేయడం జరిగింది. అవి (i) మిలియన్-ప్లస్ నగరాలు మరియు (ii) ఒక మిలియన్ కంటే తక్కువ జనాభా గల అన్ని ఇతర నగరాలు మరియు పట్టణాలు. మిలియన్ ప్లస్-కాని నగరాలు మరియు పట్టణాలకు 15వ ఎఫ్‌సీ కేటాయించిన నిధులు రెండు సమాన భాగాలను కలిగి ఉంటాయి: (i) కేటాయించిన వాటిలో 50 శాతం మొత్తం ప్రాథమిక గ్రాంటు (అన్ టైడ్) మరియు (ii) కేటాయించిన మొత్తంలో 50% టైడ్ గ్రాంట్. గ్రాంట్ల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయడం జరిగింది (2020 అక్టోబర్). 2020-21 సంవత్సరానికి భారత ప్రభుత్వ 15వ ఎఫ్‌సీ గ్రాంట్ల కేటాయింపు, విడుదల క్రింది పట్టికలో చూపడమైనది:

**పట్టిక 5.5: 15వ ఆర్థిక సంఘం క్రింద నిధుల కేటాయింపు**

*(₹ కోట్లలో)*

| సంవత్సరం | గ్రాంట్ల వివరాలు | కేటాయింపు | భారత ప్రభుత్వం విడుదల చేసినది |
|---|---|---|---|
| **2020-21** | మిలియన్ ప్లస్ నగరాలు | 270 | 270 |
| | ఇతరులు | 994 | 497 |

- పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లను ఆలస్యంగా బదిలీ చేసినందుకు వాటికి జరిమానా వడ్డీని చెల్లించనందుకు గాను, భారత ప్రభుత్వం ₹ 497.00 కోట్ల 2వ విడతను (మిలియన్ ప్లస్ కాని నగరాలు) విడుదల చేయలేదని గమనించడమైనది. భారత ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్‌ను ఆలస్యంగా బదిలీ చేసినందుకు జమయిన వడ్డీని చెల్లించిన మీదట సవరించిన గ్రాంట్ల బదిలీ ధ్రువపత్రం (జీటీసీ)ని సమర్పించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది (2021 సెప్టెంబర్ 8). ఆవిధంగా, పట్టణ స్థానిక సంస్థలకు జరిమానా మొత్తాన్ని విడుదల చేయనందున రాష్ట్ర ప్రభుత్వం 2వ విడతను పొందలేకపోయిందని స్పష్టమవుతున్నది.
- కేంద్ర ప్రభుత్వం నుండి అందిన 10 పనిదినాల లోపు రాష్ట్ర (ఆర్థిక శాఖ) గ్రాంట్-ఇన్-ఎయిడ్‌ను అన్ని పట్టణ స్థానిక సంస్థలకు ఎట్టి మినహాయింపులు చేయకుండా నేరుగా బదిలీచేయాలని భారత ప్రభుత్వం[107] తప్పనిసరి చేసింది. పది పనిదినాలకు మించి ఏదైనా ఆలస్యం జరిగితే మునుపటి సంవత్సరానికి మార్కెట్ ఋణాలు/రాష్ట్ర అభివృద్ధి ఋణాలపై (ఎస్‌డీఎల్ లు) వర్తించే వడ్డీ రేటు ప్రకారం తన సొంత నిధుల నుండి వడ్డీతో సహా వాటిని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంటుంది.

  ***అనుబంధం 5.2*** లో వివరించినట్టు రాష్ట్ర ప్రభుత్వం 2020-21 సంవత్సరంలో 11-82 రోజుల జాప్యంతో భారత ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ₹ 6.63 కోట్ల చెల్లించాల్సిన వడ్డీ లేకుండా పట్టణ స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేయడం జరిగింది.

### 5.1.1.2 రాష్ట్ర ఆర్థిక సంఘం గ్రాంట్లు

దిగువ పట్టికలో సూచించినట్లు రాష్ట్రం మూడు ఎస్ఎఫ్‌సీలను ఏర్పాటు చేసింది. మొదటి మూడు ఎస్ఎఫ్‌సీలు సిఫారసులు చేసియుండగా, నాల్గవ ఎస్ఎఫ్‌సీ ఏర్పాటయ్యి 12 ఏళ్లు గడిచినా ఇంకా నివేదికను ఇవ్వలేదు. మొదటి మూడు ఎస్ఎఫ్‌సీల కాలంలో, వాటి సిఫార్సుల మేరకు సిఫార్సు చేయబడి, విడుదల చేసిన మొత్తాలు పట్టణ స్థానిక సంస్థల వనరులలో గణనీయమైన వాటాను కలిగి ఉన్నాయి.

ఎస్ఎఫ్‌సీలు సిఫార్సు చేసిన మరియు మూడు ఎస్ఎఫ్‌సీ కాలంలో వాస్తవంగా విడుదల చేసిన నిధుల వివరాలను దిగువ పట్టికలో ఇవ్వడమైనది:

[107] లేఖ సంఖ్య. ఎఫ్.15(3) ఎఫ్‌సి-XV/ఎఫ్‌సిడీ/2020-25 తేదీ 19/05/2020

**పట్టిక 5.6: ఎస్ఎఫ్‌సీ క్రింద విడుదల చేసిన నిధుల వివరాలు**

| ఎస్ఎఫ్‌సీ | వర్తించు కాలం | ఒక సంవత్సరానికి ఎస్ఎఫ్‌సీ సిఫార్సు చేసిన నిధులు (₹ కోట్లలో) | విడుదల చేసిన నిధులు (₹ కోట్లలో) | విడుదల్లో తగ్గుదల (₹ కోట్లలో) |
|---|---|---|---|---|
| మొదటి | 1997-98 to 1999-2000 | 160.32 | 144.06 | 16.26 |
| రెండవ | 2000-01 to 2004-05 | 626.61 | 245.00 | 381.61 |
| మూడవ | 2005-06 to 2009-10 | 489.38 | 362.92 | 126.46 |
| | మొత్తం | **1,276.31** | **751.98** | **524.33** |

1997-98 నుండి 2009-10 మధ్య కాలంలో ₹ 1,276.31 కోట్ల సిఫార్సు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం ₹ 751.98 కోట్లు (59 శాతం) విడుదల చేసింది, తద్వారా విడుదలలో ₹ 524.33 కోట్ల తగ్గుదల ఉంది.

ఇంకా, రాష్ట్ర ప్రభుత్వం మూడో ఎస్ఎఫ్‌సీ సిఫార్సులను 2010-11 నుండి 2015-16[108] వరకు పొడిగించి (2013 డిసెంబర్) 4వ ఎస్ఎఫ్‌సీ ఏర్పాటుకాని కారణంగా పట్టణ స్థానిక సంస్థలకు ₹ 879.21 కోట్లను విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2016-17 నుండి 2019-20 మధ్య కాలంలో గ్రాంట్ల విడుదలకు ఎటువంటి సిఫార్సు లేకుండానే పట్టణ స్థానిక సంస్థలకు ₹ 495.37 కోట్ల ఎస్ఎఫ్‌సీ గ్రాంట్‌లను విడుదల చేయడం కొనసాగించింది.

ప్రతి ఐదేళ్లకోసారి ఎస్ఎఫ్‌సీని ఏర్పాటు చేయాలనే రాజ్యాంగ ఆదేశాన్ని ప్రభుత్వం నిర్ణీత సమయంలోగా పాటించకుండా, లక్షిత ప్రమాణాలు లేకుండా నిధులను విడుదల చేయడం జరిగింది.

మూడు ఎస్ఎఫ్‌సీలలో సిఫార్సు చేసిన నిధులను తక్కువగా విడుదల చేయడాన్నీ, 4వ ఎస్ఎఫ్‌సీ ఏర్పాటులో జాప్యాన్ని శాఖ అంగీకరించడమైనది (2022 డిసెంబర్).

### 5.1.2 పట్టణ స్థానిక సంస్థల సొంత రాబడి

ఏపీఎం చట్టం మరియు ఏపీఎంసీ చట్టం రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు వివిధ సొంత ఆదాయ వనరులను వినియోగం తెచ్చుకునేందుకు అధికారం కల్పిస్తుంది. భూమి మరియు భవనాలపై ఆస్తిపన్ను పట్టణ స్థానిక సంస్థలకు ప్రధాన రాబడిగా వుంది. నీటి ఛార్జీలు, దుకాణాల నుండి అద్దె, భవన లైసెన్సు ఫీజు, వ్యాపార లైసెన్సు ఫీజు మొదలైనవి పట్టణ స్థానిక సంస్థల సొంత పన్నేతర ఆదాయంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చట్టాల ప్రకారం ఆస్తిపన్ను, ప్రకటనల పన్ను వంటి కొన్ని పన్నులు వసూలు చేసే అధికారం పట్టణ స్థానిక సంస్థలకు ఇవ్వగా, వాటి రేట్లు మరియు సవరణకు (ప్రకటన పన్ను) సంబంధించిన అధికారాలు, వసూలు విధానం (ఆస్తి పన్ను), మదింపు విధానం, మినహాయింపులు మొదలైన వాటికి సంబంధించిన అధికారాలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. అదేవిధంగా, భవన లైసెన్సు ఫీజులు లాంటి పన్నేతర ఆదాయానికి సంబంధించి పట్టణ స్థానిక సంస్థలకు పూర్తి స్వయంప్రతిపత్తి లేదు. ఆ విధంగా, పట్టణ స్థానిక సంస్థలకు సొంత ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో పూర్తి స్వయంప్రతిపత్తి లేదు. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో 2016-17 నుండి 2020-21[109] మధ్య కాలంలో పట్టణ స్థానిక సంస్థల మొత్తం రాబడిలో సొంత రాబడి వాటా ***పట్టిక 5.7***లో చూపడమైనది.

108 2015-16 వరకు ఉమ్మడి రాష్ట్ర గణాంకాలు

109 గుంటూరు నగర పాలక సంస్థ 2020-21 గణాంకాలను సమకూర్చలేదు

**పట్టిక 5.7: 2016-21 మధ్య కాలానికి సంబంధించి మొత్తం ఆర్థిక వనరులకు ప్రతిగా మొత్తం సొంత రాబడి వివరాలు**

*(₹ కోట్లలో)*

| పట్టణ స్థానిక సంస్థ రకం | కేటాయించిన ఆదాయం | సొంత ఆదాయం | ప్రభుత్వ గ్రాంట్లు | మొత్తం ఆర్థిక వనరులు | ఆర్థిక వనరులకు ప్రతిగా సొంత రాబడి శాతం | మొత్తం ఖర్చు |
|---|---|---|---|---|---|---|
| నగరపాలక సంస్థలు | 750.66 | 4,362.76 | 2,096.11 | 7,209.53 | 61 | 6,733.52 |
| పురపాలక సంఘాలు | 91.47 | 461.76 | 330.26 | 883.49 | 52 | 786.11 |
| నగర పంచాయితీలు | 12.29 | 57.78 | 62.05 | 132.12 | 44 | 100.78 |
| **మొత్తం** | **854.42** | **4,882.28** | **2,488.42** | **8,225.12** | | **7,620.41** |

***మూలం:*** *మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు సమకూర్చిన సమాచారం*

2016-21 మధ్య కాలంలో నగర పంచాయతీలు మరియు పురపాలక సంఘాలు తమ మొత్తం ఆర్థిక వనరులలో వరుసగా 47 శాతం మరియు 37 శాతం ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడి ఉన్నాయని పై పట్టిక నుండి స్పష్టంగా తెలుస్తుంది. నగరపాలక సంస్థలు మొత్తం ఆర్థిక వనరులలో 29 శాతం వరకు ఆధారపడి ఉన్నాయి. 2016-21 మధ్య కాలంలో, మచ్చుకు తనిఖీ చేసిన నగర పంచాయతీలు (4) ₹ 100.78 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అందులో, ₹ 62.05 కోట్లు (62 శాతం) ప్రభుత్వ గ్రాంట్ల నుండి పొందడమైనది. అదే విధంగా, పురపాలక సంఘాలు 42 శాతం ప్రభుత్వ గ్రాంట్‌ల నుండి ఖర్చు చేయగా, నగరపాలక సంస్థల విషయంలో ఇది 31 శాతంగా ఉంది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, దిగువ పటంలో చూపినట్లు 2021 మార్చి చివరి నాటికి ₹ 895 కోట్ల వసూలు చేయవలసిన బకాయిలు ఉన్నాయని గమనించడమైనది:

**పటం 5.2: వసూలు చేయాల్సిన సొంత రాబడి బకాయిలు**




## 5.1.2.1 ఆస్తి పన్ను

పట్టణ స్థానిక సంస్థలు డిమాండు, వసూలు మరియు నిల్వ (డీసీబీ) రిజిస్టర్ ద్వారా ఆస్తి పన్ను వసూలును పర్యవేక్షిస్తాయి. 2016-17 నుండి 2020-21 మధ్య కాలంలో ఆస్తి పన్ను వసూలు స్థితి క్రింద ఇవ్వడమైనది:

### i. భవనాలపై ఆస్తి పన్ను

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, 2021 మార్చ్ నాటికి భవనాలపై ఆస్తి పన్ను వసూళ్లు ₹ 684.62 కోట్ల డిమాండుకు ప్రతిగా వసూలు చేయవలసిన బకాయిలు ₹ 248.52 కోట్లుగా[110] ఉన్నాయి. 2016-21 మధ్య కాలంలో మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో సగటు వసూలు సామర్థ్యం 60 శాతంగా ఉంది. మచ్చుకు తనిఖీ చేసిన అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ఏడాది చివరిలో ముగింపు నిల్వను తదుపరి ఏడాది ప్రారంభ నిల్వగా సరిగ్గా నమోదు చేయలేదు.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు డిమాండ్ జారీ చేసి, వసూలు చేసిన భవనాలపై పన్ను వివరాలను ***పట్టిక 5.8లో*** ఇవ్వడమైనది.

**పట్టిక 5.8: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో భవనాలపై ఆస్తి పన్ను డిమాండు, వసూలు మరియు నిల్వ**

*(₹ లక్షలలో)*

| వివరాలు | 2016-17 | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 |
|---|---|---|---|---|---|
| డిమాండు | 49,144.54 | 53,513.62 | 56,909.96 | 60,693.73 | 68,462.45 |
| వసూలు | 27,356.44 | 28,114.74 | 37,951.82 | 34,290.57 | 43,610.09 |
| నిల్వ | 21,788.1 | 25,398.88 | 18,958.14 | 26,403.16 | 24,852.36 |
| వసూలు శాతం | 56 | 53 | 67 | 56 | 64 |

### ii. భూములపై ఆస్తి పన్ను (ఖాళీ స్థలంపై పన్ను)

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, ఖాళీ స్థలంపై పన్ను (వీఎల్‌టీ) వసూళ్లు 2021 మార్చ్ నాటికి ₹ 385.39 కోట్ల డిమాండ్‌కు ప్రతిగా ₹ 351.90 కోట్లు[111] వసూలు చేయాల్సిన బకాయిలు ఉన్నాయని వెల్లడైంది. 2016-21 మధ్య కాలంలో వీఎల్‌టీ సగటు వసూలు సామర్థ్యం 9 శాతం మాత్రమే ఉంది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో డిమాండు జారీ చేసి, వసూలు చేసిన ఖాళీ భూమి పన్ను వివరాలు ***పట్టిక 5.9*** లో ఇవ్వడమైనది:

**పట్టిక 5.9: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఖాళీ స్థలంపై పన్ను డిమాండు, వసూలు మరియు నిల్వ**

*(₹ కోట్లలో)*

| వివరాలు | 2016-17 | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 |
|---|---|---|---|---|---|
| డిమాండు | 366.94 | 240.00 | 280.22 | 280.07 | 385.39 |
| వసూలు | 18.12 | 25.75 | 23.93 | 27.76 | 33.49 |
| నిల్వ | 348.82 | 214.25 | 256.29 | 252.31 | 351.90 |
| వసూలు శాతం | 5 | 11 | 9 | 10 | 9 |

**iii.** మచ్చుకు తనిఖీ చేసిన అన్ని పట్టణ స్థానిక సంస్థలలో, 2016-21 మధ్య కాలంలో, ఆస్తి పన్ను, నీటి ఛార్జీలు మొదలైన వాటి డిమాండు, వసూలు మరియు నిల్వ (డీసీబీ)కి సంబంధించిన ముగింపు నిల్వ తదుపరి

110 అద్దంకి నగర పంచాయతీ, గుంటూరు నగరపాలక సంస్థ, పాలకొండ నగర పంచాయతీ 2018-21 మధ్య కాలానికి సమకూర్చాయి. నందిగామ నగర పంచాయితీ ప్రైవేట్ ఆస్తులకు సంబంధించి ప్రత్యేకంగా సమకూర్చలేదు. తణుకు పురపాలక సంఘం పూర్తి సమాచారం అందించలేదు

111 హిందూపురం పురపాలక సంఘం మరియు అద్దంకి నగర పంచాయితీ సమాచారం అందించలేదు; కుప్పం మరియు పెనుకొండ నగర పంచాయితీలు 2020-21 సంవత్సరానికి సంబంధించి అందించాయి; పాలకొండ నగర పంచాయతీ 2018-21 కాలానికి అందించడం జరిగింది

ఏడాది ప్రారంభ నిల్వగా సరిగా తీసుకువెళ్ళలేదని కూడా గమనించడమైనది. దీని కారణంగా డీసీబీ వాస్తవ పరిస్థితిని నిర్ధారించలేకపోవడమైనది.

### iv. రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల నుండి ఆస్తి పన్ను

రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల నుంచి ఆస్తి పన్ను వసూలు చేయడానికి సంబంధించి ఎంఏ&యూడీ శాఖ పట్టణ స్థానిక సంస్థలకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, పట్టణ స్థానిక సంస్థలు సంబంధిత శాఖలను సంప్రదించి ఆస్తి పన్నును వసూలు చేయలేదు.

2021 మార్చ్ నాటికి మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి ప్రభుత్వం నుండి ₹ 166.28 కోట్లు రావాల్సి ఉందని గమనించడమైనది.

### v. సేవా రుసుములు

పురపాలక ప్రాంతానికి సమీపంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ ఆస్తులకు ఆస్తి పన్ను చెల్లింపు నుండి మినహాయించడం జరిగింది. ఆస్తి పన్నుకు బదులుగా, మునిసిపల్ కార్పొరేషన్లు/మున్సిపాలిటీలు/నగర పంచాయతీలు ఏ సేవలు అందించని, పాక్షిక సేవలు మరియు పూర్తి సేవలను అందించే సందర్భంలో వినియోగ రుసుములను మొత్తం ఆస్తి పన్నులో వరుసగా 33, 50 మరియు 75 శాతం చొప్పున విధించవలసి ఉంటుంది. ఇందుకోసం సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకోవాలి. ఆస్తి ఉన్న సంబంధిత పట్టణ స్థానిక సంస్థల అధికార పరిధిలోని సంబంధిత శాఖలతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకునే ముందు రాష్ట్ర ప్రభుత్వం వినియోగ రుసుములు విధించి, వసూలు చేసుకోవడానికి పట్టణ స్థానిక సంస్థలకు ఎప్పటికప్పుడు సూచనలను జారీ చేయడం జరిగింది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో కేంద్ర ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి డిమాండును జారీ చేయడం మినహా వినియోగ రుసుములను వసూలు చేయలేదని గమనించడమైనది. 2021 మార్చ్ నాటికి, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో కేంద్ర ప్రభుత్వ ఆస్తుల నుండి ₹ 276.87 కోట్లు బకాయిలు ఉన్నాయి.

### vi. గ్రంథాలయ సెస్సు

పట్టణ స్థానిక సంస్థలు పీటీలో ఎనిమిది శాతం గ్రంథాలయ సెస్‌ను విధించి[112], వసూలుచేసి, పీటీ వసూలు చేసిన తేదీ నుండి నెలలోపు సంబంధిత జిల్లా గ్రంథాలయ సంస్థ (జెడ్‌జీఎస్)కు చెల్లించాలి. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో (10)[113], 2016-17 నుండి 2020-21 మధ్య కాలంలో ₹ 58.28 కోట్ల మొత్తం గ్రంథాలయ సెస్సును వసూలు చేయడం జరిగింది. ఇందులో, ₹ 15.59 కోట్ల మొత్తం సంబంధిత జెడ్‌జీఎస్‌కు బదిలీ చేయగా, మిగిలిన ₹ 42.68 కోట్లను సంబంధిత పట్టణ స్థానిక సంస్థల సాధారణ నిధిలోకి జమ చేయడం జరిగింది. వసూలయిన, జమ చేసిన మరియు జమ చేయకుండా పెండింగులో ఉన్న మొత్తం వివరాలను క్రింది ***పట్టిక 5.10*** లో ఇవ్వడమైనది:

[112] ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీ చట్టంలోని సెక్షన్లు 20(1) మరియు (2) ప్రకారం, సంబంధిత అధికార పరిధిలో పట్టణ స్థానిక సంస్థల ద్వారా ఆస్తి పన్నుపై సర్‌ఛార్జ్ రూపంలో సెస్ విధించి వసూలు చేయడం జరుగుతుంది. చట్టంలోని సెక్షన్ 20(3) ప్రకారం పట్టణ స్థానిక సంస్థలు వసూలు చేసిన గ్రంథాలయ సెస్ మొత్తాన్ని సంబంధిత జడ్‌జీఎస్‌కు చెల్లించాలి

[113] జీవీఎంసీ సమాచారం అందించలేదు. మిగిలిన తొమ్మిది పట్టణ స్థానిక సంస్థలు (మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ, తణుకు, ధర్మవరం, పెద్దాపురం, పొన్నూరు, బొబ్బిలి, కుప్పం పురపాలక సంఘాలు, పాలకొండ మరియు పెనుకొండ నగరపంచాయతీలలో ఎట్టి మొత్తం పెండింగ్‌లో లేదు

**పట్టిక 5.10: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో గ్రంథాలయ సెస్సు వివరాలు**

*(₹ కోట్లలో)*

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | వసూలు చేసిన గ్రంథాలయ సెస్సు | జమ చేసినది | జమ చేయవలసి ఉన్న గ్రంథాలయ సెస్సు | పెండింగు ఏడాది |
|---|---|---|---|---|---|
| 1 | గుంటూరు నగరపాలక సంస్థ | 39.14 | 12.43 | 26.71 | 2007-21 |
| 2 | తిరుపతి నగరపాలక సంస్థ | 9.14 | 1.28 | 7.86 | 2016-21 |
| 3 | ఏలూరు నగరపాలక సంస్థ | 4.73 | 0.86 | 3.87 | 2016-21 |
| 4 | హిందూపురం పురపాలక సంఘం | 0.49 | 0 | 0.49 | 2019-21 |
| 5 | తాడిపత్రి పురపాలక సంఘం | 0.23 | 0.21 | 0.02 | 2020-21 |
| 6 | చిలకలూరిపేట పురపాలక సంఘం | 2.67 | 0.40 | 2.27 | |
| 7 | కావలి పురపాలక సంఘం | 0.99 | 0 | 0.99 | 2016-21 |
| 8 | పెడన పురపాలక సంఘం | 0.17 | 0.09 | 0.07 | 2016-21 |
| 9 | అద్దంకి నగర పంచాయితీ | 0.18 | 0 | 0.18 | 2017-21 |
| 10 | నందిగామ నగర పంచాయితీ | 0.54 | 0.32 | 0.22 | 2016-21 |
| | **మొత్తం** | **58.28** | **15.59** | **42.68** | |

### 5.1.3 వస్తు సేవల పన్ను (జీఎస్టీ) లో కలిసిపోయి ఉన్న ప్రకటనల పన్నును విడుదల చేయకపోవడం – ₹ 31.89 కోట్లు

ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 197(1)(ఎఫ్) మరియు ఏపీఎం చట్టంలోని సెక్షన్ 114, 119 ప్రకారం, పట్టణ స్థానిక సంస్థలకు ప్రకటనల పన్నును విధించి, వసూలు చేసుకునే అధికారం ఉంది. ఇంకా, భారత ప్రభుత్వ జీఎస్టీని 2017 జూలై 1 నుండి ప్రవేశపెట్టడం జరిగింది. రాజ్యాంగ సవరణ (101వ) ద్వారా ప్రకటనల పన్నును జీఎస్టీలో చేర్చడం జరిగింది. ఆ విధంగా, పట్టణ స్థానిక సంస్థ కమీషనర్‌కు ప్రకటనల పన్నును వసూలు చేసే అర్హత లేదు. భారత ప్రభుత్వం నుండి పరిహారాన్ని క్లెయిము చేయడానికి, 2015-16 ఏడాదికి సంబంధించిన వసూలు వివరాలను అందించాలని సీడీఎంఏని వాణిజ్య పన్నుల కమిషనర్ (సీసీటీ) అభ్యర్థించడమైనది (2016 డిసెంబర్). సీడీఎంఏ 2018 ఫిబ్రవరిలో సీసీటీకి నిర్ణీత ఫార్మాట్‌లో వసూలు ధ్రువపత్రంతో పాటు వసూలు వివరాలను అందించడం జరిగింది. అయితే, సీసీటీ 2021 సెప్టెంబర్ నాటికి ₹ 31.89 కోట్ల[114] అంచనా వేసిన పరిహారాన్ని విడుదల చేయలేదు. పట్టణ స్థానిక సంస్థలకు పరిహారం విడుదల కొరకు సీడీఎంఏ ప్రభుత్వంతో ఈ విషయాన్ని ముందుకు తీసుకువెళ్ళలేదని రికార్డుల నుండి గమనించడమైనది.

ప్రభుత్వం 2020లో 09వ చట్టం ప్రకారం ఏపీఎం చట్టాన్ని సవరించడం జరిగింది. ఏపీఎం చట్టంలోని సెక్షన్ 115 నుండి 119 వరకు 'ప్రకటనలు' అనే మాట ఎక్కడ ఉన్నా 'ప్రదర్శనా పరికరాలు'తో భర్తీ చేయడమైనది. ఇంకా, పై సెక్షన్ 119ని భర్తీ చేసి, సంఘం నిర్ణయించినట్టి నిబంధనలు మరియు షరతులపై ఒకేసారి ఒక ఏడాదికి మించని కాలానికి ప్రదర్శనా పరికరాలపై నమోదు రుసుములు మరియు అనుమతి రుసుములను వసూలు చేయడానికి పట్టణ స్థానిక సంస్థ కమిషనర్‌కు అధికారమివ్వడమైనది.

అయితే, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, 2022 ఫిబ్రవరి నాటికి రిజిస్ట్రేషన్ మరియు ఈ రుసుము వసూలు ప్రక్రియ పూర్తి కాలేదు. దీని కారణంగా, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు కోల్పోయిన ఆదాయాన్ని ఆడిట్ అంచనా వేయలేకపోవడమైనది.

[114] 2015-16 సంవత్సరంలో పట్టణ స్థానిక సంస్థలు వసూలు చేసిన మొత్తం

### 5.1.4 వినోదపు పన్ను

ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 258 మరియు 686-ఎ(3)((xv)(డి)), వినోదపు పన్నును (ఈటీ), రాష్ట్ర ప్రభుత్వం (వాణిజ్య పన్నుల శాఖ) విధించి, వసూలు చేసి, పట్టణ స్థానిక సంస్థలకు జమ చేయాలని నిర్దేశిస్తుంది. జీఎస్టీ హయాంలో, భారత రాజ్యాంగంలోని షెడ్యూల్ VIIలో జాబితా IIలో ఎంట్రీ 62గా[115] వినోదపు పన్ను జీఎస్టీలో ఇమిడిపోవడం జరిగింది. ఏపీజీఎస్టీ చట్టం, 2017లోని సెక్షన్ 174(ii) ప్రకారం 2017 జూలై 1 నుండి ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను చట్టం, 1939 కూడా రద్దు చేయడం జరిగింది.

నష్టాన్ని క్లెయిమ్ చేయడానికి, పట్టణ స్థానిక సంస్థలకు పరిహారం విడుదల చేయాలని సీడీఎంఏ ప్రభుత్వాన్ని అభ్యర్థించడమైనది (2018 నవంబర్). ప్రభుత్వ ఆదేశాల మేరకు, వినోదపు పన్నులో జరిగిన నష్టానికి బదులుగా నష్టపరిహారాన్ని విడుదల చేయాలని సీసీటీని సీడీఎంఏ అభ్యర్థించింది (2019 మార్చ్).

అయితే, 2022 ఫిబ్రవరి నాటికి సీసీటీ పరిహారాన్ని విడుదల చేయలేదు. ఆ విధంగా, రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి సగటున ఏడాదికి ₹ 130.00 కోట్లుగా నష్టం అంచనా వేయడమైనది. ఇంకా, సీడీఎంఏ 2019 మార్చ్ నుండి ప్రభుత్వంతో ఈ విషయాన్ని ముందుకు తీసుకువెళ్ళలేదు.

### 5.1.5 నీటి ఛార్జీలు

ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 214(ఎఫ్) మరియు ఏపీఎం చట్టంలోని సెక్షన్ 141 ప్రకారం, పట్టణ స్థానిక సంస్థలు పౌరులకు నీటి సరఫరా చేసినందుకు నీటి ఛార్జీలను నిర్ణయించవచ్చు. పట్టణ స్థానిక సంస్థలు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం/మండలి తీర్మానం ద్వారా నిర్ణీత నెలవారీ నీటి ఛార్జీలను వసూలు చేయడం జరుగుతోంది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, నీటి ఛార్జీల వసూలు ప్రభావవంతంగా లేదు. 2021 మార్చ్ నాటికి ₹ 43.26 కోట్ల[116] చార్జీల పాత బకాయిలు ఉన్నాయి. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు డిమాండ్ జారీ చేసిన మరియు వసూలు చేసిన నీటి ఛార్జీల వివరాలను దిగువ ***పట్టిక 5.11లో*** ఇవ్వడమైనది:

**పట్టిక 5.11: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో నీటి ఛార్జీల వసూలు వివరాలు**

*(₹ కోట్లలో)*

| వివరాలు | 2016-17 | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 |
|---|---|---|---|---|---|
| డిమాండు | 67.47 | 71.21 | 79.81 | 93.55 | 87.30 |
| వసూలు | 28.59 | 28.22 | 22.43 | 28.62 | 44.04 |
| నిల్వ | 38.87 | 42.99 | 57.38 | 64.93 | 43.26 |
| వసూలు శాతం | 42 | 40 | 28 | 31 | 50 |

### 5.1.6 వాణిజ్య సంస్థల నుండి అద్దెలు

ప్రైవేట్ వ్యక్తులు/సంస్థలకు అద్దెకిచ్చిన భవనాల నుండి అద్దెను వసూలు చేయడానికి పట్టణ స్థానిక సంస్థలకు అధికారం ఇవ్వబడింది. అద్దెను కాలానుగుణంగా సవరించాలి. ప్రభుత్వం ప్రస్తుత ఆదేశాల ప్రకారం పట్టణ స్థానిక సంస్థలు క్రమం తప్పకుండా అద్దెలను సవరిస్తుండగా, దిగువ ***పట్టిక 5.12*** లో వివరించినట్టు 20 మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో[117] 2021 మార్చ్ చివరి నాటికి ₹ 34.16 కోట్ల మొత్తం అద్దె బకాయిలు ఉన్నట్లు గమనించడమైనది:

115 వినోదాలు, వేడుకలు, బెట్టింగ్ మరియు జూదంతో సహా విలాస వస్తువులపై పన్నులు

116 అద్దంకి నగర పంచాయతీ మరియు విశాఖపట్నం నగరపాలక సంస్థ సమాచారం అందించలేదు, ఏలూరు నగరపాలక సంస్థ 2016-20 కాలానికి, పెనుకొండ నగర పంచాయతీ 2020-21 సంవత్సరానికి సమకూర్చాయి

117 మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పూర్వపు మంగళగిరి పురపాలక సంఘానికి సంబంధించిన సమాచారాన్ని అందించలేదు

**పట్టిక 5.12: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో అద్దె బకాయిల వివరాలు**

| వివరాలు | 2016-17 | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 |
|---|---|---|---|---|---|
| దుకాణాల సంఖ్య | 4,875 | 4,910 | 4,970 | 5,012 | 4,909 |
| నిండిన దుకాణాలు | 4,603 | 4,643 | 4,725 | 4,729 | 4,586 |
| ఖాళీగా ఉన్నవి | 272 | 267 | 245 | 283 | 323 |
| డిమాండు (₹ కోట్లలో) | 32.68 | 38.67 | 33.58 | 40.72 | 51.96 |
| వసూలు (₹ కోట్లలో) | 17.31 | 22.29 | 17.30 | 19.91 | 17.80 |
| నిల్వ (₹ కోట్లలో) | 15.37 | 16.38 | 16.28 | 20.82 | 34.16 |
| వసూలు శాతం | 53 | 58 | 52 | 49 | 34 |

ఇంకా, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలోవున్న 4,909 షాపులలో 323 షాపులు 2021 మార్చ్ చివరి నాటికి ఖాళీగా ఉన్నాయి మరియు ఆదాయాన్ని ఆర్జించలేదు.

## 5.1.7 వాణిజ్య లైసెన్సు

ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 521, 622 (2) మరియు ఏపీఎం చట్టంలోని సెక్షన్ 279 నుండి 280 ప్రకారం, ప్రతి వాణిజ్య లైసెన్సు లేదా వ్రాతపూర్వక అనుమతికి కార్పొరేషన్ అనుమతితో కాలానుగుణంగా కమీషనర్ నిర్ణయించేటటువంటి రేటు చొప్పున ఫీజును విధించవచ్చు.

దిగువ ***పట్టిక 5.13*** లో వివరించినట్టు మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థల (15) రికార్డులు/సమాచార పరిశీలనలో 2021 మార్చ్ చివరి నాటికి ₹ 11.63 కోట్లు[118] వాణిజ్య లైసెన్సు ఫీజుల వసూలులో బకాయిలు ఉన్నట్లు తేలింది:

**పట్టిక 5.13: మచ్చుకు తనిఖీచేసిన పట్టణ స్థానిక సంస్థలలో వాణిజ్య లైసెన్సు ఫీజు డిమాండు, వసూలు, నిల్వ వివరాలు**

*(₹ కోట్లలో)*

| సంవత్సరం | డిమాండు | వసూలు | నిల్వ |
|---|---|---|---|
| 2016-17 | 17.43 | 13.39 | 4.03 |
| 2017-18 | 21.25 | 15.90 | 5.35 |
| 2018-19 | 25.23 | 18.15 | 7.08 |
| 2019-20 | 29.47 | 21.14 | 8.33 |
| 2020-21 | 34.43 | 22.80 | 11.63 |

అందువల్ల, వ్యాపార సంస్థలు చెల్లుబాటు అయ్యే లైసెన్సులు లేకుండా పని చేయడం కొనసాగుతోందనీ, వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణను పర్యవేక్షించడానికి ఎట్టి యంత్రాంగం లేదని గమనించడమైనది.

## 5.1.8 లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం

రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అనామోద లేఅవుట్‌లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణ నియమాలు 2020, జారీ చేయడమైనది (2020 జనవరి)[119]. ఈ పథకాన్ని సంచాలకులు, పట్టణ మరియు గ్రామీణ ప్రణాళిక (డీటీసీపీ) ఆన్‌లైన్ మాడ్యూల్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతోంది. అయితే, నియమం 14 ప్రకారం, వసూలు చేసిన మొత్తాన్ని ప్రత్యేక ఖాతాలో ఉంచి, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సౌకర్యాల మెరుగుదల కొరకు మాత్రమే వినియోగించాలి. నియమం 15, ఖాళీ స్థల ఛార్జీల కోసం వసూలు చేసిన మొత్తాన్ని దానిని వసూలు చేసిన ప్రయోజనం కోసం ఉపయోగించాలని నిర్దేశిస్తుంది. క్రమబద్ధీకరణ ద్వారా వచ్చే ఆదాయాన్ని సంబంధిత పట్టణాభివృద్ధి సంస్థలు/స్థానిక

[118] ఐదు పట్టణ స్థానిక సంస్థలు (హిందూపురం, అద్దంకి, పెనుకొండ, విశాఖపట్నం మరియు మంగళగిరి-తాడేపల్లి) సమాచారం అందించలేదు
[119] జీఓఎంఎస్ సంఖ్య10 తేదీ 08/01/2020

సంస్థలు స్వయం సమృద్ధిగా మారడానికి ఆదాయ ఉత్పత్తికి దారితీసే మూలధన పనుల కోసం ప్రత్యేకంగా వినియోగించాలని కూడా నియమం 16 నిర్దేశిస్తుంది.

2022 ఫిబ్రవరి నాటికి, పట్టణ స్థానిక సంస్థలు/పట్టణాభివృద్ధి సంస్థలు 10,135 అనధికార లేఅవుట్‌లు/ప్లాట్‌లను లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం 2020 క్రింద ఆమోదించాయి. ఈ పథకం క్రింద పొందిన ₹ 278.46 కోట్లు (పట్టణాభివృద్ధి సంస్థలకు ₹ 124.27 కోట్లు మరియు పట్టణ స్థానిక సంస్థలకు ₹ 154.19 కోట్లు) పీనల్ మొత్తాన్ని డీటీసీపీ ఖాతాకు జమ చేయడం జరిగింది. అయితే, సంబంధిత ప్రాంతాలలో ఆదాయ ఉత్పత్తికి దారితీసే మూలధన పనుల కోసం వినియోగించుకునేందుకు డీటీసీపీ వసూలు చేసిన మొత్తాన్ని పట్టణ స్థానిక సంస్థలు మరియు పట్టణాభివృద్ధి సంస్థలకు బదిలీ చేయలేదని గమనించడమైనది.

### 5.1.9 భవన జరిమానా పథకం (బీపీఎస్)

అనధికారికంగా, మంజూరైన ప్లాన్‌కు భిన్నంగా నిర్మించిన భవనానికి జరిమానా విధించేందుకు నియమాలు/ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది (2019 జనవరి)[120]. నిర్మించిన భవనంలోని అన్ని అంతస్తులలోని మొత్తం ఉల్లంఘించిన నిర్మిత ప్రాంతానికి జరిమానా ఛార్జీలను విధించడం జరుగుతుంది. ఈ నిబంధనల ప్రకారం సమర్థ అధికారి[121] వసూలు చేసిన మొత్తాన్ని ప్రత్యేక ఖాతాలో సమర్థ అధికారి నియంత్రణలో ఉంచి, నిర్వహించాలనీ, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సౌకర్యాల మెరుగుదల కోసం మాత్రమే వినియోగించాలని భవన జరిమానా పథకంలోని నియమం 15 పేర్కొంటోంది. నియమం 16 ప్రకారం, సాఫ్ట్‌వేర్ మరియు ఇతర సమస్యల వల్ల ఎదురయ్యే పథకానికి సంబంధించిన ఏవైనా ఫిర్యాదులను పరిష్కరించడానికి డీటీసీపీ పర్యవేక్షణ అధికారిగా ఉంటారు.

➢ వెబ్‌సైట్ పనిచేయని కారణంగా మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు బీపీఎస్ కోసం వచ్చిన దరఖాస్తుల ఖరారుకు సంబంధించిన రికార్డులు/సమాచారాన్ని అందించలేదు. వెబ్‌సైట్ పని చేయకపోవడానికి గల కారణాలను కోరినప్పటికీ, డీటీసీపీ తెలుపలేదు.

  మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో (14) అందుబాటులో ఉన్న సమాచారం నుండి, బీపీఎస్ క్రింద జరిమానా ఛార్జీల కోసం డీటీసీపీ నుండి ₹ 74.11 కోట్ల మొత్తం అందలేదని గమనించడమైనది. డీటీసీపీ నుండి అందవలసిన బీపీఎస్ వివరాలు క్రింది పట్టికలో ఇవ్వడమైనది:

**పట్టిక 5.14: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో డీటీసీపీ నుండి అందవలసిన మొత్తాల వివరాలు**

*(₹ కోట్లలో)*

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | పరిష్కరించిన దరఖాస్తుల సంఖ్య | జమ చేసి డీటీసీపీ వద్ద ఆపి పెట్టుకున్న మొత్తం |
|---|---|---|---|
| 1 | గుంటూరు నగరపాలక సంస్థ | 2,176 | 24.00 |
| 2 | తిరుపతి నగరపాలక సంస్థ | 1,393 | 21.90 |
| 3 | ఏలూరు నగరపాలక సంస్థ | 339 | 6.82 |
| 4 | మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ | 103 | 0.57 |
| 5 | హిందూపురం పురపాలక సంఘం | 114 | 1.64 |
| 6 | తాడిపత్రి పురపాలక సంఘం | 79 | 1.40 |
| 7 | తణుకు పురపాలక సంఘం | 338 | 4.86 |
| 8 | ధర్మవరం పురపాలక సంఘం | 61 | 0.53 |
| 9 | పెద్దాపురం పురపాలక సంఘం | 130 | 0.92 |
| 10 | పొన్నూరు పురపాలక సంఘం | 97 | 0.87 |
| 11 | కావలి పురపాలక సంఘం | 731 | 8.80 |

120 జీఓఎంఎస్ సంఖ్య 14, ఎంఏ&యూడీ(ఎం) శాఖ, తేదీ 04/01/2019

121 'సమర్థ అధికారి' అంటే పట్టణ స్థానిక సంస్థల పరిధిలోకి వచ్చే ప్రాంతాల విషయంలో పురపాలక కమీషనర్ అని అర్థం

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | పరిష్కరించిన దరఖాస్తుల సంఖ్య | జమ చేసి డీటీసీపీ వద్ద ఆపి పెట్టుకున్న మొత్తం |
|---|---|---|---|
| 12 | బొబ్బిలి పురపాలక సంఘం | 99 | 1.49 |
| 13 | పెడన పురపాలక సంఘం | 28 | 0.18 |
| 14 | పాలకొండ నగర పంచాయితీ | 17 | 0.13 |
| | **మొత్తం** | | **74.11** |

***గమనిక:*** *జీవీఎంసీ, చిలకలూరిపేట పురపాలక సంఘం మరియు కుప్పం, పెనుకొండ, అద్దంకి మరియు నందిగామ నగర పంచాయితీలు సమాచారాన్ని సమకూర్చలేదు.*

## 5.1.10 లేబర్ సెస్

భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం, 1996 భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు యొక్క వనరులను పెంపొందించే ఉద్దేశ్యంతో యజమానులు వెచ్చించే నిర్మాణ వ్యయంపై సెస్ విధింపు మరియు వసూలుకు వీలు కల్పిస్తుంది.

భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ నియమావళి, 1998లోని నియమం 5(2) ప్రకారం, నియమం 4 క్రింద సెస్ ఆదాయాన్ని వసూలు చేసిన ప్రభుత్వ కార్యాలయం, స్థానిక సంస్థ లేదా సెస్ కలెక్టరు దానిని ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు (ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ) బదిలీ చేయాలి. ఇంకా అట్టి కార్యాలయం మొత్తం వసూలు చేసిన సెస్‌లో ఒక శాతానికి మించకుండా వాస్తవ వసూలు ఖర్చులను మినహాయించుకోవచ్చు లేదా బోర్డు నుండి క్లెయిమ్ చేయవచ్చు.

ఎంపిక చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో[122] 15 పట్టణ స్థానిక సంస్థలు 2016-17 నుండి 2021-22 మధ్య కాలానికి సంబంధించి 2022 జనవరి నాటికి లేబర్ సెస్ క్రింద వసూలు చేసిన ₹ 55.39 కోట్లను ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు బదిలీ చేయలేదు. పట్టణ స్థానిక సంస్థల వారీగా పెండింగ్‌లో ఉన్న లేబర్ సెస్ బదిలీ వివరాలను దిగువ ***పట్టిక 5.15*** లో ఇవ్వడమైనది:

**పట్టిక 5.15: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో లేబర్ సెస్ వసూలు**

*(₹ కోట్లలో)*

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | వసూలు చేసిన లేబర్ సెస్ |
|---|---|---|
| 1 | గుంటూరు నగరపాలక సంస్థ | 6.81 |
| 2 | తిరుపతి నగరపాలక సంస్థ | 13.57 |
| 3 | ఏలూరు నగరపాలక సంస్థ | 3.91 |
| 4 | మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ | 12.55 |
| 5 | తణుకు పురపాలక సంఘం | 1.71 |
| 6 | హిందూపురం పురపాలక సంఘం | 2.50 |
| 7 | తాడిపత్రి పురపాలక సంఘం | 0.60 |
| 8 | చిలకలూరిపేట పురపాలక సంఘం | 2.18 |
| 9 | ధర్మవరం పురపాలక సంఘం | 1.49 |
| 10 | కావలి పురపాలక సంఘం | 3.09 |
| 11 | పెడన పురపాలక సంఘం | 0.28 |
| 12 | అద్దంకి నగర పంచాయితీ | 1.13 |
| 13 | నందిగామ నగర పంచాయితీ | 1.07 |

[122] మూడు పట్టణ స్థానిక సంస్థలు 1) బొబ్బిలి పురపాలక సంఘం, 2) కుప్పం పురపాలక సంఘం, 3) పాలకొండ నగర పంచాయతీ లేబర్ సెస్‌ను బోర్డుకు జమ చేశాయి. రెండు పట్టణ స్థానిక సంస్థలు 1) పెనుకొండ, 2) విశాఖపట్నం సమాచారం సమకూర్చలేదు

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | వసూలు చేసిన లేబర్ సెస్ |
|---|---|---|
| 14 | పెద్దాపురం పురపాలక సంఘం | 3.67 |
| 15 | పొన్నూరు పురపాలక సంఘం | 0.83 |
| | **మొత్తం** | **55.39** |

పట్టణ స్థానిక సంస్థలు వసూలు చేసిన లేబర్ సెస్‌ను బదిలీ చేయకపోవడం వల్ల, బోర్డ్‌కు ఆర్థిక వనరులను పెంపొందించడానికి చట్టం ఉద్దేశించిన లక్ష్యం నెరవేరలేదు.

### 5.1.11 హరిత రుసుము

5,000 చదరపు అడుగులు లేదా అంతకన్నా మించిన విస్తీర్ణంలో నిర్మించబడిన నిర్మాణాలకు సంబంధించి, భవన నిర్మాణ అనుమతులు జారీ చేసే సమయంలో చదరపు అడుగుకు మూడు రూపాయిల హరిత రుసుము విధించి ఏకీకృత స్టేట్ హెడ్ ఆఫ్ అకౌంట్ క్రింద వసూలు చేయాలని ప్రభుత్వం (2017 ఆగష్టు)[123] అన్ని పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించడమైనది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు అందించిన సమాచారాన్ని బట్టి 2018 నుండి 2022 మధ్య కాలంలో 15 మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు భవన నిర్మాణ అనుమతులను జారీచేసేటప్పుడు సంబంధిత దరఖాస్తుదారుల నుండి ₹ 12.91 కోట్ల హరిత రుసుము వసూలు చేసినట్లు గమనించడమైనది. ఐతే, పట్టణ స్థానిక సంస్థలు వసూలు చేసిన హరిత రుసుమును తప్పుగా వర్గీకరించడమైనది. 2022 జనవరి నాటికి సంబంధిత పద్దులకు ఆ మొత్తాన్ని బదిలీ చేయలేదు. పట్టణ స్థానిక సంస్థ వారీగా హరిత రుసుము పెండింగ్ జమలను క్రింది పట్టికలో ఇవ్వడమైనది:

**పట్టిక 5.16: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో వసూలు చేసిన హరిత రుసుము వివరాలు**

*(₹ కోట్లలో)*

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | జమ చేయవలసిన హరిత రుసుము |
|---|---|---|
| 1 | గుంటూరు నగరపాలక సంస్థ | 5.42 |
| 2 | తిరుపతి నగరపాలక సంస్థ | 2.87 |
| 3 | ఏలూరు నగరపాలక సంస్థ | 0.49 |
| 4 | మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ | 2.55 |
| 5 | తణుకు పురపాలక సంఘం | 0.38 |
| 6 | హిందూపురం పురపాలక సంఘం | 0.06 |
| 7 | చిలకలూరిపేట పురపాలక సంఘం | 0.32 |
| 8 | ధర్మవరం పురపాలక సంఘం | 0 |
| 9 | కావలి పురపాలక సంఘం | 0.16 |
| 10 | కుప్పం పురపాలక సంఘం | 0.01 |
| 11 | పాలకొండ నగర పంచాయితీ | 0 |
| 12 | అద్దంకి నగర పంచాయితీ | 0.32 |
| 13 | నందిగామ నగర పంచాయితీ | 0.12 |
| 14 | పెద్దాపురం పురపాలక సంఘం | 0.14 |
| 15 | పొన్నూరు పురపాలక సంఘం | 0.07 |
| | **మొత్తం** | **12.91** |

***గమనిక:*** *జీవీఎంసీ మరియు పెనుకొండ పట్టణ స్థానిక సంస్థలు సమాచారాన్ని సమకూర్చలేదు*

[123] జీ.ఎం.ఎస్ సంఖ్య 112 తేదీ 30/08/2017

### 5.1.12 దుర్వినియోగం

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళి (ఏపీఎఫ్‌సీ)లోని అధికరణం 3(3) ప్రజా ధనాన్ని ఒక నిర్దిష్ట వ్యక్తి లేదా సంఘంలోని ఒక వర్గం ప్రయోజనాల కోసం వినియోగించరాదని పేర్కొంటోంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళిలోని అధికారణాలు 5, 273, 294, 300, 301 మరియు 302 కూడా ప్రభుత్వ ధనంతో వ్యవహరించడంలో ప్రభుత్వ సేవకుల బాధ్యతలు, ప్రభుత్వ ఉద్యోగి వల్ల కలిగే ఏదైనా నష్టానికి బాధ్యత/జవాబుదారీతనం, అనుసరించాల్సిన విధానం మరియు డబ్బును తిరిగి వసూలు చేయడానికి ప్రారంభించాల్సిన చర్యలను నిర్దేశిస్తుంది.

ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా జరిగిన నష్టాలకు సంబంధించి ప్రభుత్వోద్యోగి నుండి దుర్వినియోగం చేసిన మొత్తం/నష్టంతో పాటు ఆర్‌బీఐ నిర్ణయించిన బ్యాంక్ రేటు చొప్పున రెండు శాతం అదనంగా వసూలు చేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించడమైనది (2006 ఫిబ్రవరి). నిబంధనల ప్రకారం నష్టం/దుర్వినియోగం క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారిచే నిర్ణయించబడుతుంది. ఇంకా, ప్రతిపాదిత వసూలు మొత్తం ప్రభుత్వానిదై ఉంటుంది.

తాడిపత్రి పురపాలక సంఘంలో 2019 మే నుండి జూలై మధ్య కాలంలో వసూలు చేసిన ₹ 28,21,559/-[124] మొత్తాన్ని బ్యాంక్/ట్రెజరీ యందు జమ చేయలేదని గమనించడమైనది. పురపాలక సంఘం వసూలు చేసిన మొత్తాన్ని జమచేయని బాధ్యుడైన ఉద్యోగిని (అప్పటి షరాఫ్) గుర్తించింది. ఇంకా 2021 నవంబర్ నాటికి పోలీస్ శాఖ వద్ద ఫిర్యాదు నమోదు చేయడం మినహా సంబంధిత ఉద్యోగి నుండి మొత్తాన్ని వసూలుకు పురపాలక సంఘం చర్యలు తీసుకోలేదు. పురపాలక సంఘానికి జరిగిన ₹ 28,21,559 ఆదాయ నష్టాన్ని సంబంధిత ఉద్యోగి నుండి వసూలు చేసి పూరించలేదు.

అంతేకాక, ₹ 14,45,375 ను వసూలు చేసిన వెంటనే బ్యాంక్/ఖజానాకు జమ చేయకుండా 36 రోజుల నుండి 63 రోజుల ఆలస్యంగా జమ చేయడం కూడా కోడ్ ఉల్లంఘనే అవుతుంది.

## 5.2 నిధులు/వ్యయ అవసరాల అంచనా

నియమాలకు అనుగుణంగా[125], కమీషనర్ ప్రతి ఏడాది, తదుపరి ఏడాదిలో రాబోవు రాబడి మరియు కాబోవు వ్యయాన్ని చూపుతూ బడ్జెట్ అంచనాను సిద్ధం చేయాలి. బడ్జెట్‌లో సమకూర్చవలసిన నిర్వహణ నిల్వ, దేవాదాయ మరియు ధర్మదాయ శాఖ నుండి వచ్చు రాబడులను, ప్రభుత్వ గ్రాంట్లు మరియు ఋణ పద్దుల నుండి వచ్చే రాబడులను మినహాయించి, సంవత్సరానికి అంచనా వేసిన వసూళ్లలో ఐదు శాతం కంటే తక్కువ ఉండకూడదు. బడ్జెట్‌ను కమిషనర్ సాధారణంగా నవంబర్ 15 దాటకుండా, మండలి ముందు ఉంచాలి. చైర్‌పర్సన్ ప్రతి ఏడాది డిసెంబర్ 31వ తేదీలోపు కమీషనర్ మరియు పురపాలక సంచాలకుల ద్వారా మండలి ఆమోదించిన బడ్జెట్ ప్రతిని ప్రభుత్వానికి సమర్పించాలి. నగరపాలక సంస్థ విషయంలో, కమీషనర్ ప్రతి ఏడాది నవంబర్ 10వ తేదీన లేదా అంతకు మునుపే తదుపరి ఏడాదికి సంబంధించిన బడ్జెట్ అంచనాలను సిద్ధం చేయించి స్టాండింగ్ కమిటీ ముందు ప్రవేశపెట్టాలి.

అయితే, మచ్చుకు తనిఖీ చేసిన 20 పట్టణ స్థానిక సంస్థలలో[126] 18 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి మండలి బడ్జెట్ అంచనాల తయారీ, సమర్పణ మరియు ఆమోదం మూడు నుండి 458 రోజుల వరకు ఆలస్యమయిందని గమనించడమైనది. అలాగే, వాటిని ప్రభుత్వానికి తదుపరి సమర్పణలో కూడా రెండు రోజుల నుండి 407 రోజుల

---

[124] 25/06/2019-₹ 3,94,426; 29/06/2019-₹ 5,88,779; 30/06/2019-₹ 5,69,809; 07/05/2019-₹ 3,13,502; 10/05/2019-₹ 3,66,937; 11/07/2019-₹ 2,88,106 మరియు 04/06/2019-₹ 3,00,000

[125] ఆంధ్రప్రదేశ్ పురపాలక సంస్థలు (బడ్జెట్ తయారీ, కేటాయింపులు మరియు నిధుల బదిలీ) నియమాలు, 1967

[126] కుప్పం, పెనుకొండ నగర పంచాయితీలు సమాచారం సమకూర్చలేదు. ఇవి కొత్తగా ఏర్పాటు చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు

వరకు ఆలస్యమయింది. బడ్జెటరీ ప్రణాళిక సమయానుచితంగా చేయవలసిన ప్రక్రియ కాబట్టి, ఆ ప్రక్రియ అమలు చేసే ఏడాది వరకు కొనసాగడం వలన అనుకున్న ఏడాదికి ప్రయోజనం చేకూరదు.

### 5.2.1 అవాస్తవిక బడ్జెట్ ప్రక్రియ

ఖర్చు అంచనా స్థానిక ప్రభుత్వం అందించే సేవలు, ఆ సేవలను అందించడానికి అయ్యే ఖర్చులపై ఆధారపడి ఉంటుంది. తగిన సేవా స్థాయిలను సాధించడానికి స్థానిక సంస్థ భరించాల్సిన మూలధనం మరియు ఓ & ఎం వ్యయం రెండింటినీ ఇందులో చేర్చాలి.

1960ల ప్రారంభంలో, జకారియా కమిటీ వివిధ స్థాయిలలోని పట్టణ స్థానిక సంస్థలకు కనీస ప్రమాణాల సేవలను రూపొందించింది మరియు పట్టణ స్థానిక సంస్థల ద్వారా అందించబడే ప్రతి పురపాలక సేవకు వార్షిక పునరావృత అవసరాలను అంచనా వేసింది. అందించే సేవలకు తగిన పన్నులు మరియు ఛార్జీలు విధిస్తే వివిధ సేవలను అందించడం సాధ్యమవుతుందని కూడా కమిటీ అభిప్రాయపడింది. పురపాలక సేవలను అందించడం ఖర్చుతో కూడుకున్నది కాబట్టి, సేవలను సమర్థవంతంగా అందించడం కోసం నిధుల అవసరాన్ని మరియు మూలాన్ని అంచనా వేయడానికి ప్రతి పురపాలక సేవ యొక్క వ్యయాన్ని శాస్త్రీయంగా అంచనా వేయడం అవసరం. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు సేవల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ అంచనాలను సిద్ధం చేయలేదని గమనించడమైనది.

ప్రత్యామ్నాయంగా, ప్రభుత్వం నుండి ఆశించిన నిధులు/గ్రాంట్ల కేటాయింపుల ఆధారంగా బడ్జెట్‌ను తయారు చేయడం జరిగింది. ఇంకా, పట్టణ స్థానిక సంస్థల బడ్జెట్ ఆమోదం కోసం నిర్దేశించబడిన తేదీ మునుపటి ఆర్థిక సంవత్సరం డిసెంబర్ 31 కాగా రాష్ట్ర బడ్జెట్‌ను సాధారణంగా ఫిబ్రవరి/మార్చ్ నెలలో శాసనసభ ముందు ప్రవేశపెట్టడం జరుగుతుంది. పట్టణ స్థానిక సంస్థలు వివిధ కార్యకలాపాలకు నిధుల వాస్తవ రాబడిపై కాకుండా, ఆశించిన నిధుల రాబడి ఆధారంగా వనరులను కేటాయించడం వలన, నిధుల రాబడిలో ఏవైనా కొరత ఏర్పడితే, ప్రణాళికాబద్ధమైన కార్యకలాపాల నిర్వహణ/అమలుపై ప్రభావం చూపుతుంది. ఆ విధంగా, ఈ పద్ధతి ప్రకారం బడ్జెట్ తయారీ చేయడంలో ప్రాథమిక లోపం ఉంది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో బడ్జెట్ అంచనాలు మరియు వాస్తవ రాబడులు, వ్యయ గణాంకాల మధ్య వ్యత్యాసాలను గమనించడమైనది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థల బడ్జెట్ అంచనాలు మరియు వాస్తవ గణాంకాల మధ్య వ్యత్యాసాల శాతాన్ని అంశాల వారీగా దిగువ ***పట్టిక 5.17***లో చూపడమైనది:

**పట్టిక 5.17: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో బడ్జెట్ అంచనాలు మరియు వాస్తవాల మధ్య వ్యత్యాసాల వివరాలు**

*(₹ కోట్లలో)*

| సంవత్సరం | రాబడులు | | | వ్యయం | | |
|---|---|---|---|---|---|---|
| | బడ్జెట్ అంచనా | వాస్తవ రాబడి | బడ్జెట్ అంచనాలలో వాస్తవ రాబడుల శాతం | బడ్జెట్ అంచనా | వాస్తవ వ్యయం | బడ్జెట్ అంచనాలలో వాస్తవ గణాంకాల శాతం |
| 2016-17 | 3,442.34 | 1,496.73 | 43 | 3,378.75 | 1,343.21 | 40 |
| 2017-18 | 2,695.26 | 1,440.59 | 53 | 2,900.57 | 1,291.00 | 45 |
| 2018-19 | 3,374.44 | 1,416.13 | 42 | 3,745.92 | 1,357.38 | 36 |
| 2019-20 | 4,463.58 | 1,266.96 | 28 | 4,351.41 | 1,124.24 | 26 |
| 2020-21 | 4,337.64 | 1,184.17 | 27 | 6,679.69 | 1,570.51 | 24 |

***మూలం:*** *మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు సమకూర్చిన సమాచారం*

పైన పేర్కొన్న వాటి నుండి చూసినట్లుగా 2016-21 మధ్య కాలంలో రాబడుల గణాంకాలకు సంబంధించి బడ్జెట్ అంచనా మరియు వాస్తవాల మధ్య వ్యత్యాసం 27 శాతం నుండి 53 శాతం వరకు వుండగా, వ్యయానికి సంబంధించి, వ్యత్యాసం 24 శాతం నుండి 45 శాతం వరకు ఉంది.

శాఖ ఆడిట్ పరిశీలనలను ఒప్పుకోవడమైనది (2022 డిసెంబర్).

### 5.2.2 వార్షిక పద్దులు

ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (పద్దుల తయారీ) నియమాలు, 2017 లోని నియమం 83 ప్రకారం, వివిధ ఆర్థిక నివేదికలతో కూడిన వార్షిక పద్దును తయారు చేయడం అనేది పద్దుల విభాగ అధిపతి బాధ్యత. కాగా, అంతిమ బాధ్యత పురపాలక సంఘం కమీషనర్ వహిస్తారు. వార్షిక పద్దులు తదుపరి ఆర్థిక సంవత్సరం జూన్ చివరిలోపు తయారు చేయాలి.

క్రింది అంశాలను గమనించడమైనది –

- 2016-21 మధ్య కాలంలో మూడు మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో[127] వార్షిక పద్దులను సకాలంలో తయారు చేయలేదు. ఇంకా, ఐదు మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు తణుకు, హిందూపురం మరియు పెడన పురపాలక సంఘాలు మరియు గుంటూరు, ఏలూరు నగరపాలక సంస్థలు 2020-21 వార్షిక పద్దులను 2022 ఫిబ్రవరి నాటికి ఖరారు చేయలేదు.

- ఏపీఎంసీ చట్టంలోని సెక్షన్ 193 ప్రకారం, పద్దుల పరిశీలకులు వారానికొకసారి పురపాలక ఖాతాల పరిశీలన మరియు ఆడిట్‌ను నిర్వహించి, దానిమీద ఎప్పటికప్పుడు స్టాండింగ్ కమిటీకి నివేదించాలి. స్టాండింగ్ కమిటీ కూడా ఎప్పటికప్పుడు సముచిత కాలానికి సంబంధించి స్వతంత్రంగా ఖాతాల పరిశీలన మరియు ఆడిట్‌ను నిర్వహించాలి,

  అయితే, మచ్చుకు తనిఖీ చేసిన నగరపాలక సంస్థలలో పద్దుల పరిశీలకులు ఖాతాలను వారాలవారీగా పరిశీలన మరియు తనిఖీని నిర్వహించడం లేదనీ, అట్టి వాటి మీద స్టాండింగ్ కమిటీకి నివేదించడంలేదని గమనించడమైనది.

- సెక్షన్ 195(3) ప్రకారం, ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన వెంటనే పద్దుల పరిశీలకులు స్టాండింగ్ కమిటీకి గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొత్తం ఖాతాలపై నివేదికను అందజేయాలి.

  అయితే, మచ్చుకు తనిఖీ చేసిన నగరపాలక సంస్థలలో ఖాతాలకు సంబంధించిన నివేదికలను ఏ ఒక్క ఆర్థిక సంవత్సరంలోకూడా స్టాండింగ్ కమిటీకి పద్దుల పరిశీలకులు అందజేయలేదు.

## 5.3 వనరు–వ్యయం అంతరం

పట్టణ స్థానిక సంస్థలు 2016-17 నుండి 2020-21 మధ్య కాలంలో రెవెన్యూ వ్యయాలను తీర్చడానికి మాత్రమే సొంత వనరులను ఆర్జించ గలిగాయి. 2019-20 సంవత్సరంలో, పట్టణ స్థానిక సంస్థలు రెవెన్యూ వ్యయంలో 51 శాతం మేరకు సొంత ఆదాయాన్ని ఆర్జించాయి. పట్టణ స్థానిక సంస్థలు వికేంద్రీకరించిన విధుల క్రింద అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టడం కోసం సొంత ఆదాయాన్ని పొందలేకపోయాయి. సొంత రాబడిని రెవెన్యూ వ్యయాలతో పోల్చినప్పుడు దిగువ ***పటం 5.4*** లో చూపిన విధంగా అంతరాలు వెల్లడయ్యాయి. వీటిని పట్టణ స్థానిక సంస్థలు అభిలషణీయ స్థాయికి తగ్గించాలి.

[127] తణుకు, హిందూపురం పురపాలక సంఘాలు మరియు ఏలూరు నగరపాలక సంస్థ

పటం 5.4: పట్టణ స్థానిక సంస్థల రెవెన్యూ వ్యయంతో సొంత రాబడి పోలిక




*మూలం: పట్టణ స్థానిక సంస్థలలో వ్యయ అంతరం*

### *సారాంశం:*

- *పట్టణ స్థానిక సంస్థలు ఎక్కువగా ద్రవ్య బదిలీలపై ఆధారపడి ఉన్నాయి. సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల భారత ప్రభుత్వం నుంచి కేటాయించిన ద్రవ్య బదిలీలు అందలేదు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు ఆర్థిక సంఘం గ్రాంట్‌లను ఆలస్యంగా విడుదల చేసింది.*
- *బడ్జెట్ తయారీ ప్రక్రియ అవాస్తవికంగా ఉంది. ప్రతి పురపాలక సేవ ఖరీదును శాస్త్రీయంగా అంచనా వేయలేదు. ఇది రాబడి మరియు వ్యయం రెండింటికి సంబంధించి అంచనా మరియు వాస్తవాల మధ్య వ్యత్యాసాలకు దారితీసింది.*

### *సిఫార్సులు:*

- *ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు ద్రవ్య గ్రాంట్ల బదిలీ మరియు లభ్యతను సకాలంలో అందేటట్లు చూడాలి. పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను సమీక్షించడానికి మరియు పట్టణ స్థానిక సంస్థలకు నిధులను అందించడానికి సకాలంలో రాష్ట్ర ఆర్థిక సంఘాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.*
- *వాస్తవ రాబడులను నిర్ధారించుకున్న తరువాత మరియు ప్రజలకు అందించే అన్ని పురపాలక సేవల ఖరీదును సరిగా నిర్ణయించిన తరువాత ఆదాయం మరియు వ్యయాలను పరిగణనలోకి తీసుకుని వాస్తవిక బడ్జెట్‌లను సిద్ధం చేయడానికి పట్టణ స్థానిక సంస్థలను ప్రభుత్వం ప్రేరేపించాలి.*

## అధ్యాయం VI

## పట్టణ స్థానిక సంస్థల మానవ వనరులు

పేజీలు 71–79

# అధ్యాయం VI
# పట్టణ స్థానిక సంస్థల మానవ వనరులు

సిబ్బంది, సమృద్ధి మరియు సిబ్బంది పనితీరు వంటి మానవ వనరుల లభ్యత, సమృద్ధి, సిబ్బంది పనితనం, స్థానిక ప్రభుత్వ సేవల/పురపాలక సేవల ఏర్పాటు, పట్టణ స్థానిక సంస్థల సామర్థ్య పెంపుదల వంటి అంశాలు, నియమాలు/నిబంధనల ప్రకారం లేవు. పట్టణ స్థానిక సంస్థలలో సిబ్బందిని అంచనా వేయుట, నియామకం మరియు సిబ్బంది యొక్క సేవా నిబంధనలను నిర్ణయించే అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తన వద్దే ఉంచుకుంది. అందువల్ల, మానవ వనరుల విషయంలో పట్టణ స్థానిక సంస్థలకు స్వయంప్రతిపత్తి లేదు. పట్టణ స్థానిక సంస్థలకు సిబ్బంది కొరత ఉంది, ఎందుకంటే మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో మంజూరైన పోస్టులలో 20 శాతం ఖాళీగా ఉన్నాయి, ఇది సేవలను సమర్థవంతంగా అందించడాన్ని ప్రభావితం చేసింది. పట్టణ స్థానిక సంస్థలు సేవలను అందించుట కోసం ఎక్కువగా పొరుగుసేవ సిబ్బందిపై ఆధారపడి ఉన్నాయి.

## 6 పట్టణ స్థానిక సంస్థల మానవ వనరులు

## 6.1 సిబ్బందిపై పట్టణ స్థానిక సంస్థలకు పరిమిత అధికారాలు

పట్టణ స్థానిక సంస్థల సాధికారత కోసం తగినంత మరియు అర్హత కలిగిన సిబ్బంది అవసరము.

సిబ్బంది యొక్క అంచనా అనేది పట్టణ స్థానిక సంస్థలు చేపట్టే విధులపై ఆధారపడి ఉండాలి మరియు చాలా విధులు సేవా ఆధారితమైనవి కనుక సహేతుకమైన సమయంలో అందించేలా ఉండాలి. సేవలు, అందించాల్సిన భౌగోళిక విస్తీర్ణం, జనాభా, ఇప్పటికే ఉన్న ఆస్తుల సంఖ్య, అందించాల్సిన సేవల స్వభావం మొదలైన వివిధ ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని ఈ అంచనాను పట్టణ స్థానిక సంస్థలు స్వయంగా చేయవచ్చు.

సిబ్బంది అవసరాన్ని అంచనా వేయడానికి లేదా అవసరమైన సిబ్బందిని నియమించుకోవడానికి పట్టణ స్థానిక సంస్థలకు అధికారం లేదని మేము గమనించాము. ఈ అధికారాలను[128] ప్రభుత్వం కలిగి ఉంది.

ఇంకా, ఏపీఎంసీ చట్టం యొక్క అధ్యాయం IV మరియు ఏపీఎం చట్టం యొక్క భాగం II & III, ఒక నగరపాలక సంస్థ/పురపాలక సంఘం యొక్క ఏదైనా అధికారి లేదా ప్రభుత్వోద్యోగిని ఒక పట్టణ స్థానిక సంస్థ నుండి మరొక పట్టణ స్థానిక సంస్థకి లేదా ఏదైనా ఇతర స్థానిక అధికార సంస్థకు నియమించడానికి మరియు బదిలీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుమతిస్తాయి. ఏదైనా అధికారి లేదా ఉద్యోగిపై జరిమానా విధించే పట్టణ స్థానిక సంస్థ యొక్క ఏదైనా ఉత్తర్వుపై అప్పీల్ చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉంటుంది.

### 6.1.1 సిబ్బంది నియామకం

పట్టణ స్థానిక సంస్థలను నియంత్రించే చట్టాలకు అనుగుణంగా, రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థల సిబ్బంది మరియు అధికారుల వర్గీకరణ, నియామక విధానం, సేవా నిబంధనలు, జీత భత్యాలు, క్రమశిక్షణ మరియు ప్రవర్తనను నియంత్రిస్తుంది. పట్టణ స్థానిక సంస్థల్లో అన్ని వర్గాల ఉద్యోగాల నియామక నిర్ణయాధికారం ప్రభుత్వానిదే.

### 6.1.2 సిబ్బందిపై అధికారాలు

పట్టణ స్థానిక సంస్థల సిబ్బందికి సంబంధించి, డిప్యుటేషన్‌లో ఉంటే తప్ప, సిబ్బందికి పదోన్నతులు కల్పించడం, క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం, జరిమానాలు విధించడం వంటి అధికారాలను కూడా పట్టణ స్థానిక సంస్థలకు

128 ఏపీఎం చట్టంలోని సెక్షన్లు 72 నుండి 80 వరకు

అప్పగించలేదు. కమీషనర్ సహా సిబ్బందిని నియమించి, వారిని జవాబుదారీగా ఉంచే అధికారం నగర ప్రభుత్వానికి ఉండాలని ఎస్ఏఆర్సీ (2007) అభిప్రాయపడింది.

### 6.1.3 సిబ్బంది యొక్క ఆవశ్యకతపై అసంబద్ధ అంచనా

తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు పట్టణ స్థానిక సంస్థల్లో పౌరసేవలు అందించడానికి జనాభా ప్రాతిపదిక కావున, జనాభా ప్రాతిపదికన పరిపాలన, రెవెన్యూ, ప్రజారోగ్యం, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల్లో పోస్టుల మంజూరుకు నిబంధనలు రూపొందించారు[129]. ఇంకా, ప్రమాణాల వృద్ధి కోసం జనాభా ఆధారంగా క్రింద చూపిన విధంగా పట్టణ స్థానిక సంస్థలను ఆరు వర్గాలుగా వర్గీకరించారు:

**పట్టిక 6.1: పట్టణ స్థానిక సంస్థల వర్గీకరణ**

| వర్గం | జనాభా శ్రేణి | ఆదాయ శ్రేణి |
|---|---|---|
| I | 40,000 కంటే తక్కువ | ₹ 3 కోట్ల వరకు ఆదాయం |
| II | 40,000–1,00,000 | ₹ 3 కోట్ల పైన మరియు ₹ 10.00 కోట్ల వరకు |
| III | 1,00,000–3,00,000 | ₹ 10.00 కోట్ల పైన మరియు ₹ 20.00 కోట్ల వరకు |
| IV | 3,00,000–5,00,000 | ₹ 20.00 కోట్ల పైన మరియు ₹ 50.00 కోట్ల వరకు |
| V | 5,00,000–10,00,000 | ₹ 50.00 కోట్ల పైన మరియు ₹ 100.00 కోట్ల వరకు |
| VI | 1,00,00,000 కంటే ఎక్కువ | ₹ 100 కోట్లకు పైగా |

అయితే, తనిఖీలో గమనించిందేమంటే

(i) మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థల్లో మంజూరైన సిబ్బంది సంఖ్యను విశ్లేషించగా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా మంజూరైన సిబ్బంది సంఖ్య లేదని తేలింది. ప్రతి విభాగంలో కొన్ని అధికారస్థాయిలలో మంజూరైన సిబ్బంది సంఖ్య ఎక్కువగా మరియు కొన్ని అధికారస్థాయిలలో తక్కువగా ఉన్నట్లు కూడా ఆడిట్ గమనించింది. ఉదాహరణకు ఏలూరు నగరపాలక సంస్థ, పరిపాలనా విభాగంలో సీనియర్ అసిస్టెంట్ స్థాయిలో సిబ్బంది మంజూరి తక్కువగా (5) ఉంది, అదే విభాగంలో జూనియర్ అసిస్టెంట్ స్థాయిలో సిబ్బంది మంజూరి ఎక్కువగా (13) ఉంది. అదేవిధంగా రెవెన్యూ విభాగంలో రెవెన్యూ అధికారి స్థాయిలో సిబ్బంది మంజూరి తక్కువగా(1), రెవెన్యూ ఇనస్పెక్టర్ స్థాయిలో సిబ్బంది మంజూరి ఎక్కువగా (4) ఉంది. అదేవిధంగా, మచ్చుకు తనిఖీ చేసిన అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ప్రతి విభాగంలో ఒక స్థాయిలో సిబ్బంది మంజూరి ఎక్కువగా, మరో స్థాయిలో సిబ్బంది మంజూరి తక్కువగా ఉంది.

నిబంధనల ప్రకారం విభాగాల వారీగా అవసరమైన సిబ్బంది, మంజూరైన సిబ్బంది, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలో ఎక్కువ/తక్కువగా నిర్వహించిన పోస్టుల వివరాలు క్రింది ***పట్టిక 6.2*** లో ఇవ్వబడ్డాయి:

**పట్టిక 6.2: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఎక్కువ/తక్కువగా మంజూరైన సిబ్బంది వివరాలు**

| క్రమ సంఖ్య | విభాగం పేరు | నిబంధనల ప్రకారం అవసరమైన సిబ్బంది | మంజూరైన సిబ్బంది | నిర్దిష్ట స్థాయిలో ఎక్కువ | నిర్దిష్ట స్థాయిలో తక్కువ |
|---|---|---|---|---|---|
| 1 | పరిపాలన | 2,087 | 2,214 | 241 | 114 |
| 2 | రెవెన్యూ | 825 | 738 | 7 | 94 |
| 3 | అకౌంట్స్ | 139 | 114 | 6 | 31 |
| 4 | ప్రజారోగ్యం | 1,195 | 1,182 | 102 | 115 |
| 5 | ఇంజనీరింగ్ | 1,061 | 993 | 43 | 111 |
| 6 | పట్టణ ప్రణాళిక | 1,030 | 946 | 53 | 137 |
| | **మొత్తం** | **6,337** | **6,187** | **452** | **602** |

[129] జిఓఎంఎస్ నం.218 తేదీ 15/06/2011

మచ్చుకు తనిఖీ చేసిన ప్రతి పట్టణ స్థానిక సంస్థ వారీగా ప్రతి స్థాయిలో పోస్టుకి సంబంధించి అవసరమైన మరియు మంజూరైన సిబ్బంది వివరాలు ***అనుబంధం 6.1 & 6.2*** లో సవివరంగా ఇవ్వబడ్డాయి.

(ii) మంగళగిరి పురపాలక సంఘం మరియు తాడేపల్లి పురపాలక సంఘం పరిధిలోని ప్రాంతాలను పెద్ద పట్టణ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై (2021 మార్చ్)[130] చేసి మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థగా స్థాయిని పెంచింది. పర్యవసానంగా, 2021 జూలైలో కొత్తగా ఏర్పాటైన నగరపాలక సంస్థకు 336 పోస్టుల మంజూరు కోసం నగరపాలక సంస్థ సీడీఎంఏకి ప్రతిపాదనను సమర్పించింది. అయితే ఈ ప్రతిపాదనను 2021 నవంబర్ నాటికి రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఖరారు చేయలేదు.

అయితే, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా నగరపాలక సంస్థ ప్రతిపాదనను సమర్పించినట్లు ఆడిట్ గుర్తించింది. శానిటరీ మేస్త్రీ/శానిటరీ జవాన్ కేటగిరీలో 19 పోస్టులను తక్కువగా ప్రతిపాదించింది మరియు అన్ని క్యాడర్లకు అర్హమైన 55 పోస్టులకు బదులుగా 95 పోస్టులను ప్రతిపాదించింది. జాయింట్ డైరెక్టర్ స్థాయిలో కమీషనర్ పోస్టుకు నగరపాలక సంస్థ అర్హత కలిగి ఉండగా, నిబంధనలను ఉల్లంఘించి ప్రాంతీయ డైరెక్టర్ స్థాయిలో కమీషనర్ పోస్టును నగరపాలక సంస్థ ప్రతిపాదించింది. క్యాడర్/కేటగిరీ వారీగా ప్రతిపాదనల వివరాలు ***అనుబంధం 6.2*** లో ఇవ్వబడ్డాయి.

ఇంకా, నగరపాలక సంస్థ వివిధ క్యాడర్లలో[131] ప్రతిపాదించిన 336 పోస్టులలో 194 పోస్టులను అధికంగా ఎలాంటి ప్రమాణాలు/హేతుబద్ధతను పాటించకుండా ప్రతిపాదించింది. నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఈ పోస్టులు అనుమతించబడవు.

## 6.2 సిబ్బంది సమృద్ధి మరియు పనితీరు

### 6.2.1 పట్టణ స్థానిక సంస్థలలో సరిపడా సిబ్బంది లేరు

భారీ ఖాళీల వలన విధుల నిర్వహణ అసమర్థంగా ఉంటుంది. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో సిబ్బంది స్థితి పరిశీలనలో మంజూరైన 6,410 పోస్టులలో 2021 మార్చ్ నాటికి 1,275 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడైంది. ఫలితంగా, 20 శాతం ఖాళీలు ఏర్పడ్డాయి. వివరాలు దిగువ ***పటం 6.1*** లో (విభాగాల వారీగా పోస్టుల స్థితి) చూపబడ్డాయి:

**పటం 6.1: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో విభాగాల వారీగా పోస్టుల స్థితి**




130 గెజిట్ సంఖ్య 162 తేదీ 23/03/2021

131 స్వీపర్, స్కావెంజర్, స్కూల్ అసిస్టెంట్, బోర్‌వెల్ అటెండర్, అటెండర్ మొదలైనవి.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది యొక్క తరగతివారీ వివరాలు, మంజూరైన పోస్టులు, ప్రస్తుతం ఉన్న సిబ్బంది మరియు ఖాళీలు కూడా దిగువ ***పటం 6.2*** లో ఇవ్వబడ్డాయి:

**పటం 6.2: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఖాళీల వివరాలు**




పై పటాన్ని బట్టి చూస్తే మూడు అంచెల పట్టణ స్థానిక సంస్థలు అనగా నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు వరుసగా 14.73, 25.99, 38.42 శాతం ఖాళీలతోనే పనిచేస్తున్నాయి. పట్టణ స్థానిక సంస్థల వారీగా మంజూరైన సిబ్బంది మరియు ప్రస్తుతం ఉన్న సిబ్బంది ***అనుబంధం 6.4*** క్రింద రెండు పట్టికలలో ఇవ్వబడ్డాయి.

సేవలను[132] అందించడం కోసం పట్టణ స్థానిక సంస్థలు ఎక్కువగా పొరుగు సేవ సిబ్బందిపై ఆధారపడుతున్నట్లు ఆడిట్ గుర్తించింది మరియు మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో 2021 మార్చి నాటికి 14,282 మంది పొరుగు సేవ సిబ్బందిని నియమించారు. ఈ పొరుగు సేవ సిబ్బందిని శాశ్వతంగా మంజూరైన సిబ్బందికి అదనంగా ఎస్‌డబ్ల్యూఎం (ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, విభజన, రవాణా, పారిశుధ్యం మొదలైనవి) అమలు కోసం నియమించారు. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థల కొరకు తీసుకున్న పొరుగు సేవ సిబ్బంది యొక్క పట్టణ స్థానిక సంస్థల[133] వారీ సమాచారం దిగువ ***పట్టిక 6.3 లో*** చూపించబడింది:

**పట్టిక 6.3: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో పొరుగు సేవ సిబ్బంది వివరాలు**

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | పొరుగు సేవ సిబ్బంది |
|---|---|---|
| 1 | జీవీఎంసీ | 7,048 |
| 2 | గుంటూరు నగరపాలక సంస్థ | 2,583 |
| 3 | తిరుపతి నగరపాలక సంస్థ | 1,366 |
| 4 | మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ | 155 |
| 5 | ఏలూరు నగరపాలక సంస్థ | 512 |

132 ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్యంపై ఎక్కువగా దృష్టి సారించింది
133 కుప్పం మున్సిపాలిటీ సమాచారం ఇవ్వలేదు

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | పొరుగు సేవ సిబ్బంది |
|---|---|---|
| 6 | హిందూపురం పురపాలక సంఘం | 341 |
| 7 | తాడిపత్రి పురపాలక సంఘం | 412 |
| 8 | చిలకలూరిపేట పురపాలక సంఘం | 332 |
| 9 | ధర్మవరం పురపాలక సంఘం | 223 |
| 10 | పెద్దాపురం పురపాలక సంఘం | 92 |
| 11 | పొన్నూరు పురపాలక సంఘం | 167 |
| 12 | కావలి పురపాలక సంఘం | 345 |
| 13 | బొబ్బిలి పురపాలక సంఘం | 24 |
| 14 | పెడన పురపాలక సంఘం | 79 |
| 15 | తణుకు పురపాలక సంఘం | 227 |
| 16 | పాలకొండ నగర పంచాయతీ | 89 |
| 17 | పెనుకొండ నగర పంచాయతీ | 42 |
| 18 | అద్దంకి నగర పంచాయతీ | 103 |
| 19 | నందిగామ నగర పంచాయతీ | 142 |
| | **మొత్తం** | **14,282** |

### 6.2.2 ఉన్నత స్థాయిలో పోస్టుల సృష్టి/కల్పన

దిగువ స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు పట్టణ స్థానిక సంస్థల పనితీరుకు అవసరమైన సిబ్బందిని అంచనా వేసేందుకు ప్రభుత్వం (2011 జూన్) ఉత్తర్వులు[134] జారీ చేసింది. దీని ప్రకారం, ప్రతి పట్టణ స్థానిక సంస్థకి ప్రతి క్యాడర్‌కు సిబ్బందిని మంజూరుచేసారు. తదనంతరం ప్రభుత్వం వివిధ సేవలు అందించడానికి ప్రతి వార్డుకు (2019 జూలై/ఆగస్టు) వార్డు కార్యదర్శులను నియమించింది.

అయితే వార్డు కార్యదర్శులను పర్యవేక్షించేందుకు ప్రభుత్వం మధ్యస్థాయి, ఉన్నత స్థాయిలో సిబ్బందిని తదనుగుణంగా నియమించలేదని ఆడిట్ గుర్తించింది. వార్డు కార్యదర్శులను (ఒక్కో పట్టణ స్థానిక సంస్థలో సుమారు 120 నుంచి 300 మంది కార్యదర్శులు) పర్యవేక్షించడానికి మధ్య/ఉన్నత స్థాయిలో ఉన్న సిబ్బందితోనే పట్టణ స్థానిక సంస్థలు కొనసాగుతున్నాయి. అందువల్ల దిగువ స్థాయి మరియు మధ్య/ఉన్నత స్థాయి పోస్టుల నిష్పత్తి హేతుబద్ధంగా లేదు. రెవెన్యూ వార్డు కార్యదర్శి (గతంలో దీని పేరు బిల్ కలెక్టర్) మరియు మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో పనిచేసే రెవెన్యూ ఇనస్పెక్టర్ (ఆర్ఐ) నిష్పత్తి ఈ క్రింది ***పట్టిక 6.4*** లో ఇవ్వబడింది:

**పట్టిక 6.4: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో పర్యవేక్షక స్థాయిలో పోస్టుల నిష్పత్తి**

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | పర్యవేక్షక స్థాయిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోస్టుల మంజూరు | మంజూరైన రెవెన్యూ వార్డు కార్యదర్శి పోస్టుల సంఖ్య | ఒక ఆర్ఐకి మంజూరైన వార్డు కార్యదర్శుల సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | తిరుపతి నగరపాలక సంస్థ | 2 | 93 | 47 |
| 2 | గుంటూరు నగరపాలక సంస్థ | 9 | 207 | 23 |
| 3 | మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ | 2 | 35 | 18 |
| 4 | తాడిపత్రి పురపాలక సంఘం | 1 | 30 | 30 |
| 5 | ధర్మవరం పురపాలక సంఘం | 1 | 39 | 39 |
| 6 | బొబ్బిలి పురపాలక సంఘం | 1 | 16 | 16 |
| 7 | పెడన పురపాలక సంఘం | 1 | 9 | 9 |

[134] జీఓఎంఎస్ సంఖ్య 218 తేది 15/06/2011

| క్రమ సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు | పర్యవేక్షక స్థాయిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోస్టుల మంజూరు | మంజూరైన రెవెన్యూ వార్డు కార్యదర్శి పోస్టుల సంఖ్య | ఒక ఆర్ఐకి మంజూరైన వార్డు కార్యదర్శుల సంఖ్య |
|---|---|---|---|---|
| 8 | చిలకలూరిపేట పురపాలక సంఘం | 1 | 29 | 29 |
| 9 | కావలి పురపాలక సంఘం | 1 | 28 | 28 |
| | **మొత్తం** | **19** | **486** | **26** |

